ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
28-12-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 328 పేజీలు : 10+4 వెల : 6.50

## హైదరాబాద్‌లో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్



2వ

బుధవారం హైదరాబాద్ వచ్చిన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌కు స్వాగతం పలుకుతున్న గవర్నర్ తమిళిసై

# దరఖాస్తులు మొదలు

## 5 పథకాల అమలుకు కార్యాచరణ

## నేటి నుంచి జనరి 6 దాకా స్వీకరణ

### అర్హులైన లబ్ధిదారులకు అందించడానికే ఈ విధానం

### ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేందుకు కృషి చేస్తున్నాం

### ఆరు గ్యారంటీల లోగో, దరఖాస్తు ఫారం విడుదల చేసిన సిఎం రేవంత్

### కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు



ఆరు పథకాల అమలు పోస్టర్‌ను విడుదల చేస్తున్న సిఎం రేవంత్, మంత్రులు భట్టి, కోమటిరెడ్డి, తుమ్మల, పొంగులేటి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్27:** ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీల లోగో, గ్యారంటీ పథకాల వివరాల పోస్టర్,ప్రజలకు రాసిన బహిరంగ లేఖ, దరఖాస్తు ఫారంను విడుదల చేశారు. సిఎంతో పాటు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 'డిసెంబర్ 28 నుంచి గ్రామాలు, పట్టణాలు, మున్సిపల్ వార్డుల్లో సభలు నిర్వహించి ఐదు పథకాలకు(మహాలక్ష్మీ,రైతుభరోసా, గృహజ్యోతి,ఇందిరమ్మ ఇళ్లు,చేయూత) సంబంధించిన దరఖాస్తులను జనవరి 6 వరకు స్వీకరిస్తాం' అని తెలిపారు. ఎనిమిది పనిదినాల్లో గ్రామ సభల ద్వారా దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. జనవరి7లోపు అబ్దిదారులవివరాలు సెకరించేందుకు యత్నిస్తున్నామన్నారు. అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందించాలని నిర్ణయించామన్నారు. ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి న్యాయం చేసేందుకు యత్నిస్తుందన్నారు. ప్రతి మండలానికి తహసీల్దార్ బాధ్యత వహిస్తారన్నారు. ప్రతి అధికారి రోజూ రెండు గ్రామాలను సందర్శిస్తారని, ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా భావిస్తోందన్నారు. గడీల మధ్య జరిగిన పాలనను ≫2



# నేడు రాష్ట్రానికి అమిత్ షా

### కొంగరకలాన్‌లో బిజెపి రాష్ట్రస్థాయి సమావేశం

**హైదరాబాద్, డిసెంబరు 27 ప్రభాతవార్త:** కేంద్ర హోంమంత్రి అమిత్ షా గురువారం రాష్ట్రానికి వస్తున్నారు. బిజెపి ఆధ్వర్యంలో కొంగర కలాన్ ఇబ్రహింపట్నం నియోజకవర్గంలో శ్లోకా కన్వెన్షన్‌లో రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహిస్తుందని, ఈ సమావేశానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా ≫2

# ఫిబ్రవరి 28న ఇంటర్ పరీక్షలు!

### అదేనెల మూడో వారంలో ఎంసెట్-2024 నోటిఫికేషన్

### విద్యశాఖ అధికారులతో ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం సమావేశం

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు నేడో, రేపో వెలువడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఫిబ్రవరిలో ఎంసెట్-2024 నోటిఫికేషన్‌ను జారీ చేసేందుకు కసరత్తు జరుగుతోంది. విద్యాశాఖ అధికారులతో ఒకటి, రెండు రోజుల్లో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి సమావేశం కానున్న నేపథ్యంలో బుధవారం విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రావెంకటేశం విద్యాశాఖ అధికారులతోపాటు ఉన్నత విద్యా మండలి అధికారులతోనూ బుధవారం సమావేశం నిర్వహించారు. సమావేశం సందర్భంగా ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి వార్షిక పరీక్షల నిర్వహణ తేదిలను ఫిబ్రవరి28, మార్చి1, మార్చి 5 తేదిలతో మూడు ప్రతిపాదనలను ≫2

# కొత్త బోర్డు వచ్చాకే ఉద్యోగాల భర్తీ

### గవర్నర్ నిర్ణయం తర్వాతే సభ్యుల నియామకం

### సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు కానున్న తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) బోర్డు ద్వారానే కొత్త ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఏడాదిలోగానే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని సీఎం తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులతో కలిసి బుధవారం సచివాలయంలో ప్రజాపాలన పోస్టర్, దరఖాస్తు పత్రాలను, లోగోను ఆవిష్కరించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మన్ లేకుండా పరీక్షల ప్రక్రియ జరగడం సాధ్యంకాదని స్పష్టం చేశారు. ఛైర్మన్‌తో పాటు టీఎస్‌పీఎస్‌సీ సభ్యులు గవర్నర్‌కు ఇప్పటికే రాజీనామాలు సమర్పించారని గుర్తు ≫2

# దోచినదంతా కక్కిస్తాం

### కెసిఆర్ 22 కొత్త కార్లు దాచిండు

### మేడిగడ్డపై న్యాయ విచారణ జరుగుతోంది

### రైతు బంధుకు పరిమితి విధించలేదు: సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్ 27:** ప్రజావాణితో సమస్య పరిష్కారం కాలేదని ఓ మహిళ మాజీ మంత్రికెటిఆర్‌ను కలిసినట్లు తెలిసింది. బాధిత మహిళకు ఆయన రూ.లక్ష సాయం అందించారు. మహిళకు కెటిఆర్‌తో లక్ష రూపాయలు ఇప్పించడంలో ప్రజా వాణి విజయవంతమైందని పేర్కొన్నారు. కెటిఆర్ దోచుకున్న లక్ష కోట్ల రూపాయల్లో బాధితురాలికి లక్ష రూపాయలు ఇచ్చారని పేర్కొన్నారు. ఇంకా దోచుకున్న సొమ్ము రూ.99వేల 999 కోట్లు ఆయనవద్దే ఉన్నాయని, ఖచ్చితంగామిగతా డబ్బులు ప్రజలకు పంచేలా చేస్తామని, దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తామన్నారు. వాళ్లవి రక్తం పిండి సంపాదించిన ఆస్తులు వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసి... రాష్ట్రాన్ని అప్పుల పాల్జేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం పదేపదే చెబుతోంది. ఉపయోగపడే భవనాలను కూల్చి కొత్తవి కట్టారని, ఇప్పుడున్న సెక్రటేరియట్‌ను కూడా అలానే కట్టారని, దీనిని ఆసుపత్రికి కేటాయించి మరోచోట నిర్మించినా ఉపయోగకరంగా ఉండేదన్నారు. ఇలా మంచిగ ఉన్న వాటిని కూల్చి కట్టడం ఆస్తి సృష్టించడం అని చెప్పుకుంటున్నారని ఇటీవల బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు కెటిఆర్ విడుదల చేసిన స్వేద పత్రంను ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో ఎంతో సమయం ఇస్తే మాట్లాడలేదు కానీ, ఇంటికి వెళ్లాక స్వేద పత్రం అంటున్నారని తప్పుపట్టారు. బావ బామ్మర్దులు(కెటిఆర్,హరీశ్‌రావు) అసెంబ్లీలో మాట్లాడిన తీరును వారి పార్టీ ఎమ్మెల్యేలు కూడా సమర్థించలేదని దుయ్యబట్టారు. గత ప్రభుత్వ హయాంలో 22 కొత్త ల్యాండ్ క్రూజర్ కారులు కొని విజయవాడలో దాచి పెట్టారన్నారు. మూడోసారి అధికారంలోకి వస్తే వాటిని వాడుదామనుకున్నారన్నారు. ఒక్కో కారు విలువ రూ.మూడున్నర కోట్ల వరకు ఉంటుందని, దానికి బులెట్ ప్రూఫ్ తదితరమైన యాడ్ చేస్తే రూ.నాలుగు కోట్లు దాటుతుందన్నారు. ఇలాంటి వాటిని ప్రభుత్వ ఆస్తులు అంటారా? అని ప్రశ్నించారు. కాన్వాయ్ కోసం నేను కొత్త బండ్లు కొనను.. ఖర్చు పెట్టను అని ముందు గానే అధికారులకు చెప్పాను పాతబండ్లనే రిపేర్ చేసి,అడ్జెస్ట్ చేసి ఇవ్వండి అని అధికారులకు చెప్పాను, అయితే నేను సిఎం అయిన 10 రోజుల తర్వాత ఒక విషయం తెలిసింది. ఈ విషయాన్ని ఓ అధికారి వచ్చి నాతో చెప్పాడు. కొత్త 22 ల్యాండ్ క్రూజర్లను విజయవాడలో దాచి పెట్టా మని, కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేయ గానే మళ్లీ తీసుకొద్దామని అనుకున్నాం, కెసిఆర్ నెత్తిమీద దరిద్రం ఉండి ఆయన ఇంటికి పోయిం డు అని సదరు అధికారి తనతో చెప్పాడని సిఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. అసలు ఇన్ని వందల వాహనాలు ఉన్నప్పుడు కొత్తవి అవసరమా? అని ప్రశ్నించారు. ఇలాంటివి కెసిఆర్ సృష్టించిన సంపద అని చెప్పారు. 22కొత్త ల్యాండ్‌క్రూజర్ల వాహ నాలు ప్రభుత్వ ఆస్తి, తప్పనిసరిగా వాటిని తీసుకుంటామని స్పష్టం చేశారు. ఐటిఐఆర్ ప్రాజెక్టు వెనక్కి పోతే కేంద్రాన్ని అడగని బిఆర్ఎస్ నేత వినోద్‌కుమార్ సైనిక్ స్కూల్ గురించి అడగని ఆయన.. బుల్లెట్ ట్రైన్ గురించి మాకు నీతులుచెబుతారా అని కౌంటర్ ఇచ్చారు. గత బిఆర్ఎస్ సర్కార్ తీరును తప్పుపట్టారు. మేడిగడ్డకు సంబంధించి న్యాయ విచారణ జరుగుతోందన్నారు. విచారణ తర్వాత ఎల్ అండ్ టీ,అధికారుల పాత్ర ఏమిటనేది తేలుతుందన్నారు. గత ప్రభుత్వం అవినీతిపై శ్వేతపత్రాలు విడుదల చేశామన్నారు. రూ.6లక్షల 71వేల కోట్ల అప్పులు చేసి నిండా ముంచారన్నారు. పరిస్థితుల నుంచి తేరుకుని ముం దుకు వెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబడతామన్నారు. రైతు బంధుకు సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి పరిమితి విధించలేదన్నారు. ఆ విషయంపై సూచనలు వస్తే దానిపై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. మహిళలకు ఉచితబస్సు ప్రయాణం విజయవతమైందన్నారు. ఉచితబస్సు ప్రయా ణంతో ఆటో డ్రైవర్ల పరిస్థితిని ముందే ఊహించామన్నారు. ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం అందజేసి ఆదుకుంటామన్నారు. నిధులు దుర్వినియోగం కాకుండా చూస్తే పథకాలకు ఉపయోగపడుతుందని రేవంత్‌రెడ్డి తెలిపారు.



బుధవారం ఓటు వేసేందుకు సింగరేణిలో బారులు తీరిన కార్మికులు

# సింగరేణిలో మిశ్రమ ఫలితాలు!

### అర్థరాత్రి దాటినా కొన్ని డివిజన్లలో పూర్తికాని లెక్కింపు

### 95శాతం ఓట్లతో పోలింగ్ ప్రశాంతం

### ఐఎన్‌టియుసి, ఎఐటియుసి మధ్య తీవ్ర పోటీ

**గోదావరిఖని/భూపాలపల్లి/కొత్తగూడెం, ప్రభాతవార్త:** సింగరేణిఎన్నికల్లో మిశ్రమ ఫలితాలు వెలువడుతున్నాయి. సింగరేణిసంస్థ విస్తరించిఉన్న ఆరు జిల్లాలోని 11డివిజన్లలో రాత్రి 11.30గంటల వరకు వెలువరించిన ఫలితాల్లో మూడు డివిజన్లలో ఐఎన్‌టియుసి నాలుగు స్థానాల్లో విజయం సాధించగా, మూడు డివిజన్లలో ఎఐటియుసి విజయం సాధించింది. ఇప్పటి వరకు సాధించిన దాంట్లో కొత్తగూడెం (కార్పొరేట్), ఇల్లందు, మణుగూర్, ఆర్జీ 3 నాలుగు డివిజన్లలో ఐఎన్‌టియుసి విజయం సాధించగా, బెల్లంపల్లి, ఆర్జీ 1, 2 డివిజన్లలో ఎఐటియుసి విజయం సాధించినట్లు రిటర్నింగ్ ఆఫీసర్లు ప్రకటించారు. కాగా శ్రీరాంపూర్ డివిజన్ పెద్ద డివిజన్ కావడంతో ఓట్ల లెక్కింపు ఆలస్యం జరిగే అవకాశం ఉందని, అలాగే భూపాలపల్లి డివిజన్లలో కూడా ఓట్ల లెక్కింపు ఆలస్యమవుతుందని బావిస్తున్నారు. ఏది ఏమైనా ఈసారి జరిగిన ఎన్నికల్లో ఊహకందని స్థాయిలో టిబిజికెఎస్, హెచ్ఎంఎస్, బిఎంఎస్, సిఐటియు ఫలితాలు వెలువడటం గమనార్హం. కొన్ని ప్రాంతాల్లో సిఐటియు అధికంగా వస్తుందని అంచనాలు వేసినప్పటికీ ఆ పార్టీ తక్కువ స్థాయిలో ఓట్లు సాధించడం కార్మికులు జీర్ణించుకోలేకపోతున్నారు. సింగరేణి కాలరీస్ సంస్థ విస్తరించి ఉన్న పదకొండు డివిజన్లలో బుధవారం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. సింగరేణిలో ఆసక్తికరంగా ≫2



### జనవరి 14 నుంచి రాహుల్ గాంధీ

# 'భారత్ న్యాయ్ యాత్ర'

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** బిజెపికి వ్యతిరేకంగా దేశ ప్రజలను ఏకం చేసేందుకు కొద్ది నెలల క్రితం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 'భారత్ జోడో యాత్ర' చేపట్టిన విషయం విదితమే. తాజాగా ఆయన మరోసారి యాత్రకు సిద్ధమయ్యారు. ఈ సారి దేశంలోని తూర్పు నుంచి పశ్చిమ ప్రాంతం వరకు' భారత్ న్యాయ యాత్ర' చేపట్టనున్నట్లు కాంగ్రెస్ బుధవారం ప్రకటించింది. వచ్చే యేడాది సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాహుల్ యాత్ర ప్రాధాన్యం సంతరించుకుంది. వచ్చేయేడాది జనవరి 14 నుంచి మార్చి 20 వరకు ఈ యాత్ర నిర్వహించనున్నట్లు ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి ≫2

# కాంగ్రెస్ కూటమితో దేశ సమగ్రతకు ముప్పు

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 27 ప్రభాతవార్త:** కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండి కూటమి అహంకారాన్ని ఆదిలోనే అడ్డుకోవాలని, సరైన బుద్ధి చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం ఒక బహిరంగ ప్రకటన విడుదల చేశారు. సనాతన ధర్మానికి, హిందుత్వం, హిందే మాట్లాడే ప్రజలకు కాంగ్రెస్ నేతృత్వంలోని పనికిరాని కూటమి రోజురోజుకు ప్రమాదంగామారుతుందని విషయాన్ని దేశప్రజలు గమనించాలి. మొదట్నుంచి అవకాశం దొరికనప్పుడల్లా భారతదేశ సమైక్యతను అస్థిపరిచేందుకు కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమని ప్రయత్నిస్తూనే ఉందన్నారు. తాజాగా మరోసారి ఈ ప్రయత్నంతో దేశ సమగ్రత పట్ల తనకున్న విద్వేషాన్ని బయటపెట్టుకుందన్నారు. ఇటీవలే కాంగ్రెస్ కూటమిలోని డిఎంకె పార్టీకి చెందిన నాయకుడు యుపి, బీహార్ నుంచి వచ్చే, హిందీ మాట్లాడుకునే ≫2

### పోలీసు అకాడెమీ డిప్యూటీ డైరెక్టర్ నవీన్ కుమార్‌పై

# చీటింగ్ కేసు

### రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఇంటిని కబ్జా చేసే యత్నం

### ఫోర్జరీ పత్రాల తయారీ.. నవీన్‌కుమార్ అన్న సాంబశివరావు, వదిన డింపుల్ అరెస్టు



నవీన్ కుమార్

**హైదరాబాద్, డిసెంబర్ 26, ప్రభాతవార్త:** విశ్రాంతఐఎఎస్ అధికారి భన్వర్‌లాల్ ఇంట్లో అక్రమంగా ప్రవేశించడంతో పాటు ఆయన ఇంటిని కబ్జా చేసేందుకుగానూ ఫోర్జరీ పత్రాలు తయారు చేసినందుకు తెలంగాణ పోలీసు అకాడమి డిప్యూటీ డైరక్టర్ (ఎస్‌పి హోదా) డాక్టర్ నవీన్ కుమార్‌పై సిసిఎస్ పోలీసులు చీటింగ్ కేసునమోదు చేశారు. ఇదే కేసులో నవీన్ కుమార్ అన్న సాంబశివరావు, వదిన డింపుల్‌ను సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు ఇలావున్నాయి, నగరంలోని ప్రశాసన్ నగర్‌లో గల విశ్రాంత ఐఎఎస్ అధికారి భన్వర్‌లాల్ ఇంట్లో నవీన్ కుమార్ అన్న సాంబశివరావు అద్దెకు వుంటున్నాడు. అయితే నాలుగేళ్ల క్రితం ఈ ఇంట్లో టిఎస్‌పిఎ డిప్యూటీ డైరక్టర్ నవీన్ కుమార్ అక్రమంగా ప్రవేశించారని ఆ తరువాత ఆ ఇంటిని కబ్జా చేసేందుకు అన్న, వదినలతో కలిసి ఫోర్జరీ పత్రాలు తయారు చేశారని భన్వర్‌లాల్ పోలీ సులకు ఫిర్యాదు చేయడంతో పాటు కోర్టులో కేసు వేశారు. దీనిపై నాలుగేళ్లుగా కోర్టులో వాదనలు సాగుతున్నాయి. దీనిపై భన్వర్‌లాల్ వాదనలకు అనుకూలంగా సిసిఎస్ పోలీసులు వ్యవహరించారు. భన్వర్‌లాల్ ఫిర్యాదు చేసినట్లుగా ఆయన ఇంటిని కబ్జా చేసేందుకు టిఎస్‌పిఎ డిప్యూటీ డైరక్టర్ నవీన్ కుమార్ సోదరుడు సాంబశివరావు, వదిన ≫2

# గ్రూప్-2 పరీక్ష మరోసారి వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్27:** తెలంగాణలో గ్రూప్-2 పరీక్ష మళ్లీ వాయిదా పడింది. జనవరి 6,7 తేదీల్లో జరగాల్సిన ఈ పరీక్షను వాయిదా వేస్తున్నట్లు టిఎస్‌పిఎస్‌సి బుధవారం రాత్రి ప్రకటించింది. పరీక్ష తేదీలను తర్వాత వెల్లడిస్తామని స్పష్టం చేసింది. మొత్తం 783 గ్రూప్-2 పోస్టులకు రాష్ట్ర వ్యాప్తంగా 5.51 లక్షల ≫2

# పనులన్నీ పారదర్శకం

### అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండాలి

### బియ్యం రీసైక్లింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

### పెండింగ్ ప్రాజెక్టులు త్వరగా పూర్తి: రాష్ట్ర నీటిపారుదల మంత్రి ఉత్తమ్



బుధవారం కరీంనగర్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్

**కరీంనగర్, ప్రభాతవార్త:** అర్హులైన పేదలకు ఆరు గ్యారెంటీల అమలే లక్ష్యంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రవాణా బీసీ, సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విఫ్‌లు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్‌లతో కలిసి ప్రజాపాలన గ్రామ, వార్డు సభల నిర్వహణకు తీసుకోవాల్సి న చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు తెలుసుకునేందుకు ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మంత్రి అన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలోని వార్డులలో సభ నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణపై ఎటువంటి సందేహాలు ఉన్న మంత్రులు, ఉన్నతాధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని, ప్రజా పాలన సమయంలో అధికారులు 24 గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉండాలని వారికి వచ్చే అన్ని సందేహాలను నివృత్తి చేయాలని మంత్రి తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో నీటిపారుదల శాఖ ప్రాజెక్టల పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటానని మంత్రి తెలిపారు. మంథనిలోని చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు, హుస్నాబాద్‌లోని గౌరవెల్లి ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పేద ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కిలో బియ్యంపై రూ.30 కొనుగోలు చేసి లబ్ధితదారులకు ఇస్తున్నామని, రేషన్ బియ్యం నాణ్యత పెంచే విధంగా అవసరమైన చర్యలు ప్రభుత్వం చేపడుతుందని, అదే సమయంలో కొంతమంది మిల్లర్లు, ఇతర దళారులు కలిసి రేషన్ బియ్యం రీసైకిలింగ్‌కు పాల్పడుతున్నారని, వారి పట్ల ఇకపై నూతన ప్రభుత్వం అత్యంత కఠిన వైఖరి అవలంబిస్తుందని, రేషన్ రీసైక్లింగ్ ప్రక్రియ వెంటనే నిలిపివేయాలని మంత్రి హెచ్చరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. నూతన ప్రభుత్వం ఏర్పడిన 2 రోజుల్లోనే రెండు గ్యారెంటీలను అమలు చేశామని, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను తూచా తప్పకుండా అమలు చేసే కార్యాచరణ ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రి అన్నారు. ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పాలనలో మార్పు కావాలని ప్రజలు ఇచ్చిన తీర్పు మేరకు రాష్ట్రంలో నూతనప్రభుత్వం ఏర్పడిందని, మార్పుకావాలని ఆకాంక్షించిన వారిలో ప్రభుత్వ ఉద్యోగుల సైతం అధిక సంఖ్యలో ఉన్నారని, ప్రజలుఆకర్షించిన మార్పును వారికిఅందించే దిశగా ప్రజా ప్రతినిధులు అధికారులు కలిసి పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విఫ్‌లు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల సంజయ్ రావు తదితరులు పాల్గొన్నారు.



హర్యానాలోని ఝజ్జర్ జిల్లాలోని ఛారా గ్రామంలో రెజ్లర్ బజరంగ్ పునియాతో సరదాగా తలపడిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

# రెజ్లర్లతో భేటీ అయిన రాహుల్

## రెజ్లింగ్ సమాఖ్య వివాదం నేపథ్యంలో ఆసక్తికర పరిణామం

**చండీగఢ్, డిసెంబరు 27:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బుధవారం ఉదయం రెజ్లర్లతో భేటీ అయ్యారు. ఆయనతో సమావేశమైన వారిలో ప్రముఖ రెజ్లర్ బజరంగ్ పునియా కూడా ఉన్నారు. హర్యానాలోని ఝజ్జర్ జిల్లాకు చెందిన వీరేందర్ అఖాడాలో వారి సమావేశం జరిగింది. క్రీడాకారులను లైంగికంగా వేధించినట్టు ఆరోపణలు, ఆ తర్వాత ఎన్నికల వ్యవహారంతో భారత రెజ్లింగ్ సమాఖ్య చుట్టూ వివాదాలు ముసురుకొన్న తరుణంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. దీనిపై పునియా మీడియాతో మాట్లాడారు. 'ఆయన మా రెజ్లింగ్ రొటీన్‌ను చూసేందుకు వచ్చారు. మాతో పాటు రెజ్లింగ్ కూడా చేశారు' అని తెలిపారు. ఇటీవల జరిగిన రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) ఎన్నికల్లో మాజీ అధ్యక్షుడు, బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్ సన్నిహితుడు సంజయ్‌సింగ్ విజయం సాధించాడు. ఇది రెజ్లర్లను తీవ్ర నిరాశకు గురిచేసింది. సంజయ్ ఎన్నికపై ఆవేదన వ్యక్తం చేస్తూ ఇప్పటికే సాక్షి మలిక్ రిటైర్మెంట్ ప్రకటించగా, బజరంగ్ పునియా, వీరేందర్ యాదవ్ పద్మశ్రీ అవార్డులను వాపస్ చేశారు. ఖేల్‌రత్న, అర్జున అవార్డులను వెనక్కి ఇచ్చేస్తున్నట్లు వినేశ్ ఫొగాట్ ప్రకటించారు. ఇదిలా ఉండగా, కొత్తగా ఎన్నికైన సమాఖ్యనయ పాలక మండలిపై కేంద్ర క్రీడా శాఖ వేటువేసిన విషయం విదితమ. అండర్-15, అండర్-20 జాతీయ రెజ్లింగ్ పోటీలను హడావుడిగా నిర్వహించేందుకు సిద్ధం కావడాన్ని తప్పుపడుతూ ఈ నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో తాను రెజ్లింగ్ వ్యవహారాల నుంచి రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లు బ్రిజ్ భూషణ్ ప్రకటించారు. క్రీడారాజకీయాలకు దూరంగా ఉంటానని వెల్లడించారు.

# హైదరాబాద్‌లో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

**హైదరాబాద్ (బేగంపేట) డిసెంబరు 27,ప్రభాతవార్త:** భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ బుధవారం సాయంత్రం గం 4.33నిలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు చేరుకున్నారు.మొట్ట మొదటి సారిగా హైదరాబాద్ నగరంలోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ కర్ కు గవర్నర్ తమిళ సై సౌందర్ రాజన్ ఘన స్వాగతం పలికారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి,డిజీపీ రవిగుప్తా,హైదరాబాద్ నగర కొత్వాల్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి తదితరులు స్వాగతం పలికారు.అనంతరం ఉప రాష్ట్రపతి దోమల గూడాలోని ఏ.వి.కళాశాలలో నిర్వహించిన జస్టిస్ కొండా మాధవరెడ్డి 100వ జయంతి కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలు దేరి వెళ్లారు.అనంతరం ఉపరాష్ట్రపతి బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని గం 7.12నిలకు తిరిగి ఢిల్లీకి బయలు దేరి వెళ్లారు.ఈ సందర్భంగా బేగంపేట విమానాశ్రయంలో పోలీసులు పటిష్టమైన బధ్రతను ఏర్పాటు చేసారు.

# మిశ్రమ ఫలితాలు!

≫ జరిగిన ఈ ఎన్నికల్లో ఏఐటియుసి, ఐఎన్‌టియుసిల మధ్య చివరి వరకు నేనంటే నేనే అనే విధంగా టఫ్ ఫైట్ జరిగింది. ఉదయం 7.30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జరిగిన ఈ ఎన్నికల్లో 39,805 ఉద్యోగ ఓటర్లుండగా, 95శాతంతో 37,451 మంది ఉద్యోగ ఓటర్లు తమ ఓటును వినియోగించుకున్నారు. సింగరేణి ఆర్జీ 1 డివిజన్‌లో 5,384 మంది ఉద్యోగ ఓటర్లు ఉండగా, 5,044 ఓట్లు పోలై 93.70శాతం నమోదయ్యింది. ఆర్జీ 2 డివిజన్‌లో 3,556 మంది ఉద్యోగ ఓటర్లు ఉండగా, 3369 ఓట్లు పోలై 94.74శాతం నమోదయ్యింది. ఆర్జీ 3 డివిజన్‌లో 3,884మంది ఉద్యోగ ఓటర్లు ఉండగా, 3,612 ఓట్లు పోలై 93శాతం నమోదయ్యింది. భూపాలపల్లి డివిజన్‌లో 5,442 మంది ఉద్యోగ ఓటర్లు ఉండగా, 5123 ఓట్లు పోలై 94.13శాతం నమోదయ్యింది. బెల్లంపల్లి డివిజన్‌లో 996 మంది ఉద్యోగ ఓటర్లు ఉండగా, 959 ఓట్లు పోలై 96.30శాతం నమోదయ్యింది. మందమర్రి డివిజన్‌లో 4,835 మంది ఉద్యోగ ఓటర్లు ఉండగా, 4,515 ఓట్లు పోలై 93.40శాతం నమోదయ్యింది. శ్రీరాంపూర్ డివిజన్‌లో 9,127 మంది ఉద్యోగ ఓటర్లు ఉండగా, 8,491 ఓట్లు పోలై 93 శాతం నమోదయ్యింది. కొత్తగూడెం డివిజన్‌లో 2,326 మంది ఉద్యోగ ఓటర్లు ఉండగా, 2207 ఓట్లు పోలై 94.88శాతం నమోదయ్యింది. ఎల్లందు డివిజన్‌లో 614 మంది ఉద్యోగ ఓటర్లు ఉండగా, 604 ఓట్లు పోలై 98.37శాతం నమోదయ్యింది. మణుగూర్ డివిజన్‌లో 2,450 మంది ఉద్యోగ ఓటర్లు ఉండగా, 2,378 ఓట్లు పోలై 97.06శాతం నమోదయ్యింది. కార్పొరేట్ ఏరియా డివిజన్‌లో 1,191 మంది ఉద్యోగ ఓటర్లు ఉండగా, 1,149 ఓట్లు పోలై 96.47శాతం నమోదయ్యింది. మొత్తం 11 డివిజన్లలో 39,805 ఓట్లకు గాను 37,451 ఓట్లు పోలై అవరేజ్‌గా 95శాతం ఓటింగ్ నమోదయ్యింది. కాగా సింగరేణి విస్తరించున్న ఆరు జిల్లాలోని 11 డివిజన్లలో 84 పోలింగ్ కేంద్రాలలో ఈ ఓటింగ్ జరిగింది. దీని కోసం 13 మంది కేంద్ర కార్మిక శాఖ అధికారులు పర్యవేక్షించినట్లు తెలుస్తోంది. సాయంత్రం 7గంటల తరువాత ఓట్ల లెక్కింపు ప్రారంభం అయ్యింది. మొత్తం కోల్‌బెల్ట్ ఏరియాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని, తగిన బందోబస్తు పోలీసులు ఏర్పాటు చేయగా, ఎన్నికల నిర్వహణ కోసం ఉపాధ్యాయులను కలెక్టర్ సూచనల మేరకు రెవెన్యూ సిబ్బంది ఏర్పాటు చేశారు.

సింగరేణిలో బుధవారం జరిగిన ఏడవ సారి జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో 95 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా ఈ ఎన్నికల్లో 13 సంఘాలు పోటీ పడ్డాయి. కాగా ఈ ఎన్నికల్లో రెండు ప్రధాన సంఘాలైన ఏఐటియుసి, ఐఎన్‌టియుసి మధ్య ప్రధానంగా పోటీ నెలకొంది.

# నేడు రాష్ట్రానికి అమిత్ షా


≫ పాల్గొంటున్నారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపిలు లక్ష్మణ్, బండి సంజయ్, జాతీయ ప్రధాన కార్యదర్శులు తరుణ్‌చుగ్, సునీల్ బన్సల్, తెలంగాణ సహ ఇంచార్జ్ అరవింద్ మీనన్, రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ ప్రకాశ్ జావదేకర్ పాల్గొంటున్నారని తెలిపారు. కేంద్రహోంమంత్రి అమిత్ శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి నోవాటెల్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. అక్కడి నుంచి కొంగరకలాన్ గ్రామానికి చేరుకుని బిజెపి రాష్ట్ర స్థాయి సమావేశంలో పాల్గొంటారు. అనంతరం బిజెపి నుంచి గెలిచిన శాసనసభ్యులతో సమావేశం కానున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు ఆపై స్థాయి నాయకులు, జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు నాయకులు పాల్గొంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమీక్ష, పార్లమెంటు ఎన్నికల సమీక్ష, వికసిత్ భారత్, అయోధ్యలో రామమందిర ప్రాణ ప్రతిష్ట తదితర అంశాలపై చర్చించనున్నట్లు బిజెపి రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి తెలిపారు.

# రాహుల్ గాంధీ 'భారత్ న్యాయ్ యాత్ర'

≫ వేణుగోపాల్ మీడియాకు వెల్లడించారు. మణిపూర్ నుంచి ముంబై వరకు మొత్తం 6,200 కిలోమీటర్ల మేర దీనిని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ యాత్రలో మహిళలు, యువత, బలహీనవర్గాల ప్రజలతో ఆయన ముఖాముఖి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మణిపూర్ నుంచి మొదలయ్యే ఈ న్యాయ యాత్ర, నాగాలాండ్, అస్సాం, మేఘాలయ, పశ్చిమ బెంగాల్, బీహార్, ఝార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ మీదుగా సాగి మహారాష్ట్రకు చేరనుంది. ఈ సారి మొత్తం 14 రాష్ట్రాల్లోని 85 జిల్లాల్లో ఇది జరుగుతుంది. అయితే గతంలో మాదిరిగా పూర్తిగా పాదయాత్ర కాకుండా, ఈ సారి బస్సు యాత్ర చేపట్టనున్నట్లు వేణుగోపాల్ తెలిపారు. మధ్య మధ్యలో పాదయాత్ర కూడా ఉంటుందని పేర్కొన్నారు. గతేడాది సెప్టెంబరు 7న రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టిన విషయం విదితమే. కన్యాకుమారిలో మొదలైన ఈ యాత్ర, దాదాపు ఐదు నెలల పాటు 4,500 కిలోమీటర్ల మేర 12 రాష్ట్రాల్లో సాగింది. కశ్మీర్‌లోని లాల్‌చౌక్‌లో జాతీయ జెండా ఎగురవేసి దీనిని ముగించారు. రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్న సమయంలో ఆయా రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు సంఘీభావం తెలిపారు. అప్పుడు దక్షిణ భారత్ నుంచి ఉత్తరాది వరకు యాత్ర చేపట్టిన రాహుల్, ఈ సారి తూర్పు నుంచి పశ్చిమ వరకు బస్సు యాత్రలో పాల్గొననున్నారు.

## పోలీసు అకాడెమీ డిప్యూటీ డైరెక్టర్ నవీన్ కుమార్‌పై చీటింగ్ కేసు

≫ డింపుల్‌లు ఫోర్జరీ పత్రాలు తయారు చేసినట్లు సిసిఎస్ పోలీసులు నిర్ధారించారు. ఈ కేసులో సిసిఎస్ పోలీసులు టిఎస్‌పిఎ డిప్యూటీ డైరెక్టర్ నవీన్ కుమార్ సోద రుడు సాంబశివరావు, వదిన డింపుల్‌లను అరెస్టు చేశారు. ఇదే సమయంలో నవీన్ కుమార్‌కు సిఆర్‌పిసి 41 కింద నోటీసులు ఇచ్చామని, ఆయనను విచారిస్తున్నామని పోలీసులు తెలిపారు. కాగా 2008 ఐపిఎస్ బ్యాచ్‌కు చెందిన డాక్టర్ నవీన్ కుమార్ తెలంగాణలోని నిజామాబాద్ వాస్తవ్యులు. ఉమ్మడి ఎపి హయాంలో ఏలూరులో ఏ ఎస్‌పిగా వున్న సమయంలో అప్పటి ఎస్‌పి త్రివిక్రం వర్మ తనను హత్య చేసేందుకు పథకం పన్నారని సంచలన ఆరోపణలు చేయడం పోలీసు శాఖలో తీవ్ర కలకలం రే పింది. దీంతో పాటు తనపై అధికారి అయిన త్రివిక్రం వర్మ గంజాయి స్మగ్లింగ్ చేస్తూ స్మగ్లర్లతో మిలాఖత్ అయ్యాడని ఆరోపించారు. దీనిపై విచారించిన అప్పటి ఉమ్మ డి ఎపి చీఫ్ సెక్రటరీ మిన్నీ మాథ్యూస్ నవీన్ కుమార్ ఆరోపణలన్నీ నిరాధారమని తేల్చి ఆయనను సస్పెండ్ చేశారు, దీని తరువాత నవీన్ కుమార్‌ను ప్రధాన విభాగా ల పోస్టింగులకు దూరంగా వుంచారు. నవీన్‌కుమార్ బ్యాచ్‌మెట్లు డిఐజిలుగా పదోన్నతులు అందుకోగా ఆయన మాత్రం ఇంకా ఎస్‌పి హోదాలోనే వున్నారు. తాజాగా ఆ యన ఏకంగా విశ్రాంత ఐఎఎస్ అధికారి భన్వర్‌లాల్ ఇంటిని కబ్జా చేసేందుకు ఫోర్జరీ పత్రాలను తయారు చేసిన కేసులో ఇరుక్కున్నారు. ఈ కేసులో ఆయన అరెస్టయ్యే వీలుండడంతో పాటు సస్పెండ్ వేటు పడే వీలుంది. కాగా దీనిపై విశ్రాంత ఐఎఎస్ అధికారి భన్వర్‌లాల్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ తాను నవీన్ కుమార్‌కు తాను ఇ ంటిని అద్దెకు ఇవ్వలేదని, అతని సోదరుడు సాంబశివరావుకు అద్దెకు ఇవ్వగా నవీన్ కుమార్ అక్రమంగా ఇంట్లోకి రావడంతో పాటు అన్నా వదినలతో కలిసి మొత్తం ఇం టినే కాజేసేందుకు ఫోర్జరీ పత్రాలు తయారు చేశాడని తెలిపారు. దీనిపై తాను నాలుగేళ్లుగా కోర్టులో పోరాడుతున్నానని ఆయన తెలిపారు.



యుపిలోని ఉన్నావ్ జిల్లాలో బుధవారం ఉదయం పొంగమంచు కారణంగా ప్రమాదానికి గురైన కారు

# దరఖాస్తులు మొదలు

≫ గ్రామాలకు తీసుకువస్తున్నామన్నారు. ప్రజా పాలన పేరిట విడుదల చేసిన ఈ దరఖాస్తు ద్వారా ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్తుందని అన్నారు.అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తామని, కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను తెలంగాణకు ప్రజలకు ఇచ్చిందని తెలిపారు. గత పదేళ్లుగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఎంత దూరంగా ఉందో ప్రజావాణి చూస్తే అర్థమవుతోందని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజావాణిలో అన్ని సమస్యల్ని పరిష్కరిస్తామని, ప్రజలను ప్రభుత్వం వద్దకు రప్పించడం కాదని, ప్రభుత్వమే ప్రజల వద్దకు తీసుకెళ్లడమే ప్రజా పాలన ఉద్దేశమన్నారు. అర్హులైన లబ్దిదారులకు పథకాలు అందిస్తామని, నిస్సహాయులకు సహాయం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వమే మీ దగ్గరకు వస్తుందని ప్రజలను ఉద్దేశించి చెప్పారు. గ్రామ సభల్లో దరఖాస్తు పత్రాలు అందుబదాటులో ఉంటాయని, అర్హులైన ప్రతీ ఒక్కరికి గ్యారంటీలను అందిస్తామన్నారు. మారుమూల పల్లెకూ సంక్షేమ పథకాలు అందాలన్నదే మా లక్ష్యం, ప్రభుత్వమే మీ దగ్గరకు వస్తుందని చెప్పారు. ప్రతి మండలంలో రెండు గ్రూప్‌లు ఏర్పాటు చేస్తామని, మహిళలకు,పురుషులకు వేరువేరుగా కౌంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఒక గ్రూపునకు ఎండిఓ, మరో గ్రూపునకు ఎంఆర్ఓ బాధ్యత వహిస్తారన్నారు. ఎవరి కోసం ఎదురు చూడకండీ, ఎవరి దగ్గరకు వెళ్లకండీ అని స్పష్టం చేశారు. ఐదు పథకాలకు ఒకే అప్లికేషన్ ఉంటుందని వివరించారు. వారంలో రెండు రోజుల పాటు ప్రజావాణి కార్యక్రమం చేపడతామని, ప్రజావాణిలో ఇప్పటివరకు 24వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. భూములు,ఇళ్లు లేనివారు, ఆరోగ్య సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు. ఫిర్యాదులను అధికారులకు పంపి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లడం ద్వారా న్యాయం చేసేందుకు యత్నం చేస్తున్నామన్నారు.

**ప్రజా పాలన దరఖాస్తులు ఉర్దూలోనూ ఉండాలి: సిఎంను కోరిన అసదుద్దీన్**

28 నుంచి ప్రారంభమయ్యే ప్రజాపాలనలో దరఖాస్తులను ఉర్దూలోనూ తీసుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డిని, సిఎస్ శాంతికుమారిని ఎంఐఎం అధినేత ఎంపీ అసదుద్దీన్ ఓవైసి కోరారు. ఈ మేరకు ప్రజా పాలన అప్లికేషన్లు ఉర్దూ భాషలోనూ ఉండాలన్నారు. దీనిపై సిఎం రేవంత్‌ను ప్రశ్నించగా, తప్పకుండు ఉర్దూలోనూ దరఖాస్తులు అందజేస్తామన్నారు.ఇంగ్లీష్,తెలుగు,ఉర్దూలోనూ దరఖాస్తు పత్రాలను అందిస్తామన్నారు.

# కొత్త బోర్డు వచ్చాకే ఉద్యోగాల భర్తీ

≫ చేశారు. రాజీనామాలపై ఇంకా గవర్నర్ తమిళిసై నిర్ణయం తీసుకోలేదన్నారు. గవర్నర్ నిర్ణయం తీసుకున్న తరువాత కొత్త బోర్డును ఏర్పాటు చేసి ఛైర్మన్‌ను సభ్యులను నియమిస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. కొత్త బోర్డు నియామకం అయిన తరువాతనే ఉద్యోగ నియామకాల ప్రక్రియ చేపడతామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం నియామకాలు చేపడతామని, నిరుద్యోగులు ఎలాంటి ఆందోళన చెందొద్దని తెలిపారు. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు పారదర్శకంగా జరిపేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**ఒక్కరూ సభ్యుడిగా ఉన్న కమిషన్ కొనసాగే అవకాశం**

టీఎస్‌పీఎస్‌సీ నియమనిబంధనల ప్రకారం కమిషన్‌లో ఒక్కరు సభ్యుడి, సభ్యురాలుగా కొనసాగిన కమిషన్ యధావిధిగా కొనసాగే అవకాశం ఉంటుంది. అయితే నిర్ణయాలు తీసుకునే అవకాశం మాత్రం ఉండదు. ప్రస్తుతం టీఎస్‌పీఎస్‌సీ కమిషన్‌లో ఉన్న ఐదుగురు సభ్యులు, ఛైర్మన్ కొనసాగుతుండగా.. వారిలో ఛైర్మన్‌తోపాటు ముగ్గురు సభ్యులు రాజీనామా చేశారు. అయితే వారి రాజీనామాలపై గవర్నర్ ఇప్పటి వరకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు.

దీంతో ఇప్పటికీ ముగ్గురు సభ్యుల రాజీనామాతో పాటు ఛైర్మన్ రాజీనామా కూడా పెండింగ్‌లో ఉంది. మరో ఇద్దరు సభ్యులు ఇప్పటి వరకు రాజీనామా చేయలేదు. ఒకవేళ గవర్నర్ రాజీనామాలను ఆమోదించినప్పటికీ.. ఇద్దరు సభ్యులతో కమిషన్ కొనసాగే అవకాశం ఉంటుంది. అయితే ఇద్దరు సభ్యులతో ఉన్న కమిషన్ ఎటువంటి నిర్ణయం తీసుకునే అవకాశం లేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వమే చొరవ తీసుకుని మిగిలిన ఇద్దరు సభ్యులతో రాజీనామా చేయించి .. ఆ తరువాత వారి రాజీనామాలు ఆమోదించిన తరువాత కొత్త బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కొత్త బోర్డు ఏర్పాటు తరువాతనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగే అవకాశం ఉంటుంది.

## వారం - వర్జ్యం

తేది : 28-12-2023, గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
విదియ పూర్తి, పునర్వసు రా. 1.04,
వ.మ. 12.16-1.59, దు.ఉ. 10.17-11.02,
2) మ. 2.44-3.28
శుభసమయం ఉ. 7.40-8.20, మూల కార్తె
రాహుకాలం మ. 1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ నాయకులకు, వ్యాపార వేత్తలకు అనుకూలంగా ఉంటుంది. ప్రయాణ సూచన.

**వృషభం :** టెండర్స్ అతికష్టం మీద అనుకూలిస్తాయి. మానసిక ప్రశాంతతను కలిగి ఉంటారు.

**మిథునం :** మొండికి పడిన పనులలో ఊరటను కలిగించే పరిణామాలు చోటు చేసుకుంటాయి.

**కర్కాటకం :** ఆరోగ్య సమస్యల నుండి బయటపడగలుగుతారు. ఊహించని ప్రయాణ సూచన.

**సింహం :** ఒక వర్గానికి చెందిన వారిగా మీపై ముద్రపడుతుంది. ఆర్థికంగా వెసులుబాటు లభిస్తుంది.

**కన్య :** సహోద్యోగులతో ఏర్పడిన అభిప్రాయ భేదాలు తొలగిపోతాయి. వాహన యోగం.

**తుల :** పగటి పూట చేసే ఆలోచనలు కలిసి వస్తాయి. దాన ధర్మాలు చేస్తారు.

**వృశ్చికం :** ఆర్థిక పురోభివృద్ధి బాగుంటుంది. పోటీ పరీక్షలకు గాను ప్రోత్సాహం లభిస్తుంది.

**ధనుస్సు :** చేపట్టిన పనులలో స్వల్పమైన ఒడిదుడుకులు ఏర్పడతాయి. వస్తు కొనుగోలు.

**మకరం :** కొండల వలే వచ్చిన కష్టాలు, మబ్బుల వలే వీడిపోతాయి. అనారోగ్య సూచన.

**కుంభం :** ముఖ్యమైన ఒప్పందాలు కుదుర్చుకునేటప్పుడు నిదానంగా వ్యవహరించండి. ధనలాభం.

**మీనం :** ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు పాటించడంలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

# ఇంటర్ పరీక్షలు!

≫ సమర్పించినట్టు తెలిసింది. అయితే ఇందుకు ఫిబ్రవరి 28 తేదిని ప్రాథమికంగా ఫైనల్ చేయగా.. సీఎంతో జరిగే సమావేశం అనంతరం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అలాగే ఎస్ఎస్‌సీ పరీక్షలకు సంబంధించిన తేదిలను కూడా ప్రతిపాదనలను సమర్పించారు. ఇంటర్మీడి యట్ పరీక్షలు ముగియగానే మార్చి 15 లేదా మార్చి 18 నుంచి ప్రారంభించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. దీంతోపాటు రాష్ట్రంలోని వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన వివిధ కామన్ ఎంట్రన్స్ పరీక్షలకు సంబంధించిన అంశాలపై కూడా ఉన్నత విద్యా మండలి అధికారులు బుర్రా వెంకటేశంకు వివరించారు. ఫిబ్రవరిలో ఎంసెట్-2024 నోటిఫికేషన్‌ను జారీ చేసేందుకు కసరత్తు చేస్తున్నట్టు ఉన్నత విద్యా మండలి అధికారులు చెప్పగా.. అందుకు అనుమతి ఇచ్చినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం విద్యా శాఖకు మంత్రిని కేటాయించకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరనే విద్యాశాఖ ఉంది. ఈ నేపథ్యంలో వార్షిక పరీక్షల తేదిల ఖరారుతోపాటు ప్రవేశ పరీక్షల తేదిలను ఫైనల్ చేయడం అలాగే.. ఇతర అంశాలను చర్చించడానికి నేడో, రేపో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# దేశ సమగ్రతకు ముప్పు

≫ వాళ్లు, తమిళనాడుకు టాయిలెట్లు కడిగేందుకు వస్తారని చేసిన వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ తన మిత్రపక్షమైన తమిళనాడుకు చెందిన డిఎంకె పార్టీ, సనాతన ధర్మాన్ని శ్రీరాముడి అస్తిత్వాన్ని ప్రశ్నిస్తూ ఎన్నో ప్రద్దలు చేసిందన్నారు. డిఎంకె పార్టీ, ఒ అడుగు ముందుకేసి రాముడెవరు? ఆయన ఏ ఇంజనీరింగ్ కాలేజీలో సివిల్ ఇంజనీరింగ్ చదివాడు? ఈ బ్రిడ్జిను ఎప్పుడు కట్టాడు? దీనికేమైనా ఆధారాలు ఉన్నాయా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ వారి కూటమిలోని పార్టీల అజెండా చాలా స్పష్టంగా కనిపిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆలోచన, ముందుకు సాగుతున్న తీరు భారతదేశ అంతర్గత భద్రతను ప్రశ్నించేదిగా ఉందన్నారు.

# మరోసారి వాయిదా

≫ మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే. తొలుత విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 29,30 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష జరగాల్సి ఉండగా... అప్పుడు వరుసగా ఇతర పోటీ పరీక్షలు ఉండటంతో గ్రూప్-2పరీక్ష వాయిదావేయాలంటూ అభ్యర్థులు, రాజకీయ పార్టీల నేతలు ఆందోళనలతో వాయిదా పడ్డాయి. ఆ తర్వాత నవంబర్ 2,3 తేదీల్లో ఈ పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్న వేళ అసెంబ్లీ ఎన్నికలు రావడంతో రెండోసారివాయిదా వేశారు. తెలంగాణలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం టిఎస్‌పిఎస్సీని ప్రక్షాళన చేయాలని నిర్ణయించడం,టిఎస్‌పిఎస్సీ ఛైర్మన్,సభ్యుల రాజీనామా నేపథ్యంలో నెలకొన్న తాజాపరిస్థితులతో మరో సారి గ్రూప్-2 పరీక్షలు వాయిదా పడ్డాయి.

## SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:27/12/23

DAY - SINGAM SERIES Dr No:219
1st Prize Rs.100000/- 723349
2nd Prize Rs.7000/- 76897
3rd Prize Rs.3500/-
05741 25234 30740 36308 64367
69887 75809 86029 86509 90135
4th Prize Rs.200/-
0879 1616 1937 2711 2821 2914 5783
7246 8119 9344
5th Prize Rs.100/-
2118 2441 3039 3822 4730 5787 7010
7641 8225 9706
6th Prize Rs.50/-
0283 1173 2941 3628 5333 6797 8977
0376 1312 2985 3790 5373 6807 9007
0405 1331 3006 3847 5446 7267 9036
0443 1470 3009 3856 5540 7287 9190
0498 1575 3072 3912 5582 7316 9198
0556 1614 3179 3980 5584 7335 9526
0599 1663 3263 4281 5657 7574 9531
0608 1682 3364 4391 5673 7900 9691
0639 1693 3406 4437 5728 7903 9819
0760 1992 3409 4549 5893 8150 9995
0805 2320 3418 4703 6441 8218
0885 2365 3458 4711 6478 8258
0888 2545 3459 4821 6552 8463
0908 2629 3473 5050 6562 8927
0949 2750 3616 5276 6679 8929

DAY - KUIL SERIES Dr No:219
1st Prize Rs.100000/- 462242
2nd Prize Rs.7000/- 88805
3rd Prize Rs.3500/-
00513 03584 12213 22375 51293
65755 90293 96847 98511 99580
4th Prize Rs.200/-
1037 3385 3526 4508 5017 5135 5244
5670 5842 9115
5th Prize Rs.100/-
0851 1219 1347 5936 6846 7077 8000
8823 9390 9588
6th Prize Rs.50/-
0023 1932 3792 4908 6396 8169 9253
0162 2131 4100 5065 6420 8433 9330
0372 2206 4208 5104 6453 8469 9381
0389 2331 4221 5245 7272 8505 9401
0547 2574 4256 5293 7310 8598 9550
0930 2629 4364 5344 7324 8624 9562
1116 2632 4403 5455 7363 8719 9585
1138 2643 4481 5580 7419 8746 9590
1154 2670 4489 5585 7446 8774 9875
1202 2698 4499 5644 7449 8852 9944
1294 2832 4541 5791 7502 9023
1452 2898 4612 5868 7673 9109
1562 2955 4666 5907 7691 9113
1604 3657 4698 6179 7787 9119
1759 3772 4704 6371 7920 9133

## ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:27/12/23

DAY - ROSA SERIES Dr No:219
1st Prize Rs.100000/- 225573
2nd Prize Rs.7000/- 46939
3rd Prize Rs.3500/-
19519 19739 35783 63885 65444
68720 69791 90202 96237 96726
4th Prize Rs.200/-
0839 1320 5954 6375 6382 7058 7657
7969 8134 9369
5th Prize Rs.100/-
0313 0934 2541 4327 4736 4772 9420
9706 9708 9880
6th Prize Rs.50/-
0060 1310 2406 3834 5858 7414 9279
0150 1409 2510 3989 5885 7419 9284
0288 1472 2530 4223 5918 7431 9303
0297 1532 2545 4241 5965 7434 9372
0459 1535 2577 4258 6045 7614 9434
0476 1578 2616 4539 6312 7680 9466
0495 1613 2660 4683 6628 7924 9526
0568 1710 2860 5119 6630 8136 9647
0572 2086 2909 5137 6637 8248 9899
0623 2166 2963 5385 6743 8450 9969
0696 2192 3072 5478 6808 8761
1031 2232 3146 5583 6892 8930
1074 2298 3489 5722 6931 8954
1191 2341 3679 5792 7196 9061
1221 2343 3704 5841 7201 9159

DAY - DEAR SERIES Dr No:219
1st Prize Rs.100000/- 682499
2nd Prize Rs.7000/- 72479
3rd Prize Rs.3500/-
15159 18339 58027 59393 60186
64129 80939 91938 98583 98765
4th Prize Rs.200/-
0213 0417 1915 2631 3529 6268 6518
8646 9071 9421
5th Prize Rs.100/-
0068 0267 2151 5128 5406 6436 8165
8462 8915 9897
6th Prize Rs.50/-
0089 1698 2626 4023 5686 7820 9300
0127 1730 2678 4211 5736 7942 9322
0162 1814 2699 4355 5822 7944 9363
0199 1867 2785 4591 5996 8034 9545
0394 1881 2829 4768 6070 8069 9550
0459 2234 2866 4857 6123 8072 9653
0460 2249 2998 4976 6275 8258 9681
0628 2282 3051 5166 6554 8267 9684
0632 2341 3143 5272 6577 8317 9735
0666 2390 3690 5323 6804 8642 9877
0743 2394 3755 5345 7276 8643
0814 2522 3778 5386 7448 8691
1029 2526 3812 5438 7562 8773
1465 2527 3830 5633 7643 8883
1641 2534 3880 5678 7714 9229

## THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:27/12/23

DAY - THANGAM SERIES Dr No:219
1st Prize Rs.100000/- 143146
2nd Prize Rs.7000/- 94195
3rd Prize Rs.3500/-
22071 24815 38116 43436 44763
49984 62206 69963 82770 95617
4th Prize Rs.200/-
2075 4249 5370 6688 7379 7703 8168
9285 9433 9918
5th Prize Rs.100/-
0613 2908 5236 5951 7613 7929 8210
8533 8616 9997
6th Prize Rs.50/-
0293 1878 3432 4684 6381 7556 8960
0573 1925 3451 4711 6501 7637 9311
0758 1986 3452 4718 6569 7678 9473
0761 2354 3574 4821 6621 7825 9475
0801 2538 3770 4936 6701 7868 9518
0803 2707 3779 4998 6782 8193 9550
0948 2738 3857 5156 6807 8320 9632
0952 2757 4019 5228 6825 8328 9746
1035 2868 4029 5267 6828 8401 9936
1114 2876 4185 5452 6832 8477 9976
1128 3141 4273 5465 6889 8508
1129 3204 4281 5492 6945 8613
1140 3212 4452 5895 6993 8635
1609 3267 4597 6029 7425 8743
1811 3407 4676 6178 7434 8886

DAY - VAIRAM SERIES Dr No:78
1st Prize Rs.50000/- 982837
2nd Prize Rs.7000/- 46090
3rd Prize Rs.3500/-
08913 30440 35494 40183 44856
49122 62335 74717 82381 93276
4th Prize Rs.200/-
0712 2236 3646 6256 6807 7737 7832
9055 9336 9666
5th Prize Rs.100/-
2034 2552 3681 5026 5407 5864 6827
7333 7397 9711
6th Prize Rs.50/-
0113 2810 4178 5430 6413 8108 9106
0235 2912 4190 5481 6458 8109 9256
0459 2997 4240 5537 6651 8237 9259
0770 3117 4315 5568 6705 8238 9263
0986 3240 4364 5647 6777 8339 9364
1131 3284 4581 5670 6783 8391 9557
1147 3325 4591 5807 6839 8491 9604
1230 3366 4696 5859 7003 8499 9710
1288 3404 4837 5890 7100 8504 9782
1640 3544 4842 6038 7132 8604 9930
1797 3744 4908 6134 7312 8633
1856 3763 4992 6142 7758 8664
1924 3791 5023 6201 7938 8714
2223 3819 5194 6344 7979 8777
2612 4170 5208 6349 8056 8898

## NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:27/12/23

DAY - NALLANERAM SERIES Dr No:219
1st Prize Rs.50000/- 376139
2nd Prize Rs.7000/- 58816
3rd Prize Rs.3500/-
01011 03080 24150 28929 29502
33758 54759 57130 92274 96536
4th Prize Rs.200/-
0703 0730 1654 1720 2398 4799 4831
5554 6378 9247
5th Prize Rs.100/-
0393 0946 1022 1054 2776 3918 5437
5718 6578 8401
6th Prize Rs.50/-
0255 1823 2738 3921 5849 7383 8263
0383 2095 2758 3925 5895 7416 8354
0503 2119 2808 3945 5902 7425 8600
0850 2154 2919 3975 6061 7526 8793
0969 2234 2949 4050 6159 7732 8846
1062 2308 3020 4294 6407 7781 8960
1149 2389 3139 4571 6525 7804 9386
1268 2446 3379 4867 6649 7827 9429
1327 2453 3406 4886 6835 7843 9536
1466 2465 3439 5247 6934 7866 9794
1538 2480 3540 5324 6960 8015
1548 2526 3643 5330 7061 8064
1577 2577 3669 5439 7112 8130
1717 2629 3834 5708 7191 8132
1813 2676 3860 5722 7260 8184

DAY - MANI SERIES Dr No:78
1st Prize Rs.50000/- 514757
2nd Prize Rs.7000/- 04265
3rd Prize Rs.3500/-
02554 17528 26022 63728 74290
77456 89382 92436 94300 99411
4th Prize Rs.200/-
2996 3966 3993 4135 4655 5271 5746
6575 7182 9580
5th Prize Rs.100/-
0115 1859 2036 2281 2961 4260 5233
5517 6048 7884
6th Prize Rs.50/-
0143 2116 3837 5190 6342 7781 9251
0295 2170 3885 5354 6603 7810 9275
0498 2182 4001 5368 6614 7817 9449
0558 2351 4087 5510 6719 7930 9505
1075 2599 4143 5636 6843 8089 9535
1179 2656 4195 5696 7031 8268 9667
1203 2674 4295 5707 7043 8291 9691
1272 2865 4315 5870 7158 8370 9758
1357 2882 4473 5921 7213 8456 9767
1497 2967 4933 6031 7368 8520 9981
1622 3226 5006 6076 7372 8594
1723 3386 5039 6101 7437 8755
1779 3422 5051 6154 7533 8792
1780 3438 5132 6279 7593 8908
2080 3641 5164 6289 7756 9109

## KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:27/12/23

DAY - KUMARAN SERIES Dr No:219
1st Prize Rs.50000/- 624108
2nd Prize Rs.7000/- 79564
3rd Prize Rs.3500/-
13982 20281 23711 25986 41126
47808 52379 53426 60363 87127
4th Prize Rs.200/-
0415 0622 0985 5142 5668 6393 6709
6967 7934 9513
5th Prize Rs.100/-
0164 2107 2150 4340 4855 4935 5099
7923 8004 9631
6th Prize Rs.50/-
0207 1354 2844 4404 5548 7408 9253
0298 1517 2852 4463 5784 7484 9265
0492 1578 2871 4546 6057 7613 9271
0748 1671 2948 4629 6233 7791 9355
0760 1676 2971 4832 6301 7794 9417
0796 1739 3239 4847 6510 7809 9509
0875 1752 3438 4953 6545 7909 9751
0889 1871 3670 4963 6560 8087 9896
0890 2172 3760 5136 6683 8141 9914
1182 2201 3852 5168 6836 8494 9963
1201 2252 3915 5228 6937 8507
1222 2418 4160 5286 7025 8547
1226 2572 4217 5415 7086 8718
1320 2643 4247 5487 7246 8762
1324 2710 4313 5542 7298 8765

DAY - VISHNU SERIES Dr No:219
1st Prize Rs.50000/- 745254
2nd Prize Rs.7000/- 34139
3rd Prize Rs.3500/-
07830 12952 19572 27897 33253
36513 52360 68692 70904 88765
4th Prize Rs.200/-
1005 3849 5920 6117 7127 7344 7763
8438 8814 9949
5th Prize Rs.100/-
0217 0864 2923 2961 3094 3755 4132
5386 5455 8117
6th Prize Rs.50/-
0084 0867 3280 4584 5830 6510 8528
0111 1109 3395 4682 5983 6595 8534
0123 1112 3416 4718 6025 6679 8618
0139 1760 3567 5144 6070 6704 8829
0283 1772 3573 5233 6088 6780 8894
0392 2058 3754 5286 6092 7354 8909
0450 2231 3762 5457 6106 7510 9495
0507 2431 3967 5480 6197 7659 9684
0539 2568 4033 5550 6304 7725 9786
0645 2638 4109 5643 6360 7785 9891
0702 2698 4130 5660 6366 8004
0712 3172 4254 5698 6370 8046
0726 3179 4289 5774 6381 8230
0807 3216 4366 5784 6433 8375
0860 3269 4565 5820 6448 8488

## SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:27/12/23

SWARNALAXMI SERIES Dr No:219
1st Prize Rs.50000/- 948535
2nd Prize Rs.7000/- 83842
3rd Prize Rs.3500/-
15769 26679 37663 48307 48927
59687 61596 72650 83532 94248
4th Prize Rs.200/-
0310 0958 2323 2642 4724 6489 7189
8631 8664 9345
5th Prize Rs.100/-
0207 0534 2667 3171 4757 4789 5960
7273 8135 9360
6th Prize Rs.50/-
0027 1602 3152 4766 6444 7764 8868
0046 1607 3330 4882 6523 7791 8953
0229 2102 3411 4901 6569 7793 9069
0308 2146 3755 4978 6662 7843 9172
0514 2268 4056 5005 6871 8106 9266
0988 2298 4070 5094 6876 8142 9539
1048 2574 4120 5113 6921 8292 9799
1089 2641 4127 5302 6948 8305 9832
1095 2780 4157 5454 6957 8354 9849
1224 2781 4226 5478 7190 8421 9921
1302 2793 4299 5863 7257 8517
1307 2929 4337 6021 7275 8637
1493 3076 4390 6069 7361 8745
1575 3082 4456 6131 7697 8750
1597 3087 4562 6396 7743 8865

DAY - LION SERIES Dr No:78
1st Prize Rs.50000/- 371119
2nd Prize Rs.7000/- 36980
3rd Prize Rs.3500/-
14797 25144 36274 47263 58674
69436 71555 82158 82848 93764
4th Prize Rs.200/-
1799 1802 2482 2921 5497 5632 5873
6661 6674 7387
5th Prize Rs.100/-
2891 4150 5577 6331 7319 7736 8322
8473 8963 9725
6th Prize Rs.50/-
0018 1331 2754 3853 5641 6840 8803
0407 1347 2806 4014 5686 6898 9195
0472 1749 2808 4087 5752 7058 9196
0501 1771 2864 4161 5899 7297 9488
0546 1773 2985 4431 5903 7378 9494
0640 1829 3003 4645 6145 7379 9707
0753 1952 3010 4805 6399 7435 9771
0837 2011 3098 4820 6519 7485 9835
0839 2127 3146 4888 6531 7809 9922
1046 2308 3334 5113 6548 7910 9951
1144 2445 3396 5158 6656 8156
1161 2502 3558 5179 6704 8178
1189 2524 3595 5360 6729 8610
1312 2677 3697 5361 6747 8616
1325 2679 3799 5634 6759 8624

# అల్ప్రాజోలం డ్రగ్ స్వాధీనం

## 70లక్షల విలువగల డ్రగ్స్ ముడిపదార్థాలు, 2 కార్లు పట్టివేత



నిషేధిత అల్ప్రాజోలం డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు

**సంగారెడ్డి టౌన్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్ర ఎస్ఎబి, జిల్లా పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో నిషేధ్పిత అల్ప్రజోలం డ్రగ్ తయారీ ముడిపదార్థాలను, వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి రూరల్ పోలీసు ఠాణా పరిధిలోని ఫసల్‌వాడి గ్రామ శివారులో 4 యూనిట్లలో అక్రమంగా నిషేధిత అల్ప్రజోలం తయారికి సిద్దంగా ఉంచిన 70లక్షల రూపాయల విలువగల ముడిపదార్థాలను, రెండు డిస్టిలేషన్ యూనిట్‌లను, నేరస్తులు వినియోగించిన మొబైల్ ఫోన్లు, రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్‌పి సిహెచ్ చెన్నూరి రూపేష్ పేర్కొన్నారు. సంగారెడ్డిలోని బృంధావన్ కాలనీ, ఇస్మాయిల్ ఖాన్‌పేటకు చెందిన కమల బ్రహ్మానంద గౌడ్ (46), పటాన్‌చెరు శాంతినగర్‌కు చెందిన చిరుగోరి డేవిడ్(59), జహీరా బాద్ మండలం రాయిపోల్ గ్రామానికి చెందిన కొండాపురం శివ (28), ఫసల్‌వాది గ్రామానికి చెందిన వినోద్ కుమార్ సకినాల (36)లనుండి రెండుయూనిట్ల డిస్టిలేషన్ డోమ్‌లు, ఆర్‌బియఫ్, పారా నైట్రో క్లోరో బెంజీన్, బెంజైల్ సైనైడ్, ఇథైల్ ఎసిడేట్, డైక్లోరోమీథేన్, హైడ్రాజిన్ హైడ్రేట్, క్లోరో ఏసిటైల్ క్లోరైడ్‌లను స్వాధీనంచేసుకున్నామన్నారు.

# కొండా మాధవరెడ్డి జీవితం యువతకు స్ఫూర్తి

## ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్




జస్టిస్ కొండా మాధవరెడ్డి శతజయంతి సందర్భంగా పోస్టల్ కవర్ ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తదితరులు

**ముషీరాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్, ముంబై హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తిగా, మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేసిన జస్టిస్ కొండా మాధవరెడ్డి జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్ అన్నారు. బుధవారం సాయంత్రం దోమలగూడ ఏవీ కళాశాలలో కొండా మాధవరెడ్డి శత జయంతి ఉత్సవాలలో భాగంగా ఆయన గౌరవార్థం ప్రత్యేక పోస్టల్ కవర్‌ను తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందరరాజన్‌తో కలసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జస్టిస్ మాధవరెడ్డి న్యాయ మరియు విద్యావ్యవస్థకు ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. రైతు బిడ్డగా తన తీర్పుల ద్వారా గ్రామీణ పోరాటాలను తగ్గించటానికి ఎన్నో ప్రయత్నాలు చేసిన మాధవరెడ్డి మనం విలువలతో జీవించాలి, విలువలను సృష్టించాలి అనే సందేశాన్ని అందించారన్నారు. మాధవరెడ్డి సూచించిన ఆదర్శాలను ఎప్పటికీ మరువకూడదని, సేవ, న్యాయం, కరుణ అనేవి శక్తివంతమైన ప్రజాస్వామ్యానికి పునాదిగా ఉండాలని అన్నారు. భారతదేశ శక్తి ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా గుర్తించబడిందని, రాబోయే దశాబ్దాలలో మానవాళికి ఎప్పటికీ గొప్పమార్గదర్శక శక్తిగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎక్కడ ధర్మం ఉంటుందో అక్కడ విజయం ఉంటుందని నమ్మిన కిసాన్ పుత్రుడు మాధవరెడ్డి ఒక ఐకాన్ అని కొనియాడారు. గవర్నర్ తమిళిసై మాట్లాడుతూ మాధవరెడ్డి జీవిత సారాంశం, ఆయన రచనలు, విలువలు ఎన లేనివని అన్నారు. ఆయన సేవలను స్మరించుకునేందుకు స్థాపించబడిన జేకేఎంఆర్ ఫౌండేషన్ పేదలు, అణగారిన వర్గాలకు అనేక సేవలు అందించటం అభినందనీయమని కొనియాడారు. ఈకార్యక్రమంలో జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఛైర్మన్ కొండా విశ్వేశ్వరరెడ్డి, తెలంగాణ సర్కిల్ ఛీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ పీ.వీ.ఎస్‌రెడ్డి, రిటైర్డ్ న్యాయమూర్తులు, న్యాయవాద సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలపై సీఎం కమిట్మెంట్

## దరఖాస్తుల ఆధారంగానే గ్యారంటీల అమలు

## వృద్ధులకు మహిళలకు ప్రత్యేక కౌంటర్లు

## ఎమ్మెల్యేలు కలెక్టర్లు ప్రత్యక్ష ప్రత్యేక పర్యవేక్షణ చేయాలి

## మీడియా సమావేశంలో మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా ఇంఛార్జి మంత్రి దామోదర రాజనర్సింహా




**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 27 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీ పథకాల అమలుపై కమిట్మెంట్‌తో ఉన్నారని మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా ఇంఛార్జి మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాపాలన సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశంలో ఉమ్మడి జిల్లాకు చెందిన కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, జడ్పీ ఛైర్మన్లు హాజరయ్యారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాపాలనలో ప్రతి గ్రామ పంచాయతీ ప్రతి వార్డులో కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. దరఖాస్తుల ఆధారంగానే 6 గ్యారంటీల పథకాల అమలు ఉంటుందని ఆయన వెల్లడించారు. ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తీసుకుని దరఖాస్తుల ప్రక్రియను పర్యవేక్షించాలన్నారు. గురువారం నుంచి వచ్చేనెల జనవరి 6 తారీఖు వరకు ప్రజాపాలన సమావేశాల్లో దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. సమావేశంలో ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపిలు రాములు, మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వాకిటి శ్రీహరి, పర్ణికరెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జి. మధుసూదన్‌రెడ్డి, జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, చిక్కుడు వంశీకృష్ణ, మెగారెడ్డి, జడ్పీ ఛైర్మన్లు పాల్గొన్నారు.

# నేడు ఢిల్లీకి షర్మిల?: చేరికపై ఖర్గే నిర్ణయమే ఫైనల్



**హైదరాబాద్, డిసెంబరు 27 ప్రభాతవార్త:** వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరబోతు న్నారన్న వార్తలు మరోసారి ఊపందు కున్నాయి. అందులో భాగంగానే గురువారం ఆమె ఢిల్లీకి వెళ్తున్నట్లు సమాచారం. ఇప్పటికే షర్మిల భర్త అనిల్‌కుమార్ ఢిల్లీకి చేరుకున్నారు. కాంగ్రెస్ అధిష్టానం నుంచి పిలుపు వచ్చినట్లు తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం షర్మిల ఢిల్లీకి బయలుదేరి వెళ్లే అవకాశం ఉంది. వైఎస్సార్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పార్టీలో చేరే అంశంపై ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే నిర్ణయం తీసుకుంటారని ఏపి కాంగ్రెస్ ఇంచార్జ మణికం ఠాగూర్ తెలిపారు. ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, కెసి వేణుగోపాల్‌తో ఏపి కాంగ్రెస్ నేతలతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏపి పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, పల్లంరాజు, రఘువీరారెడ్డి, చింతా మోహన్‌లు హాజరు అయ్యారు. అనంతరం ఏపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఐడియాలజీ ఉన్నవారిని పార్టీలోకి తిరిగి పార్టీలోకి రావాలని ఆహ్వానిస్తున్నామన్నారు. ఏపిలో 2024 అసెంబ్లీ, పార్లమెంట ఎన్ని కలకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నామన్నారు. మోడి వివక్షపూరిత వైఖరి కారణంగా ఏపి నష్టపోయిందన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను కేంద్రం అమలు చేయలేదన్నారు. షర్మిల చేరికపై ఖర్గే నిర్ణయం తీసుకుంటా రన్నారు. కాంగ్రెస్‌తో కలిసొచ్చే పార్టీలకు స్వాగతం చెబుతున్నామన్నారు. సీట్లు సర్దు బాటు గురించి ఎటువంటి చర్చ జరగలే దన్నారు. పార్టీ హైకామండ్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా తాము శిరసావహిస్తామన్నారు.

# ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలి

## పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన డిఎస్ చౌహాన్



**హైదరాబాద్, డిసెంబరు 27 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా ఐపిఎస్ అధికారి దేవేంద్రసింగ్ చౌహాన్ బాధ్యతలు స్వీకరించారు. గురువారం పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాలు, ఆలోచనలకు అను గుణంగా అధికారులందరూ సమిష్టిగా సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ ప్రభుత్వంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, ఆ ఆశలను అమలు చేయడానికి ప్రభుత్వం ముందుకు వెళ్తుం దన్నారు. ఇటువంటి కీలక నమయంలో అదికారుల పనితీరు మరింత వెంరుగువడాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వామ్యమై పౌరసరఫరాల అధికారులు పేరు ప్రతిష్టలు మరింత పెరిగేలా కృషి చే యాల న్నారు. తాను దా దాపు పది సం వత్స రాలు పోలీసు విభాగానికి బయట పనిచేయ డం జరిగిందన్నారు. ప్రతి చోట సమస్యలు, సవాళ్లు ఉంటాయని వాటిని ఎదు ర్కొని పరిష్కరించేటప్పుడు మన పనితీరు ఏంటో తెలుస్తుం దన్నారు. ప్రతి సమస్యకు పరి ష్కారం ఉంటుందన్నారు. బాగా పనిచేస్తే అవ కాశాలు వాటంతట అవే వస్తాయన్నారు. కాగా మూడున్నర సంవత్సరాలుగా పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా పనిచేసిన వి.అనిల్‌కుమార్‌కు ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు పలికారు.

# తెలుగు వెలుగులకు ప్రతిష్టాత్మక పూర్ణకుంభ పురస్కారాలు

## ప్రకటించిన డాక్టర్ గజల్ శ్రీనివాస్, అధ్యక్షులు ఆంధ్ర సారస్వత పరిషత్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** అంతర్జాతీయ స్థాయిలో 72 మంది తెలుగు వెలుగులకు, సంస్థలకు ఆంధ్ర సారస్వత పరిషత్ ప్రతిష్టాత్మక శ్రీ పూర్ణకుంభ పురస్కారాలును ను ప్రకటించింది. ఆంధ్ర సారస్వత పరిషత్ మరియు చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం గైట్ కళాశాల ప్రాంగణంలో జనవరి 2024 5, 6, 7 తేదీల్లో నిర్వహించబడుతున్న 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలలో భాగంగా జనవరి 5వ తేదీ సాయంత్రం 5గంటల నుండి సాయంత్రం 7గంటల వరకు ప్రతిష్టాత్మక శ్రీ పూర్ణకుంభ పురస్కారాలును ప్రధానం చేయనున్నట్లు డాక్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్యరాజు, రెడ్డప్ప ధవేజీలు తెలిపారు. ముఖ్య అతిథిగా శ్రీ అశ్విని కుమార్ చౌబే, శ్రీ కేంద్ర పర్యావరణ మరియు అటవీశాఖ మంత్రి, విశిష్ట అతిథిగా జస్టిస్ బి.కృష్ణమోహన్‌లు పాల్గొంటారని తెలిపారు.

**• పూర్ణకుంభ పురస్కార గ్రహీతలు**

**• కీర్తి శేషులైన తెలుగు వెలుగుల కుటుంబాలు**

1. తరిగొండ వెంగమాంబ, భక్తి సాహిత్యం 2.కవి మొల్ల, భక్తి సాహిత్యం 3. కవి తిక్కన సోమయాజీ, ఆంధ్ర పురాణ సాహిత్య 4. డొక్కా సీతమ్మ, ఆధ్మాత్మిక సేవా రంగం 5. గుర్రం జాషువా, సాహిత్యం 6. శ్రీపాద కృష్ణమూర్తి, ఆధ్మాత్మిక సాహిత్యం 7. మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి, తెలుగు సాహిత్యం 8.కందుకూరి వీరేశలింగం పంతులు, సాహిత్య మరియు సేవ రంగాలు 9. పెద్దింటి దీక్షిత్ దాసు, హరికథ 10.దామోదరం సంజీవయ్య, ప్రజాసేవ 11. బోయి భీమన్న, తెలుగు సాహిత్యం 12.అల్లూరి సత్యనారాయణ రాజు, ప్రజాసేవ 13.ఘంటసాల వెంకటేశ్వరరావు, చలనచిత్ర సంగీతం 14. మండలి వెంకట కృష్ణారావు, తెలుగు భాషా సేవ 15. సాలూరి రాజేశ్వరరావు, చలనచిత్ర సంగీతం 16. పిబి శ్రీనివాస్, చలనచిత్ర రంగం 17. బసవరాజు పద్మనాభం, చలనచిత్రం 18.బాపు, చలనచిత్రం మరియు చిత్రలేఖనం 19. జంధ్యాల, రంగస్థల నాటక రచన మరియు చలనచిత్రం 20. శ్రీ సివి రాఘవాచారి, పత్రికా రంగం 21.తుర్లపాటి కుటుంబరావు, పత్రికారంగం 22.జాలాది రాజారావు, తెలుగు సాహిత్యం 23. కాళీపట్నం రామారావు, తెలుగు సాహిత్య సేవ 24. సిరివెన్నెల సీతారామశాస్త్రి, చలనచి త్ర సాహిత్యం 25.. డాక్టర్ దాసరి నారాయణరావు, చలనచిత్రం 26. సురభి జమున రాయలు, సురభి రంగస్థలం 27. పాతపాటి సర్రాజు, ప్రజాసేవ 28. కె.నాగేశ్వరరావు, సాంస్కృతిక సేవ 29. పరవస్తు చిన్నయ సూరి, తెలుగు భాషా వికాసం

**పూర్ణకుంభ పురస్కారాలు- రాజవంశీకులు..**

30. మైలవరం సంస్థానాదీసులు 31. చింతపల్లి సంస్థానాదీసులు 32. విశ్వనాథ గోపాలకృష్ణ, తెలుగు వాజ్మయం 33. ఆచార్య శలాక రఘునాథ శర్మ, తెలుగు వాజ్మయం 34. దాట్ల బుచ్చి వెంకటపతి రాజు, సేవారంగం 35. జిత్ మోహన్ మిత్ర, కళా సేవరంగం 36. తల్లావఝుల పతంజలి, సాహిత్యం 37. డాక్టర్ ఎలూరి శివారెడ్డి, సాహిత్యం 38.రసరాజు, సాహిత్యం 39. తనికెళ్ళ భరణి, చలనచిత్రం 40. వేదాంతం రాధే శ్యామ్, కూచిపూడి నృత్యం 41. కూచిబొట్ల ఆనంద్, భారతీయ సంస్కృతి సేవ 42. బాదం బాలకృష్ణ, సేవారంగం 43. కెటి రామరాజు, సేవారంగం 44. డాక్టర్ కె.సుధాకర్‌రెడ్డి, వనితారెడ్డి, అంతర్జాతీయ సేవారంగం 45. డాక్టర్ టి.గౌరీశంకర్, తెలుగు భాషా సేవ 46. వడలి రమేష్‌కుమార్, అంతర్జాతీయ సేవారంగం 47. మహ్మద్ ఆలీ, చలనచిత్రం 48. కెవి ప్రదీప్, తెలుగు బుల్లితెర 49. అన్నాబత్తుల నాగమణి, రంగస్థలం 50. ఆలూర్ అశోక్‌కుమార్, తెలుగు బుల్లితెర 51. గోగినేని శిల్ప, గాత్రదానం మరియు బుల్లితెర 52. చెరుకువాడ రంగ సాయి, సాహిత్యం

**పూర్ణ కుంభ పురస్కారాలు -పత్రికలు, సాహితీ సాంస్కృతిక సంస్థలు..** 53. స్వాతి పత్రిక -వేమూరి బలరాం - తెలుగు పత్రిక 54. కళ పత్రిక - మహ్మద్ రఫీ - తెలుగు పత్రిక 55. తెలంగాణా సారస్వత పరిషత్ - డాక్టర్ చెన్నయ్య 56. వంశీ ఇంటర్నేషనల్ - వంశీ రామరాజు 57. రసమయి - ఎం.కె రాము 58.కిన్నెర మద్దాలి రఘురాం 59. ముంబై తెలుగు సంఘం - బి.సహదేవ్ 60. ముంబై తెలుగు కళా సమతి - మాదిరెడ్డి కొండారెడ్డి 61. కువైట్ కళాసమితి - పెండ్యాల వెంకటేశ్వరరావు 62. అమెరికా తెలుగు అసోషియేషన్ - జి. రామచంద్రారెడ్డి 63. సిల్వాస తెలుగు సంఘం - కంబాల ఆదికాశి విశ్వేశ్వరరావు 64. సాహితి సంస్థ, గుంటూరు - సింగం లక్ష్మీనారాయణ, పి.రామచంద్రరాజు 65.నవ్యాంధ్ర రచయితల సంఘం - కలిమి శ్రీ 66. ప్రకాశం జిల్లా రచయితల సంఘం -ఒంగోలు 67. హనుమంతురాయ గ్రంధాలయం - విజయవాడ 68. గౌతమి గ్రంథాలయం - రాజమహేంద్రవరం 69. నన్నయ్య భట్టారక పీఠం -తణుకు 70. సేవ సంస్థ - నెల్లూరు 71. చింతలూరు ఆయుర్వేద ఫార్మసీ - చింతలూరు 72. నాట్స్ - కలిదిండి ప్రేమ్ స్వరూప్.

# ప్రజాపాలనకు నోడల్ అధికారుల నియామకం

## ఐఎఎస్ అధికారులను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, డిసెంబరు 27 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి ఐఎఎస్ అధికారులను నోడల్ అధికారులుగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి జిల్లాల వారీగా నోడల్ అధికారులను నియమించారు. డిసెంబరు 28వ తేదీ నుంచి జరవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. **ఉమ్మడి జిల్లాల వారీగా నోడల్ అధికారులు:** హైదరాబాద్- కె.నిర్మల, వరంగల్ - వాకాటి కరుణ, కరీంనగర్ - శ్రీదేవసేన, మహబూబ్‌నగర్ - టికె శ్రీదేవి, ఖమ్మం - ఎం రఘునందన్‌రావు, రంగారెడ్డి - ఇ.శ్రీధర్, మెదక్ - ఎస్.సంగీత, ఆదిలాబాద్ - ఎం.ప్రశాంతి, నల్గొండ - ఆర్.వి. కర్ణణ్, నిజామాబాద్ - క్రిస్టినాజోంగ్తూ

# పాలమూరులో తొలి పాజిటివ్ కేసు, 151 ఆర్టీసి టెస్టులు

## ఒకరికి స్వల్ప లక్షణాలు: వెల్లడించిన మహబూబ్‌నగర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ జీవన్

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 27 ప్రభాతవార్త :** పాలమూరు జిల్లాలో తొలి కరోనా పాజిటివ్ కేసు నమోదు అయింది. ఇప్పటికి జిల్లాలో 151 ఆర్టిపిసిఆర్ టెస్టులు నిర్వహించగా ఒకరికి స్వల్ప లక్షణాలు ఉన్నట్లు మహబూబ్‌నగర్ జిల్లా జనరల్ ప్రధాన దవాకాన సూపరింటెండెంట్ డా. జీవన్ బుధవారం వెల్లడించారు. రోగికి స్వల్పంగా బాడీ పెయిన్స్‌తో పాటు జలుబు, దగ్గు ఉండడంతో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా వైద్యులు సూచిస్తున్నారు. జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో తప్పనిసరిమాస్కులుధరించాలని సానిటైజర్ వాడాలని సూచిస్తున్నారు.

# బిజెపి పార్లమెంటు అభ్యర్థులు దాదాపు ఖరారు?

## పోటీకి ఆసక్తి చూపని కిషన్‌రెడ్డి!, తాజా రాజకీయాలు, పార్లమెంటు ఎన్నికలపై అమిత్ షా సమీక్ష

**హైదరాబాద్, డిసెంబరు 27 ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తరువాత రాష్ట్రానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రానికి వస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయం లో పలుసార్లు తెలంగాణకు వచ్చిన అమిత్ షా, ఈ సారి టూర్‌పై ఆసక్తి నెల కొంది. తాజా రాజకీయ పరిస్థితులతో పాటు నేతల మధ్య సయోధ్య విషయంలో సూచ నలు, ఆదేశాలు ఇచ్చే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో సయోధ్య లేకపోవ డంతో దాదాపు నాలుగు నుంచి ఎనిమిది సీట్లు కోల్పోయినట్లు తెలిసింది. ప్రధానంగా నేతల మధ్య సయోధ్యలేకపోతే భవిష్యత్తు పార్లమెం టు ఎన్నికలపై పడే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో నేతలు సమన్వయంతో ముందుకు పోవాలని సూచించే అవకాశాలు ఉన్నాయి. గురువారం ఉదయం మధ్యాహ్నం 1.25గం టలకు శంషాబాద్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి నోవాటెల్‌కు చేరుకుని 1.40గంటల నుంచి బిజెపి ముఖ్య నేతలతో చర్చించనున్నారు. దాదపు గంటన్నరకుపైగా ముఖ్య నేతలకు సమయం ఇచ్చారు. ఈక్రమంలో పార్లమెంటు ఎన్నికల్లో అనుసరించి వ్యూహాలు, అభ్యర్థుల ఖరారు, రాష్ట్రంలో పలువురు నేతలు వ్యవహరిస్తున్న తీరుపై చర్చించి, పలు సూచనలు ఇవ్వను న్నట్లు సమాచారం. గత కొంత కాలంగా రాష్ట్ర బిజెపిలో నేతల మధ్య సయోధ్య లోపించింది. బయటకు కనిపించక పోయినప్పటికీ అంతర్గతంగా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే పార్లమెంటు ఎన్నికల్లో తీవ్ర నష్టా పోవాల్సి వస్తుందని భావించిన జాతీయ నేతలు, సమన్వయం కోసం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

**పోటీకి దూరంగా కిషన్‌రెడ్డి?:** కాగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఈ సారి పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు దూరంగా ఉంటున్నట్లు సమాచారం. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం కిషన్‌రెడ్డి పోటీ చేసేందుకు ఆసక్తి చూపించలేదు. తాజా గా పార్లమెంటు ఎన్నికల్లో కూడా పోటీకి దూరంగా ఉంటున్నట్లు తెలిసింది. మరోవైపు కిషన్‌రెడ్డికి రాజ్యసభకు పంపించే ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లు తెలిసింది.

**అభ్యర్థులు ఖరారు?:** పార్లమెంటుకు పోటీ చేసే పలువురు అభ్యర్థులు దాదాపు ఖరారు అయినట్లు సమాచారం. అయితే అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. అందులో భాగంగా మల్కాజిరిగి నుంచి మురళీధర్‌రావు, చేవెళ్ల నుంచి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, జహీరాబాద్ నుం చి ఈటలరాజేందర్‌ను పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు కరీంనగర్‌లో బండి సం జయ్‌పై వస్తున్న వ్యతిరేకతను దృష్టిలో ఉంచు కుని అవసరమైతే ఈటల రాజేందర్‌ను బరిలో దించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఇదంతా ఒక ఎత్తైతే ఖమ్మం జిల్లా నుంచి కొత్త అభ్యర్థిని బరిలోకి దించేందుకు బిజెపి నేతలు ప్రయత్నం చేస్తున్నారు.

# ద్రవిడ వర్సిటీ నూతన ఉపకులపతిగా మధుజ్యోతి నియామకం



**కుప్పం, డిసెంబర్ 27 ప్రభాతవార్త :** ద్రవిడ భాషల సంస్కృతి, పరిరక్షణకు ఏర్పాటైన ద్రవిడ విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతిగా ఆచార్య కొలకలూరి మధుజ్యోతిని నియమిస్తూ బుధవారం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి శ్యామలరావు ఉత్వర్వులు జారీ చేశారు. నేటినుంచి మూడేళ్లపాటు ఉపకులపతిగా ఆచార్య కొలకలూరి మధుజ్యోతి కొనసాగను న్నారు. ప్రస్తుతం ఆచార్య కొలకలూరి మధుజ్యోతి తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో తెలుగుశాఖ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఆచార్య మధుజ్యోతి 26 ఏళ్లుగా వృత్తిలో కొనసాగుతున్నారు. సాహి త్యం, అనువాదం, లింగ్విస్టిక్స్,ఫోక్ లిటరేచర్‌లో ప్రత్యేక ప్రతిభ కలవారు.ఇప్పటివరకు ఆచార్య మధుజ్యోతి రచించిన 26 పుస్తకాలు ప్రచురిత మయ్యాయి. పరిశోధనలపై 77 ఆర్టికల్స్ ప్రచురిత మయ్యాయి. ఆచార్య మధుజ్యోతి 1990లో దివంగత దామోదరం సంజీవయ్య గోల్డ్‌మెడల్, 1989లో డా॥జిఎన్‌రెడ్డి స్మారక అవార్డుతో పాటు మొత్తం14 అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా ద్రవిడ వర్సిటీ ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టనున్న ఆచార్య మధుజ్యోతి శ్రీ ప్రభాతవార్తతో ఫోన్‌లో మాట్లాడారు.

# రెజ్లింగ్ సమాఖ్యకు తాత్కాలిక కమిటీ ఏర్పాటు

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** కేంద్రక్రీడాశాఖ భారత రెజ్లింగ్‌సమాఖ్యకు కొత్తగా ఎన్నికయిన కార్యవర్గాన్ని రద్దుచేసి తాత్కాలిక కమిటీ ఏర్పా టుచేయాలని ఐఒసికి ఉత్తర్వులు జారీచేయ డంతో ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ తాత్కాలిక కమిటీని ప్రకటించింది. తాత్కా లికకమిటీ భూపిందర్‌సింగ్ బాజ్వా అధ్యక్షతన కొనసాగుతుంది. సభ్యులుగా ఎంఎం సోమయ, మంజూషా కన్వర్‌లు ఉంటారని ఒలింపిక్ సంఘం ప్రకటించింది. కొత్తకమిటీ చిత్తశుద్ధి, అంకిత భావం, పారదర్శకతతో పనిచేస్తుందని ఒలింపిక్ సంఘం వెల్లడించింది.




సుపరి పాలనకు వ్యతిరేకంగా రెజ్లింగ్‌సమాఖ్య నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘించిఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారని, అందు లోనూ లైం గిక ఆరోప ణలు వెల్లువెత్తిన మాజీ చీఫ్ అనుయాయులే మళ్లీ వెలుగులోకి రావడంతో రెజ్లర్లు తమతమ పతకాలను వెనక్కి ఇచ్చేస్తున్నట్లుప్రకటించారు. ఒలింపిక్‌సంఘం చీఫ్ మాజీ అథ్లెట్ పిటి ఉష ఆధ్వర్యంలో తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేసారు. ప్రస్తుత కొత్తకమిటీ చీఫ్ సంజయ్‌సింగ్ మాజీ చీఫ్‌బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ అనుయాయుడేనని తెలుస్తోందని, అందువల్లనే ఈ కొత్తకమిటీని గుర్తించడంలేదని కేంద్రక్రీడాశాఖ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఒలింపిక్ పతక విజేత సాక్షీ మాల్లిక్ సైతం తన పతకాన్ని వెనక్కి ఇచ్చేస్తాననిప్రకటించడం, భజరంగ్‌పూనియా, వీరేందర్, వినేష్ ఫొగట్ వంటి వారు కూడా అదే దారిలో వెళుతుం డటంతో పరిస్థితి తీవ్రతను అర్థంచేసకున్న కేం ద్రం వెంటనే కార్యవర్గం రద్దు చేసి తాత్కాలిక కమిటీని ఏర్పాటుచేయాలని ఆదేశించి ఆబాధ్య తలను ఐఒఎకు అప్పగించింది. అందువల్లనే ముగ్గురు తో కూడిన తాత్కాలిక ప్యానెల్‌ను ఒలింపిక్ సంఘం ఏర్పాటు చేసింది.

# కాణిపాకం హుండీ1.78 కోట్లు ఆదాయం

**కాణిపాకం, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానంకు హుండీ లెక్కింపు ద్వారా రికార్డు స్థాయిలో 1.78 కోట్లు రూపాయలు ఆదాయంగా వచ్చింది. బుధవారం స్థానిక ఆస్థాన మండపంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశుల ఆధ్వర్యంలో ఆలయ హుండీలను లెక్కించారు. ఈసందర్భంగా 21 రోజులకు గాను హుండీల ద్వారా 1,78,40,869 రూపాయలు ఆదాయంగా లభించింది. అలాగే 56 గ్రాముల బంగారు, 570 గ్రాముల వెండి ఆదాయంగా వచ్చింది. అలాగే గోసంరక్షణ హుండీ ద్వారా 11,284 రూపాయలు ఆదాయంగా వచ్చింది. దీనితో పాటు 853 అమెరికా డాలర్లు, 340 ఆస్ట్రేలియా డాలర్లు,500 ఇంగ్లాడ్స్ ఫౌండ్స్, 5 యూఏఈ దినార్స్, 100 సింగపూర్ డాలర్లు, 71 మలేషియా రింగిట్స్ ఆదాయంగా వచ్చింది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఏఈఓలు ఎస్వీ. కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హరిమాధవరెడ్డి, ధనంజయ, సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, కాణిపాకం యూనియన్ బ్యాంకు, ఆలయ సిబ్బంది, సేవకులు పాల్గొన్నారు.

# కాశీ, అయోధ్య యాత్రకు ప్రత్యేక ఎపిఎస్ ఆర్టీసి బస్సు

**రావులపాలెం, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** ఏపీఎస్ ఆర్టీసీ రావులపాలెం డిపో నుండి కాశీలోని నూతన కాశీ విశ్వేశ్వర మందిరం, అయోధ్యలోని నూతన రామ మందిరం దర్శనానికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ కేడిఎంఎస్ కుమార్ తెలిపారు. బస్సు జనవరి 21వ తేదీన బయలుదేరి కాశీ, అయోధ్య మీదుగా ఫిబ్రవరి 3వ తేదీకి రావులపాలెం చేరుకుంటుందని తెలిపారు. టికెట్ ధర రూ. 13,700 అని, ఈ సౌకర్యాన్ని భక్తులు వినియోగించుకుని సంస్థను ఆదరించాలని డిఎం కోరారు. మరిన్ని వివరాలు, టికెట్ల కోసం అసిస్టెంట్ మేనేజర్ ( సెల్ నెంబరు-7382911871) ను సంప్రదించాలని సూచించారు.

శ్రీకనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)
కేశవాపురం-జగన్నాధపురం గ్రా॥ పాల్వంచ మం॥ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
RC No. SKDD/86/2023 సీల్డ్ టెండర్-కం-బహిరంగ వేలం ప్రకటన -8 తేది: 27.12.2023
ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం-జగన్నాధపురం గ్రామంలో నందు గల శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) నందు షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపు నెం.6నకు మూడు సంవత్సరాలు (36 నెలలు) కాలపరిమితికిగాను సీల్డ్ టెండరు-కం-బహిరంగ వేలం పాట తేది: 03.01.2024 ఉదయం 11.00గం.లకు దేవస్థాన ఆవరణలో జరుపుటకు నిర్ణయించడమైనది. బహిరంగ వేలం పాటలో పాల్గొనదలచినవారు షాపుకు రూ.50,000/-లను ధరావత్తు సొమ్ము చెల్లించి వేలము పాటలో పాల్గొనవలెను. టెండర్‌షెడ్యూల్స్ తేది: 28.12.2023 నుండి తేది:03.01.2024 వరకు విక్రయించబడును. సీల్డ్ టెండర్ ఖరీదు రూ.200/-లు చెల్లించి పొందవచ్చును. ఇతర వివరములకు కార్యాలయము నందు సంప్రదించగలరు.
అధ్యక్షులు & ధర్మకర్తల మండలి సం/-. కార్యనిర్వహణాధికారి.
DIPR.No. 8976-PP/CL/Advt/1/2023-24 తేది: 27.12.2023

# వైకుంఠద్వార దర్శనం అనుభూతి: తిరుమలలో ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని వైకుంఠద్వార దర్శనంలో దర్శించుకోవడం గొప్ప అనుభూతినిచ్చిందని ప్రముఖులు తెలిపారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్‌లో లోక్‌సభ పార్లమెంటరీ ఎస్టిమేట్స్ కమిటీ సభ్యులు, తెలంగాణా ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ వైకుంఠ ద్వారంలో శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధి కారులు చక్కటి ఏర్పాట్లుచేసి తనకు స్వామి వారి దర్శనం కల్పించారని ఆనందం వ్యక్తం చేశారు.

వార్త

నేర్చుకున్న దాంట్లో ఒక గ్రాము ఆచరణలో పెట్టేందుకు పది గ్రాముల ఇంగిత జ్ఞానం అవసరం.

-ఆల్బర్ట్ కామూ

# పేదరికమే మూలం!

చేసింది చెప్పుకోవడం సులభం. కాని చెప్పింది చేయడం మాత్రం ఎంతో కష్టతరం. అలా పాటించినప్పుడే ఆ తర్వాత మాటల్ని నేతలందరో కాలగర్భంలో కలిసిపోయారు. కేవలం కొందరు మాత్రమే ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకొని చిరస్థాయిగా నిలిచిపోతారు. అందుకే మాట ఇచ్చే ముందు అన్నికోణాల్లో ఆలోచించి ఆచరణయోగ్యమా? కాదా? అందుకు తగిన వనరులు ఉన్నాయా? తదితర అంశాలన్నీ పరిశీలించుకొని మాట ఇవ్వాలి. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో పాలకులు మాటలు నిలబెట్టుకోలేకపోతున్నారు. చట్టాల మీద చట్టాలు చేశారు. ఎందరో అధికారులను నియమించారు. అవేమీ ఆశించిన ప్రయోజనాలు చేకూర్చడం లేదు. ఇందుకు ప్రధాన కారణం అమలులో త్రికరణశుద్ధి లేకపోవడమనేది కాదనలేని వాస్తవం. చట్టాలు చేసేటప్పుడు నిబంధనలు విధించేటప్పుడు ఉన్న శ్రద్ధ ఆచరణకు వచ్చేసరికి ఉండడం లేదు. ఈ వ్యవస్థ రోజురోజుకు పెరిగిపోతున్నది. కరోనా రక్కసి ప్రభావం విద్యారంగంపై కూడా ముఖ్యంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలపై తీవ్రంగా చూపింది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది విద్యార్థులు, మరీ ముఖ్యంగా పేద పిల్లలు బడిబాట మానేసి బాలకార్మికులుగా అవతారం ఎత్తారు. ఆర్థిక వనరులు లేకపోవడం, కంప్యూటర్, వాట్సాప్ ఫోన్లు కొనలేక, కొన్నా సాంకేతిక పరిజ్ఞానం లేక, ఇవన్నీ ఉంటే ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడంతో చాలా మంది విద్యార్థులు చదువుకు స్వస్తి చెప్పాల్సి వచ్చింది. ఆ తర్వాత పాఠశాలలను తెరిచినా ఆవైపు చూడడం లేదు. ఇప్పటికీ వ్యవసాయ పనుల్లోనో, పరిశ్రమల్లోనో కార్మికులుగా జీవనం గడుపుతున్నారు. దీంతో బాలకార్మిక వ్యవస్థ మరింత పెరిగిపోయిందని చెప్పొచ్చు. అప్పుడప్పుడు అధికారులు దాడులు చేసి ఈ కూపంలో ఉన్న బాలకార్మికులను బయటకు తీసుకువచ్చి స్వగ్రామాలకు పంపినా తిరిగి వారు ఏదోరకంగా మళ్లీ అక్కడికే చేరుకుంటున్నారు. ఇందుకు ప్రధాన కారణం ఈ వ్యవస్థ నుంచి బయటకు తీసుకువచ్చిన బాలకార్మికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలోపాలకులు విఫలమవుతున్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను పరిగణనలోకి తీసుకొని నిర్దిష్ట చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఇది ఎన్నోఏళ్ల నుంచి జరుగుతున్నా చాలా మంది అధికారులకు తెలిసినా పాలకులను నమ్మించేందుకు కాగితాలమీద ఏదో రాసుకొని కాలం గడుపుతున్నారు. ఆనాటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ నుండి నేటి ప్రధాని నరేంద్రమోడీ వరకు రాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణ, అబ్దుల్‌కలాం తదితర పెద్దలెందరో బాలలపట్ల అత్యంత ప్రేమాభిమానాలు చూపిన వారే. ఈ బాలలే భావిభారత పౌరులని, వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. మరెన్నో పథకాలు, కార్యక్రమాలు చేపట్టి ప్రోత్సహించినవారే. రాజ్యాంగ నిర్మాతలు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. రాజ్యాంగంలోని 24వ అధికరణ బాలకార్మిక వ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. పద్నాలుగు సంవత్సరాల్లోపు వయసుగల పిల్లలను వృత్తులు కానీ, సంస్థలు కానీ పనిలో పెట్టుకోకూడదని నిర్దేశిస్తున్నది. రాజ్యాంగంలోని 39(ఇ) అధికరణ కూడా ఇదే విషయాన్ని స్పష్టంగా పేర్కొంటున్నది. లేత వయసులో ఉన్న పిల్లలను వారి వయసుకు మించిన పనుల్లో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ ఆర్థిక అవసరాల నిమిత్తం పిల్లలను వయసుకు మించిన పనుల్లో నియమించరాదని రాజ్యాంగ నిబంధనలు ఘోషిస్తున్నాయి. మరోవైపు ప్రమాదాలకు అవకాశం ఉన్న పరిశ్రమలు, గనుల వంటి ప్రదేశాల్లో బాలకార్మికులను నియమించరాదని మరో చట్టాన్ని కూడా తీసుకువచ్చారు. రాజ్యాంగ నిర్దేశాలు, చట్టాలున్నా అంతగా ఫలితం లేకపోగా బాలకార్మిక వ్యవస్థ అంతకంతకు పెరిగిపోతున్నది. ఆ తర్వాత కూడా ఎన్నో చట్టాలు తీసుకువచ్చారు. బాలలను పనుల్లో నియమించుకునేవారిపై క్రిమినల్ కేసులు పెట్టి జరిమానాతో పాటు జైలుశిక్ష కూడా విధిస్తామని ప్రకటించారు. మరొక పక్క ఆకస్మిక దాడులు నిర్వహించి వెట్టిచాకిరితో మగ్గిపోతున్న బాలలెందరినో బయటకు తీసుకువచ్చారు. కానీ వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో విఫలం కావడంతో తిరిగివారు తమతమ పాత పనులపైపే మొగ్గు చూపుతున్నారు. కోట్లది రూపాయలు నిధులు వినియోగం అవుతున్నాయి. చట్టాలు తెచ్చామని సంబరపడితే సరిపోదు. అవి అమలుకు అవసరమైన సిబ్బందిని, వాతావరణ పరిస్థితులను కల్పించాలి. తల్లిదండ్రులకు తమ పిల్లలను నాలుగు డబ్బులకోసం ఇలాంటి పనుల్లో చేర్పిస్తున్నారన్న వాదనలో వాస్తవం ఉంది. లేతవయసులో చదువు సంధ్యలతో ఆడుతూపాడుతూ కష్టముండు ఉండాల్సిన పిల్లలు ఎక్కడో కర్మాగారాల్లో ప్రాంతాలకు పనికోసం పంపుతున్న ఆ తల్లిదండ్రులు ఎంతటి మానసిక క్షోభకు గురవుతున్నారో ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. ఆ పిల్లలు చేయదాని, చేయలేని, చేయకూడని పనులు ఎన్నో చేస్తూ ఇంకెన్నో బాధలు అనుభవిస్తున్నారనే విషయం కూడా అధికారులకు తెలియనిది కాదు. అయినా వారి ఆర్థిక పరిస్థితులు నేరం విన్నవిస్తుం లేదు. ఇందుకు కేవలం ఆ కుటుంబాన్ని పట్టిపీడిస్తున్న దారిద్ర్యమే ఏకైక కారణం. ఆ కోణంలో ఆలోచిస్తే కొంతమేరకైనా ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

కాలం డబ్బుతో సమానం అంటుంటారు. కాదు అది అంతకంటే విలువైనది.



నెపోలియన్

ఒక వ్యక్తి గుణగణాలు పరీక్షించి చూడాలంటే అతనికి అధికారం ఇచ్చి చూడాలి.



అబ్రహం లింకన్

# ప్రజావాక్కు



### పుస్తక పఠనం అవసరం

పుస్తకం హస్త భూషణం అని ఏనాడో చెప్పారు పెద్దలు. అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞాన దీపంతో జీవితంలో వెలుగు నింపేది చదువు మాత్రమే. దానికి మన ముందు తరం పెద్దలు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో భాషలు, ఎన్నో ప్రాంతాల గ్రంథాలను పరిశోధించిశ్రమకోర్చి మనకందించిన అపారమైన జ్ఞానసంపద పుస్తక రూపంలో ఇంతకు మునుపు ఎన్నో పురాతన గ్రంథాలయాల్లో ఉచితంగా చదువుకోవడానికి లభించేది. కాలక్రమేణా వాటికి ఆదరణ తగ్గడంలో చాలావరకు మూతపడ్డాయి. టెక్నాలజీ పెరిగిన కారణంగాను, ఆసక్తి లోపించడంవల్ల పుస్తక పఠనం తగ్గిపోయింది. వితండవాదాలకు, విపరీత ధోరణులకు అలవాటుపడి అక్షరాస్యునికి, నిరక్షరాస్యునికి తేడా లేకుండా పోతుంది.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### బిజెపికి ప్రత్యామ్నాయం కాంగ్రెస్సే

**తాము** దేశాన్ని రాష్ట్రాలను బాగు చేస్తున్నామని ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తమది సుపరిపాలన అని అందుకే మూడు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో గెలుపొందామని గొప్పలు చెప్పుకుని సంబరపడ్డారు నరేంద్ర మోడీ. అంతటితో ఊరుకోక ఓడిన కాంగ్రెస్ పార్టీకి సుద్దులు చెప్పి అవమానించారు. ఓడిపోయిందని తక్కువ చేసి మాట్లాడారు. తాము గెలిచామన్న అహంకారాన్ని ప్రదర్శించారు. అయితే కాంగ్రెస్‌పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోలేదు. మూడు రాష్ట్రాలలోను బిజెపికి ప్రధాన పోటీదారుగా నిలిచింది. బిజెపికి వ్యతిరేకంగా చాలా పార్టీలు పోటీ చేసినా మూడు రాష్ట్రాలలోను రెండోస్థానం, ప్రతిపక్షహోదా కాంగ్రెస్ పార్టీకి దక్కాయి. అదే పదివేలు.

-ఎమ్.ఎన్.శర్మ, హైదరాబాద్

### అధికారం ఒక్కరి సొత్తుకాదు

**తొమ్మిదేళ్లపాటు** పాలించామని బిఆర్‌ఎస్‌కిఇప్పుడు కాంగ్రెస్‌కి ఇలా ప్రజలు ఎవరికి అవకాశంఇస్తే వారే అధికారంలోకి వస్తారు. పార్టీల భవిష్యత్తు మొత్తం ప్రజల చేతుల్లో ఉంటుంది. పాలకులనుపార్టీలను మారుస్తూవారు అధికార బదలీ చేస్తూ ఉంటారు. ఎల్లకాలం ఒకరినే అధికారంలో ఉంచటమనే పనివారు చేయరు. అంతా వారిష్టమే. ప్రజాస్వామ్య దేశంలో కర్త, కర్మ, క్రియ, ప్రజలే.

-మిథునం, హైదరాబాద్

### కొలనూరును మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

**పంతొమ్మిదివందల** ఇరవైఏడులో రైల్వేస్టేషన్, 1960 దశకం లోనే పెద్దపెల్లి జిల్లా కొలనూరులో ఉన్నత పాఠశాల సబ్‌పోస్ట్ ఆఫీస్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, పశువైద్యశాల మొదలగు ప్రజోపయోగ ప్రభుత్వ సంస్థలు ఏర్పాటుచేశారు. వీటికి అదనంగా ఆనాటికాలంలోనే ఆర్‌ఎంపి వైద్యసౌకర్యాలు ఉన్నగ్రామం. చుట్టు పదిఊళ్లకు కనీస వైద్య సౌకర్యాలులేని రోజుల్లోనే ఇక్కడి నుంచే ప్రాథమిక వైద్యం అందించబడేది. ఇంతేగాక ప్రైవేట్ బస్సు సౌకర్యంకూడా ఆ రోజులలోనే కలిగిఉన్నది. ఐదు రైల్వే లైన్లు, మూడు ప్లాట్‌ఫారాలు కలిగి ఉన్న క్రాసింగ్ రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్సులు, ఇతరప్రైవేట్ రవాణా సౌకర్యాలు కలిగిన ప్రధాన గ్రామం. రోడ్డురవాణా సౌకర్యం నిరంతరంగా అంతరాయం లేకుండా కొనసాగుటకు రైల్వే లైన్లపై ఫ్లైఓవర్‌కు అనుమతి లభించింది. ఇన్ని సౌకర్యాలు ఉన్న కొలనూరును మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, కొలనూరు

### కట్టడి చేయాలి

**కేరళలో** కొత్త సబ్ వేరియంట్ వెలుగు చూసింది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొవిడ్-19 కేసులు పెరుగుతున్నాయి. రానున్నది పండుగల సీజన్. వైరస్ విజృంభించడానికి అవకాశాలు ఉన్నాయి. ఇవన్నీ ఆందోళన కలిగించే విషయాలు. ఈనేపథ్యంలో కరోనా సమయంలో తీసుకున్న జాగ్రత్తలు అందరూ తీసుకొని కరోనాన్నికట్టడి చేయాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### ఉచిత ప్రయాణం సబబే

**మన** రాష్ట్రంలో మహిళలకు ఆర్.టి.సి బస్‌లలో ఉచిత ప్రయాణాన్ని ప్రభుత్వం కల్పించింది. కాని ఇందులో కొన్ని ఇబ్బందులు కూడా వచ్చే అవకాశం ఉంది. ఈ పథకాన్ని పేద, మధ్య తరగతి మహిళలకు మాత్రమే వర్తింపచేయాలి. గవర్నమెంట్ ఉద్యోగాలుచేసే మహిళలకు ఈ పథకం అవసరం లేదు. అంతే కాక పనిపాటలేకుండా తిరిగే మహిళల సంఖ్య ఎక్కువైపోతుంది. కేవలం ఆర్డినరీ బస్సులకు మాత్రమే ఉచిత ప్రయాణం అని ప్రకటిస్తే మెట్రో బస్సుల్లో రద్దీ ఎక్కువగా ఉండదు. ఉద్యోగాలు చేసేమహిళలకు ఇబ్బంది ఉండదు. మహిళలకు అవసరాన్ని బట్టే ఉచితప్రయాణాలు కల్పించాలి. ఉచిత ప్రయాణానికి సమయాన్ని కూడా కేటాయిస్తే బాగుంటుంది. ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com


# భూహక్కు చట్టంలో చిక్కులు వీడేనా?

**న్యాయపరిధి నుండి తొలగించి అధికారులకుహక్కులు కట్టబెట్టే యత్నం ఈచట్టం ద్వారా ప్రభుత్వాలు చేస్తున్నాయి. అసలు న్యాయ శాస్త్రంపై అవగాహనలేని అధికారులు భూ వివాదాలను పరిష్కరించే హక్కులు ఎలా నిర్ణయిస్తారు అనే దానికి వివరణలేదు. ఈ హక్కు చట్టం కోసం కొత్తగా ఏర్పాటుచేసే టైట్లింగ్ ఆథారిటీ వ్యవస్థ కోసంచేసే ఖర్చును విస్తృత పరిధిలో న్యాయస్థానాలు ఏర్పాటు చేయడంపై పెడితే సివిల్ క్రిమినల్ కేసులు సత్వరమే పరిష్కరించబడటానికి అవకాశం ఏర్పడుతుంది. రాజకీయ జోక్యాన్ని నివారించే అవకాశం కలుగుతుంది.**



రుద్రరాజు

ప్రపంచ బ్యాంకు ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ సర్వే 2019 లెక్కల ప్రకారం ఆస్తి రిజిస్ట్రేషన్ విషయంలో భారత్ 154వ స్థానంలో ఉంది. అంతేకాక 66 శాతం సివిల్ కేసులు భూమికి సంబంధించినవే కోర్టుల్లో పెండింగ్ ఉన్నాయి. చట్టాలను అమలు చేసే విషయంలో ఇండియా 163స్థానంలో ఉంది. ఈ నేపథ్యంలో న్యాయవ్యవస్థను పటిష్ట పరిచేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నించకుండా వీటి సత్వర పరిష్కారానికి ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్‌కోసం దేశంలోనే మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో భూ హక్కుల చట్టం ఎపి ల్యాండ్ టైట్లింగ్ చట్టం 2023ని అక్టోబరు 31నుంచి అమల్లోకి తెస్తూ ప్రభుత్వం ఇటీవల జీవో నంబర్ 512 జారీ చేసింది. ప్రజల స్థిరాస్తులను డిజిటలైజ్ చేయాలన్న కేంద్ర ఆలోచనకు అనుగుణంగా నీతిఆయోగ్, భూమికి సంబంధించిన ఒక విధానాన్ని రూపొందించి చేసిన సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ భూహక్కు చట్టాన్ని తీసుకువచ్చింది. భూమి హక్కులకు సంబంధించి ప్రస్తుతం మనరాష్ట్రంలో 30కిపైగా రికార్డులున్నాయి. గ్రామస్థాయిలో 1బి, అసైన్‌మెంట్, ఈనాం వంటి 11 రిజిష్టర్లు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కొన్ని, సర్వేకార్యాలయంలో మరికొన్ని, సబ్‌రిజిస్ట్రార్, పంచాయతీ, మున్సిపాల్టీ కార్యాలయాల్లో భూములకు సంబంధించి వివిధరికార్డులను నిర్వహిస్తున్నారు. అటవీ, దేవాదాయ, వక్ఫ్‌వంటి పలు శాఖల్లోనూ భూముల రికార్డులు ఉన్నాయి. ఇన్ని రికార్డులు ఉన్నా చట్టపరంగా ఏదీకూడా తుది రికార్డు కాదు. ఈ రికార్డుల్లో పేరున్నా వేరేవాళ్లు అది తనదని అప్పీల్ చేసుకునే అవకాశం ఉంది. భూ యజమానికి తన భూమి తనదనే పూర్తి భరోసా లేదు. ప్రభుత్వ గ్యారంటీ కూడా లేదు. ఇటువంటి పరిస్థితులలో టైట్లింగ్ చట్టం ద్వారా భూ యజమానులకు తమ భూములపై భరోసా వస్తుందని భూ యజమాని హక్కులకు పూచీ ప్రభుత్వానిదే అని ఈ చట్టం చెబుతోంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూమి హక్కు చట్టం భూ వివాదాలకు పరిష్కారం చూపకపోగా మరింత సంక్లిష్టం చేస్తుందన్న విమర్శలు వస్తున్నాయి. ఈ చట్టం అమలు తీరుతో ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండాపోతుందన్న ఆక్షేపణలు వ్యక్తమవుతున్నాయి. భూమి, స్థిరాస్తి వ్యవహారాలు అంటేనే చాలా సంక్లిష్టమైనవి, సున్నితమైనవి. విస్తృత వ్యవస్థలు పనిచేస్తున్నా ఎన్నోరకాల సమస్యలువాటి విషయంలో వేధిస్తుంటాయి. అయితే ఈ చట్టం ద్వారా ఒకేసారి పరిష్కారిస్తాం అని చెప్పడంలో ఔచిత్యం ఏమిటో అర్థం కావడంలేదు. రెవెన్యూవ్యవస్థపై ప్రజల్లో ఎంత విశ్వసనీయత ఉందో అందరికీ తెలిసినదే. ఏ చిన్నపని కావలన్నా ఆఖరికి మంత్రివర్యులు సైతం సిఫార్సు చేసినా వాళ్లకు లంచాలు చెల్లిస్తే కానీ పనికాదు అనేది సర్వ విదితమే. నేడు సివిల్ కోర్టుల చుట్టూ తిరుగుతున్న చిన్న, సన్నకారు రైతులు అందరూ రెవెన్యూ వారు వేసిన చిక్కుముడులే కారణం కాదా? ప్రస్తుతం దేశంలోగల ఏ రాష్ట్రాలలో పరిశీలించినా అక్కడి పోలీసు, రెవెన్యూ సిబ్బంది విధివిధానాలను పక్కనపెట్టి అధికారంలో ఉన్న రాజకీయ నాయకుల ఆదేశాలను తు.చ తప్పకుండా పాటిస్తున్న ఘటనలు నిత్యం మనం అనేకం చూస్తూనే ఉన్నాం. అంతేకాదు స్వయం ప్రతిపత్తిగల రాజ్యాంగ సంస్థలు కూడా కొన్ని రాజ్యాంగ ఆశయాలను పక్కనపెట్టి అధికార ప్రభుత్వాల ఆజ్ఞలను శిరసావహిస్తున్న ఘటనలు కూడా తక్కువేం కాదు. ఇటువంటి సమయంలో ప్రభుత్వాలచే నియమింపబడిన అధికారులు రాజకీయ పలుకుబడి ఉపయోగిస్తే ప్రజల ఆసక్తి భద్రత ఏముంటుంది? ప్రభుత్వ లక్ష్యం ప్రజల హక్కులకు భద్రత కల్పించడమా లేదా సివిల్ న్యాయస్థానాల జోక్యంలేకుండా కార్యానిర్వాహకశాఖ ఆధిపత్యాన్ని నిరూపించుకోవడమా అనే విషయంలో సందేహాలు మొదలయ్యాయి. హక్కుల పరిరక్షణకు



న్యాయశాఖపై ప్రజలకు గలనమ్మకాన్ని తొలగించి కార్యనిర్వహకశాఖ చొరబాటు చేసినట్లేకదా. ఇది రాజ్యాంగ బద్ధమా? అవినీతిని ప్రోత్సహించడంకాదా? దీనిద్వారా భూ వివాదాల్లో సివిల్ కోర్టులు జోక్యం చేసుకునే అవకాశాన్ని లేకుండా కట్టడి చేయడం అంటే న్యాయశాఖలో కార్యనిర్వహాక వర్గం చొరబాటు చేయడమే అవుతుంది. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాలతో సంబంధం లేకుండా స్థిరాస్తి హక్కుల వివాదాల పరిష్కారం న్యాయవ్యవస్థ పరిధి నుంచి తొలగించి, సహజ న్యాయసూత్రాల ఆధారంగా తీర్పులు ఇవ్వడం జరుగుతుందని చట్టంలో పేర్కొన్నారు. సహజ న్యాయం అంటే అధికారుల విచక్షణ మేర తీర్పులు ఇవ్వడమే అవుతుంది. ఈ సహజ న్యాయతీర్పులలో రాజకీయ ఒత్తిళ్లు ఏర్పడితే సామాన్య ప్రజానీకానికి ఏ విధంగా న్యాయం జరుగుతుంది. ప్రసుత్తం నెలకొన్న వివాదాలకు సంబంధించి తీర్పులు రావడంతో జాప్యం జరుగుతున్న మాటవాస్తవమే. దీనికి కారణంకోర్టులు, న్యాయవాదుల సంఖ్య తక్కువగా ఉండటమే. ప్రజల స్థిరాస్తిని కాపాడాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే సివిల్ కోర్టుల సంఖ్యనుపెంచి, వాటిద్వారా కేసుల విచారణను వేగవంతం చేయాలేతప్ప సివిల్ కోర్టులవల్ల ఆలస్యం అవుతుందనే సాకుతో రెవెన్యూ ట్రైబునల్స్ అధికారులకు విస్తృత అధికారాలను కట్టబెట్టడం ఎంతవరకూ సబబు? న్యాయశాస్త్రాలపై సరైన పరిజ్ఞానంలేని అధికారులు భూ యాజమాన్య హక్కులను ఎలా నిర్ణయిస్తారు అనేప్రశ్నలకు ఈచట్టంలో సమాధానం లేదు. గతంలో సుప్రీంకోర్టు భూ యాజమాన్య హక్కులను రెవెన్యూ అధికారులు నిర్ణయించలేరని స్పష్టమైన తీర్పునిచ్చింది. దానికి భిన్నంగా హక్కులను తేల్చే బాధ్యతను టైటిలింగ్ చట్టం ద్వారా రెవెన్యూ అధికార యంత్రాంగం చేతిలో పెట్టి సివిల్ న్యాయస్థానాలకు అవకాశం లేకుండా చేయడం అనేది సుప్రీం తీర్పును రాష్ట్ర ప్రభుత్వం విస్మరించినట్లేకదా. ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన న్యాయవ్యవస్థ ద్వారానే ప్రజల ఆస్తులకు హక్కులను నిర్ధారించే అవకాశం ఉన్నప్పుడే వారికి న్యాయం జరుగుతుంది అనడంలో ఎటువంటి సందేహంలేదు. అలా కాకుండా ఎలాంటి న్యాయ పరిజ్ఞానంలేని రెవెన్యూ అధికారులు ప్రజల ఆస్తులకు హక్కుల నిర్ధారించే చట్టాన్ని అమలుచేస్తే చిన్న సన్నకారు రైతులు ఆస్తులను కోల్పోయే ప్రమాదం లేకపోలేదు. భూ వివాదంలో ఉన్నా, లేకున్నా రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి ఎవరో ఒకరి పేరుతో టైటిల్ రిజిస్టర్లో చేర్చే అవకాశముంది. రిజిస్టర్లో పేరు నమోదు ముసుగులో చిన్న, సన్నకారు, పేద, దళిత రైతుల భూములు ఆక్రమించే ఆస్కారం కూడా లేకపోలేదు. రికార్డు ఆఫ్ టైటిల్స్‌లో ఓసారి యజమాని పేరు నమోదు చేసిన తర్వాత రెండుసంవత్సరాలలోపు దానిపై ఏ విధమైన అభ్యంతరాలు రాకపోతే ఆ యజమానే హక్కుదారుడు అని నిర్ధారణచేస్తూ తిరుగులేని సాక్ష్యంగా పరిగణించడాన్ని న్యాయనిపుణులు తప్పుపడుతున్నారు. ఎందుకంటే రైతులలో ఎక్కువమంది చిన్న, సన్నకారు రైతులు ఉంటారు. వీరిలో అత్యధికులు నిరక్షరాస్యులు కావడం వలన ఏ రికార్డుల్లో ఏ పేరుఉంది అనేది ఎవరైనా చెబితే తప్ప తనకు తానుగా తెలుసుకోలేరు. తెలిసే సమయానికి రెండు సంవత్సరాలు పూర్తయితే వాళ్లపరిస్థితి ఏమిటి? సామాన్య ప్రజానీకం తమ ఆస్తుల హక్కుల విషయంలో ఏర్పడిన అభ్యంతరాలు జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో ఏర్పాటయ్యే రెవెన్యూ ట్రిబ్యునల్లో తేలకపోతే అంతిమంగా హైకోర్టులో పిటిషన్ వేసుకోవాలి. దీనికయ్యే ఖర్చును సామాన్యులు భరించగలరా అనే విషయాన్ని ఈచట్టం పరిగణనలోనికి తీసుకోలేదు. రెవెన్యూ అధికారుల తప్పులవలనే చాలామంది రైతులు భూహక్కులను కోల్పోయి సివిల్ కోర్టుల చుట్టూ తిరుగుతున్న నేపథ్యంలో మరలా ఆ రెవెన్యూ అధికారులకు భూమిశాశ్వత హక్కులు కల్పించే అధికారాన్ని కట్టబెట్టడం ఎంతవరకూ సమర్థనీయం. ఈచట్టం వలన భూ యజమానులకు హక్కుల విషయంలో ఎన్నో ప్రయోజనాలు లభిస్తాయి. అవి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతూ ఉన్నప్పటికీ వాటి లక్ష్యం మాత్రం వేరొకటి ఉంది. అదేమిటంటే న్యాయస్థానాలను ప్రభుత్వాలు ఏవిధంగానూ ప్రభావితం చేయలేవు. అదే అధికారులను అయితే తమ ఒత్తిళ్లద్వారా సామాన్యులకు అన్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టవచ్చు. అందుకే న్యాయపరిధి నుండి తొలగించి అధికారులకుహక్కులు కట్టబెట్టే యత్నం ఈచట్టం ద్వారా ప్రభుత్వాలు చేస్తున్నాయి. అసలు న్యాయ శాస్త్రంపై అవగాహన లేని అధికారులు భూ వివాదాలను పరిష్కరించే హక్కులు ఎలా నిర్ణయిస్తారు అనే దానికి వివరణలేదు. ఈ హక్కు చట్టం కోసం కొత్తగా ఏర్పాటుచేసే టైట్లింగ్ ఆథారిటీ వ్యవస్థ కోసంచేసే ఖర్చును విస్తృత పరిధిలో న్యాయస్థానాలు ఏర్పాటు చేయడంపై పెడితే సివిల్ క్రిమినల్ కేసులు సత్వరమే పరిష్కరించబడటానికి అవకాశం ఏర్పడుతుంది. రాజకీయ జోక్యాన్ని నివారించే అవకాశం కలుగుతుంది. ●

# నెమ్మదించిన ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు!

కోలాహలం రామ్‌కిశోర్


బిజెపి ప్రభుత్వం కేంద్రంలో 2014న అధికారంలోకి వచ్చింది. ఆనాటి నుంచి ఇప్పటివరకు దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థల పెట్టుబడులను ఉపసంహరించే విషయంపై తన దృష్టి నిలిపింది. దానికి అనుగుణంగా ఇప్పటివరకు ఈ అమ్మకాల ద్వారా సాధించిన నికర విలువ సుమారు రూ. 4,30,336 కోట్లుగా ఉంది. వాస్తవానికి ఈ పదేళ్లకాలంలో ప్రభుత్వరంగ కంపెనీలో వాటాలను విక్రయించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం సేకరించాలి అనుకున్న మొత్తం రూ. 9,42,925 కోట్లు. అయితే ఈ విషయంలో ఉద్యోగ, కార్మిక సంఘాల నుంచి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమైంది. దానితో ప్రభుత్వానికి ఆశించిన స్థాయిలో కొనుగోళ్లదారుల నుండి ఆశించిన ప్రతిస్పందన దొరకలేదు. దీనితోపాటు స్టాక్ మార్కెట్‌లో ఒడిదుడుకులు ఇతరత్రా తలెత్తిన పరిస్థితులు కూడా అనుకూలించకపోవడంతో దాదాపు సగం లక్ష్యాల సాధనకే కేంద్ర ప్రభుత్వం పరిమితం కావలసి వచ్చింది. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణే ధ్యేయంగా ముందుకు అడుగులు వేసిన కేంద్ర ప్రభుత్వం ఎయిర్ ఇండియా, నీలాచల్ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఎన్.ఐ.ఎన్.ఎల్) కంపెనీలతోపాటు ఇతర కంపెనీలను అమ్మివేసి, ప్రభుత్వం తన పంతాన్ని నెరవేర్చుకుంది. అయితే ప్రభుత్వ ఆధీనంలో నష్టాల ఊబిలో కూరుకుపోయిన ఎయిర్‌ఇండియా, నీలాంచల్ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ కంపెనీలను టాటా గ్రూప్ చేజిక్కించుకొన్న కొద్ది కాలంలోనే, అవి ఇప్పుడు నిలకడగా రాణిస్తూ లాభాల బాటపడుతూ ఉండడం ఆశ్చర్యం కలుగుతుంది. అంటే ప్రభుత్వరంగంలో మేనేజ్‌మెంట్ ఈ విషయంలో సమర్థవంతంగా పనిచేయక విఫలం కావడాన్ని మనం గమనించాలి. గత సంవత్సరం జులై నెలలో రూ.12,100 కోట్లకు ఎన్.ఐ.ఎన్.ఎల్‌ను టాటా స్టీల్ లాంట్ ప్రొడక్ట్స్ కొనుగోలు చేసింది. అయితే ఏప్రిల్, సెప్టెంబర్‌లలో ఆ సంస్థ రూ. 3000 కోట్ల రెవెన్యూను సాధించడం విశేషం. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో శిథిలమై, తుప్పు పట్టిపోయిన యంత్రాలతో కళావిహీనంగా మారిన ఎన్ఐఎన్ఎల్ ప్లాంటును కేవలం 90రోజుల్లోనే పునరుద్ధరించడం చెప్పుకోదగ్గ విశేషం. వర్తక, వ్యాపార కంపెనీలపై ప్రైవేట్ రంగానికి ఉన్న శ్రద్ధాసక్తులు ప్రభుత్వరంగ సంస్థలో అధిక వేతనాలను పొందుతూ కూడా మేనేజ్‌మెంట్‌కు, అక్కడ పనిచేసే సిబ్బందికి లేకపోవడం శోచనీయం. రాష్ట్రీయ ఇస్పాత్ నిగంలిమిటెడ్ లేదా వైజాగ్‌స్టీల్, ఐడిబిఐ అమ్మకాలు కేంద్ర ప్రభుత్వానికి సాధ్యపడట్లేదు. ఆశించినస్థాయిలో ఆదరణలేకున్నా ఎయిర్ ఇండియాను ఎలాగోలాగా అమ్మి చేతులు దులుపుకున్న కేంద్ర ప్రభుత్వం వైజాగ్ స్టీల్ విక్రయం విషయంలో మాత్రం పప్పులుడకలేదు. ఇక్కడ కార్మికుల నుంచి భారీస్థాయిలో నిరసనలు, ధర్నాలు వెల్లువెత్తాయి. వామపక్షాలు, సామాన్య ప్రజల మద్దతుతో ఆందోళనలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఎన్నికలు దగ్గరపడుతూ ఉండడంతో ఈ ఆర్థిక సంవత్సరం ఈ సంస్థల జోలికి కేంద్ర ప్రభుత్వం వెళ్లకపోవచ్చు. అలాగే ఐడిబిఐ బ్యాంక్ సేల్ విషయంలోనూ, చివరకు ప్రభుత్వరంగసంస్థ ఎల్ఐసి సాయంతీసుకోవాల్సి వచ్చింది. ఈ బ్యాంకు ప్రైవేటీకరణకు ప్రభుత్వ నిబంధనలు, రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా అనుమతులు కూడా అడ్డంకిగా ఉంటున్నాయి. అందువల్ల ఇప్పడికిప్పుడే ఐడిబిఐ బ్యాంక్ ప్రైవేటీకరణ ప్రసక్తి కూడా ఉండకపోవచ్చు. అలాగే ముందుకు కదలని బిపిసిఎల్, ఎస్.సి.ఐ, ఎన్ఎండీసీ స్టీల్ లిమిటెడ్ వంటి భారీ పెట్టుబడుల ఉపసంహారణలు ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఎస్ఎస్‌సిఐ, ఎన్‌డిసి స్టీల్ లిమిటెడ్, బిఈఎంఎల్, అలాగే హెచ్.ఎల్.ఎల్.లైఫ్ కేర్, ఐడిబిఐ, బ్యాంకుల వ్యూహాత్మక వాటావిక్రయాల లక్ష్యాలు కూడా ఉండకపోవచ్చు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యం రూ.51,000 కోట్లు కాగా, ఇప్పటిదాకా సమకూరింది రూ. 10,049 కోట్లు మాత్రమే. గడిచిన పదేళ్లలో సమీకరిం చిన రూపాయలు రూ.4.30లక్షలకోట్లలో మైనార్టీ స్టేక్ సేల్స్ తో 3.15లక్షల కోట్లు కాగా ఆర్థిక వ్యవహారాలపై కేబినెట్ కమిటీ ఆమోదంఉన్నా ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ, పెట్టుబడి శాఖ నుండి గ్రీన్‌సిగ్నల్ రాకపోవడంతో నిధుల సమీకరణ నెమ్మదించింది. వచ్చే యేడాది జరిగే లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తర్వాతే మళ్లీ ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ విషయం ఊపందుకొనే సూచనలు కనిపిస్తున్నాయి. ●

# వృద్ధులపై పెరుగుతున్న వేధింపులు!



మేకిరి దామోదర్

మనుషుల మధ్య బంధం లేకపోతే ఈ సమాజమే లేదు. అలాగే అణువుల మధ్య బంధం లేకపోతే వస్తువుకు రూపంలేదు. మానవ సంబంధాల్లో ముఖ్యమైనవి సామాజిక, మానసిక బంధాలు. అవి పరస్పర సహకారం, మానవత్వంతో నిండుకున్నప్పుడు సర్వజనులకు సౌభాగ్యం. అదే లోక కళ్యాణంగా మారుతుంది. వ్యక్తుల మధ్య సంబంధాలు ఎంత బలంగా ఉంటే సమాజంఅంత దృఢంగా ఉంటుంది. సమాజ సంక్షేమానికి, అభివృద్ధికి, మానవీయతకు సత్సంబంధాలు పునాదులు అవుతాయి. అవి కొరవడినప్పుడే బంధాలు బలహీనపడతాయి. దానితో స్వార్థం పెచ్చరిల్లి అమానుష, అమానవీయ ఘటనలతో సమాజంలో సామాజిక స్పృహ కొరవడుతుంది. ఇది వ్యక్తుల మధ్య, కుటుంబాల మధ్య, రాష్ట్రాల మధ్య, దేశాల మధ్య కావొచ్చు. కలిస్తేనే ప్రగతి పరిణతి, లేదంటే? అగాధాలు పెరిగిపోయి విడిపోయి, పడిపోతాయి. మనిషి పేగు బంధాలతో పుట్టి, ఆ తర్వాత వివాహ బంధం, మైత్రి తదితర సంబంధాలతో జీవితం కొనసాగుతుంది. ఈ బంధాలు కలుస్తుంటాయి, విడిపోతుంటాయి. ఇంకొన్ని రుణానుబంధాలు రుణం తీరగానే ముగిసిపోతాయి. మళ్లీ కొత్తవి సంతరించుకుంటాయి. ఇదే జీవిత సత్యం. ఏ బంధమైనా 'మనం, మనది' అనే భావన ఉన్నంతవరకు సాఫీగా జీవితం సాగుతుంది. అలా కాకుండా 'నేను -నాది' అనే అహంభావం పెరిగితే బంధాలు విచ్ఛిన్నం అవుతున్నాయి. ఇది నేటి సమాజానికి, భావితరాలకు క్షేమంకాదు. నేటి ఉరుకులు, పరుగుల జీవితంలో సంపాదనపై ఉన్న మక్కువ దానిని సంపాదించిన వృద్ధులపై లేకపోవడం శోచనీయం. యుక్త వయసులో శక్తియుక్తులను, సుఖసంతోషాల్ని త్యాగంచేసి, జీవితమంతా బంధాల కోసం ధారపోసి ఆలసి వయసు పెరిగిపోవడంతో అనారోగ్య సమస్యలు, ఆస్తులు కూడగట్టినా ఆలనా, పాలనా చూసుకునేవారు లేని ఒంటరి జీవితం. ఇవే నేరగాళ్లకు అవకాశంగా మారుతున్నాయి.



ఒంటరిగా ఉండే వృద్ధులపై దాడులు, వేధింపులు ఓవైపు. మరోవైపు ఆర్థిక నేరాలు పెరుగుతున్నాయి. అనారోగ్యం, ఇతర రుగ్మతలతో బాధపడడం చూసి దగ్గరవుతున్న మోసగాళ్లు ఈ రూ.కోట్ల విలువైన ఆస్తులు, స్థలాలు కొట్టేస్తున్నారు. సంతకాలు ఫోర్జరీ చేసి ఆస్తిమార్పిడి చేయించుకుంటున్నారు. కొన్నేళ్లుగా రాష్ట్రంలో ఈ తరహా నేరాలు వరుసగా పెరుగుతున్నాయి. నిందితుల్లో ఎక్కువమంది సొంత కుటుంబ సభ్యులు, సమీప బంధువులు సన్నిహితులుగా మెలిగే వారే ఉండటం గమనార్హం. ఆస్తికోసం తల్లిదండ్రులనే స్పృహ లేకుండా కన్న వాళ్లే వేధింపులు, దాష్టీకాలు, హత్యలకు దిగుతున్న సందర్భాలు కొన్నైతే, ఏం చేసినా ఎదురు తిరగలేరన్న ధీమాతో ఆస్తులు కాజేయాలని కొందరు ప్రబుద్ధులు ఈ తరహా మోసాలకు తెగిస్తున్నారు. ఇంకొందరు దర్జాగా స్థలాలు, ఇళ్లు ఆక్రమిస్తున్నారని పోలీసుల పర్యవేక్షణలో తేలింది. జాతీయ నేర గణాంకాల సంస్థ 2022 ప్రకారం గత యేడాది తెలంగాణలో 60ఏళ్లు దాటిన వృద్ధులు బాధితులుగా 2,181 నేరాలు నమోదయ్యాయి. ఈ మొత్తం 1,001 కేసులు ఫోర్జరీ, నమ్మకద్రోహం, మోసం బలవంతంగా ఆస్తులు స్వాధీనం చేసుకోవడం వంటి ఘటనలే ఉన్నాయి. అంటే దాదాపు 45.8శాతం ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన నేరాలే అని తెలుస్తుంది. బలవంతంగా ఆస్తుల స్వాధీనం, ఫోర్జరీ మోసాల్లో దేశంలోనే తెలంగాణ తొలిస్థానంలో నిలుస్తుంది. 941 నేరాలతో మహారాష్ట్ర రెండవ స్థానంలో ఉంది. మరే ఇతరరాష్ట్రాల్లో ఈ స్థాయిలో నమోదు కావడం లేదు. మొత్తంగా 60యేళ్లు దాటిన వృద్ధులపై జరిగే నేరాల్లో దేశంలోనే తెలంగాణ నాలుగోస్థానంలో ఉంది. మధ్యప్రదేశ్ 6,187, మహారాష్ట్ర 5059, తమిళనాడు 2376 వరుసగా తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. గత మూడేళ్లలో గణాంకాలను పరిశీలించగా రాష్ట్రంలో యేటా 10నుంచి 20శాతం చొప్పున నేరాలు పెరగడం ఆందోళన కలిగిస్తుంది. వృద్ధులపై జరిగే నేరాల్లో మెజార్టీ కేసుల్లో బాధితులు ఫిర్యాదు చేసేందుకు వెనకాడుతున్నారని పోలీసులు చెప్తున్నారు. ప్రస్తుతం నమోదయ్యే నేరాలు సగానికికంటే తక్కువేనని బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే ఈసంఖ్య మరింత పెరుగుతుందని అంటున్నారు. గత యేడాది వృద్ధులపై జరిగిన 389 నేరాల్లో ఒక్క ఆధారం లభించలేదు. 253 కేసులు తప్పని తేలడం, సరైన సౌకర్యాలు లేక వీగిపోయాయి. సమాజంలో విలువలు, నైతిక ప్రవర్తన మృగ్యమవుతుంది. ఆధునిక టెక్నాలజీ మనుషుల్లో బంధాలను, మానవత్వాన్ని పెంపొందించలేవు. మహనీయులుగా కాకపోయినా కనీసం మనుషుల్లాగా బతకండి. వృద్ధులు అనుభవాల ఆస్తి. ●

# కొబ్బరికి గిట్టుబాటు ధరలు



## బీహార్‌లో గంగానదిపై కొత్త వంతెన

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** కేంద్రప్రభుత్వం ముడి కొబ్బరి కొనుగోలుధరలను 2024 సీజన్‌కు గాను క్వింటాలుకు 300 రూపాయలు పెంచింది. ప్రధాని మోడీ అద్యక్షతన ఉన్న ఆర్థికవ్యవహారాల కేబినెట్ కమిటీ ఈమేరకు ఆమోదంతెలిపింది. అలాగే మిల్లింగ్ జరిగే కొబ్బరికి క్వింటాలుకు 250 రూపాయలు పెంచేందుకు నిర్ణయించింది. ఇకపై సగటుధర క్వింటాలుకు 11,160 రూపాయలుగాను, మిల్లింగ్ జరిగే కొబ్బరికి 2024 సీజన్‌లో క్వింటాలుకు 12వేల రూపాయలుగాను నిర్ణయించింది. కేంద్రప్రభుత్వం బడ్జెట్‌లోనే అన్ని పంటలకు ఉత్పత్తి వ్యయానికి 1.5 రెట్లు కనీస మద్దతు ధరలు ఉండాలని ఆవిధంగానే ప్రణాళికలు అమలుచేస్తామని ప్రకటించింది. గడచిన పదేళ్లలో ప్రభుత్వం మిల్లింగ్ కొబ్బరికి, కొబ్బరి గుండ్లకు క్వింటాలుకు 5250గాను, 5,500 రూపాయలుగాను అమలు చేసింది. 2014-15 నాటి ధరలను సమీక్షించి 2024-25 సంవత్సరానికి 12 వేల రూపాయలుగా నిర్ణయించింది. ఒక్కసారిగా ముడికొబ్బరికి 113శాతం, మిల్లింగ్ కొబ్బరికి 118శాతం చొప్పున కేంద్రం కనీస మద్దతుధరలను పెంచింది. నూనె తయారీకి వినియోగించే కొబ్బరిని డ్రైఫ్రూట్‌గా పరిగణిస్తారు. అంతేకాకుండా ఆధ్యాత్మికప్రయోజనాలకు కూడా వినియోగిస్తారు. అలాగే మిల్లింగ్ కోప్రానుమాత్రం కేవలం నూనె తయారీకి మాత్రమే వినియోగిస్తారు. 2023సీజన్‌లో కేంద్ర ప్రభుత్వం 1.33 లక్షల మెట్రిక్‌టన్నుల కోప్రాను 1493 కోట్లతో కొనుగోలుచేసింది. అంతకుముందు సీజన్ కంటే 227శాతం ఎక్కువ కొనుగోళ్లు జరి పింది. అలాగే బీహార్‌లో గంగానదిపై 4.56 కిలోమీటర్ల పొడవైన వంతెన నిర్మాణానికి కూడా ఆమోదం తెలిపింది. వంతెన నిర్మాణ పనులు 42 నెలల్లోనే పూర్తిచేయాలని నిర్ణయించింది. దిఘానుంచి సోనేపూర్‌లమధ్యలో ఈవంతెనను నిర్మిస్తారు. ఈ వంతెన నిర్మాణ వ్యయం 3064.45కోట్లుగా ఉంటుంది.

వీటిలో సివిల్‌పనులకే 2233.81 కోట్లుగా ఉంటుందని కేబినెట్‌లో వెల్లడించారు. అలాగే ఖోవై హరినా జాతీయ రహదారిని కూడా విస్తరించేందుకు ఆమోదం తెలిపింది. త్రిపురలోని 135 కిలోమీటర్ల నిడివికలిగిన రోడ్డు నిర్మాణానికి 2486.78 కోట్లరూపాయలు వ్యయం అవుతుంది. ఈ మొత్తంలో 1511.70 కోట్ల రుణం ఉంది. రుణ సాయం జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ జైకా అందిస్తోంది. అఫీషియల్ డెవలప్‌మెంట్ అసిస్టెన్స్ వనరుల కింద ఈ మొత్తం అందిస్తున్నట్లు కేబినెట్‌లో చర్చించారు. ఈప్రాజెక్టు నిర్మాణానికి రెండేళ్లు పడుతుందని, ఈహైవేల నిర్వహణ ఐదేళ్లు అవసరమైతే పదేళ్లపాటు ప్రభుత్వమే నిర్వహిస్తుందని కూడా నిర్ణయించారు.

## అమ్మోనియా గ్యాస్ లీక్.. 12 మందికి అస్వస్థత

**చెన్నై, డిసెంబరు 27:** తమిళనాడులోని కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ఈ పరిశ్రమ పైపులైన్ నుంచి అమ్మోనియా గ్యాస్ లీక్ అయింది. ఈ ప్రమాదంలో 12 మంది ఆసుపత్రి పాలైనట్లు పోలీసులు తెలిపారు. అమ్మోనియా అన్‌లోడ్ చేస్తున్న సబ్-సి పైప్‌లైన్‌లో లీకులు ఏర్పడినట్లు తెలిసింది. ఎన్నూర్‌లో ఉన్న కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఒక ప్రైవేట్ కంపెనీ. ఎరువులు తయారు చేస్తుంది. ఇందుకు అమ్మోనియాను ముడిసరుకుగా ఉపయోగిస్తారు. అయితే మంగళవారం అర్ధరాత్రి సమయంలో పరిశ్రమ పైప్‌లైన్ నుంచి అమ్మోనియా గ్యాస్ లీక్ అయింది. రాత్రి 12:45 సమయంలో పోలీసులకు సమాచారం అందింది. పైప్‌లైన్ ప్రీ-కూలింగ్ ఆపరేషన్ సమయంలో ఈ ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. గ్యాస్ లీకేజీ వల్ల స్థానిక పెరియకుప్పం, చిన్నకుప్పం వంటి గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారను. ఘాటైన వాసన రావడంతో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడిందని తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే అప్రమత్తమైన ఆరోగ్య శాఖా అధికారులు, ఆయా గ్రామాల్లో అంబులెన్స్‌లు, ఇతర ట్రాన్స్‌పోర్టు సదుపాయాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 12 మంది ఆసుపత్రిలో చేరినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వెల్లడించారు. గ్యాస్ లీకేజీతో స్థానిక గ్రామాల ప్రజలను పునరావాస ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు.

సముద్ర తీరానికి సమీపంలో అమ్మోనియా అన్‌లోడ్ చేస్తున్న సబ్-సీ పైప్‌లైన్‌లో మంగళవారం రాత్రి 11:30 గంటలకు లీకు ఏర్పడినట్లు కోరమండల్ సంస్థ తెలిపింది. వెంటనే అమ్మోనియా సరఫరాను తక్కువ చేసి పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకువచ్చామని పేర్కొంది. ఘటనపై సంబంధిత అధికారులకు సమాచారం అందించామని వెల్లడించింది.

## భారత్-బంగ్లా సరిహద్దుల్లో తేనెటీగల కాపలా



### పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన బిఎస్ఎఫ్!

**న్యూఢిల్లీ,డిసెంబర్ 27:** భారత్ -బంగ్లాదేశ్ సరిహద్దుల నుంచి మనదేశంలోకి అక్రమ చొరబాట్లు రోజురోజుకు ఎక్కువవుతున్నాయి. ఈ నేపథ్యంలో చొరబాట్లు కట్టడి చేసేందుకు బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. తేనెటీగల సాయంతో చొరబాట్లను అడ్డుకునేందుకు సన్నాహాలు చేస్తున్నది. పైలట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిన బీఎస్ఎఫ్ ప్రయోగం విజయవంతమైతే పెద్ద ఎత్తున తేనెటీగల పెంపకాన్ని చేపట్టేందుకు సిద్ధమైంది. అక్రమంగా దేశంలోకి వస్తున్నవారిని సరిహద్దు భద్రతా బలగాలు నిలువరిస్తున్నప్పటికీ వారి కన్నుగప్పి ఏదో చోటునుంచి చొరబడుతూనే ఉన్నారు. అందుకే ఈ ప్లాన్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం చొరవతో ఇప్పటికే తేనెటీగల పెంపకాన్ని ప్రారంభించింది. పైలట్ ప్రాజెక్ట్‌లో భాగంగా బిఎస్ఎఫ్ భారత్-బంగ్లాదేశ్ మధ్య 4.96 కిలోమీటర్ల పొడవున ముళ్లకంచెను ఏర్పాటు చేసింది. ఈ ముళ్లకంచె వెంబడి బాక్సులను ఏర్పాటు చేసి వాటిలో తేనెటీగలను పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నది. అందుకోసం తేనెటీగలకు అవసరమైన మకరందం ఇచ్చే కొన్ని రకాల పూల మొక్కలను ఆ ముళ్లకంచెలో పెంచుతున్నారు. వాటికోసం సహజ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. కాగా భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు వెంట ముళ్లకంచె మీద ఏర్పాటు చేసే ఈ బాక్సుల నిర్వహణ బాధ్యతను స్థానిక గ్రామాల ప్రజలకు అప్పగించనున్నట్లు బీఎస్ఎఫ్ అధికారులు తెలిపారు. ఆయా బాక్సులలో తేనెటీగల నిలువచేసే తేనెను సేకరించుకునే అవకాశాన్ని కూడా వారికే కల్పించనున్నామని చెప్పారు. ఈ వినూత్న పద్ధతిని అమలు చేయడానికి పెద్దగా ఖర్చు ఉండదని, పైగా తేనే సేకరణ ద్వారా సరిహద్దు గ్రామాల ప్రజలకు ఆదాయం వస్తుందని అంటున్నారు. సరిహద్దులోని ముళ్లకంచె వెంట తేనెటీగలను పెంచే బాక్సులను ఉంచడం వల్ల చొరబాటుదారులు ముళ్లకంచెను తాకగానే అది ఊగుతుందని, దాంతో బాక్సుల్లోని తేనెటీగలు బయటికి వచ్చి చొరబాటుదారుని తరిమివేస్తాయని బీఎస్ఎఫ్ అధికారులు అంచనా వేస్తున్నారు.

## సహకార వ్యవస్థను గ్రామీణ భారత్‌కు చేరువ చేసే లక్ష్యం

### పాడిపరిశ్రమ, చక్కెర ఉత్పత్తిరంగాలకు విస్తరణ: ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** గ్రామీణుల జీవితాల్లో సహకార వ్యవస్థలను కీలక భాగస్వాములను చేసే లక్ష్యంతోనే ఈవ్యవస్థను పటిష్టంచేస్తున్నట్లు ప్రధాని మోడీ పేర్కొన్నారు. వ్యవసాయం, మత్స్యరంగాల్లో సహకార వ్యవస్థను మరింత పటిష్టంచేస్తామని తెలిపారు. ఇతరత్రా కూడా డైయిరీ, చక్కెర ఉత్పత్తి రంగాలకుకూడా సహకార వ్యవస్థను విస్తరించనున్నట్లు తెలిపారు. వికసిత్‌భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా కొందరు లబ్దిదారులతో మోడీ ముచ్చటించారు. గడచిన పదేళ్లలో తమ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలవల్ల కోట్లాదిమంది లబ్దిపొందారని అన్నారు. లబ్దిదారులతో ముచ్చటించిన సమయంలో వారిలో నెలకొన్న ధైర్యం, ఆత్మ విశ్వాసం తనకు ఎంతో సంతృప్తినిచ్చాయని అన్నారు. కోటిమందికిపైగా ఆయుష్మాన్ కార్డులు పొందారని, 1.25 కోట్లమందికి వైద్యపరీక్షలు జరిగాయని, 70 లక్షలమంది టిబి బాధితులకు చికిత్సలు అందించినట్లుతెలిపారు. తమ ప్రభుత్వం వచ్చే ముందువరకూ కూడా లబ్దిదారులు ఆఫీసులు చుట్టూ ప్రదక్షిణలుచేసేవారని తమ ప్రభుత్వం వచ్చినతర్వాత పారదర్శకంగా కార్యాచరణ అమలుచేయడంతో లబ్దిదారుల్లో ఎంతో సంతృప్తి వ్యక్తం అవుతున్నదని అన్నారు. పదేళ్ల తమ ప్రభుత్వంలో పదికోట్లమంది మహిళలు స్వయం సహాయక బృందాల్లో, చేరారని, 7.5 లక్షలకోట్ల వరకూ బ్యాంకుల ద్వారా వీరికి సాయం అందించామనిచెప్పారు. తమహయాంలోనే రెండుకోట్ల మంది మహిళలు లక్షాదికారులు కావాలన్న లక్ష్యంతో పథకాలు అమలుచేసామన్నారు. అంతేకాకుండా రైతులకు ప్రయోజనంకోసం లక్షలాదిగా గిడ్డంగుల వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో సహకార వ్యవస్థను బలోపేతంచేస్తే వ్యవసాయ రంగానికి మరింత మేలుజరుగుతుందని, తద్వారా సన్నచిన్నకారు రైతులకు ఎంతోమేలుచేసినట్లవుతుందని పేర్కొన్నారు.



## కన్నడ భాష అమలుపై చెలరేగిన ఉద్రిక్తతలు

### కన్నడరక్షణ వేదిక ఆధ్వర్యంలో నిరసనలు

### ఇతర భాషల సైన్‌బోర్డులు పీకేస్తున్న కెఆర్‌వి సేన

**బెంగళూరు, డిసెంబరు 27:** బెంగళూరు మహానగరంలో ఉన్న షాపులు ఇతర వ్యాపార సంస్థలన్నీ కూడా 60శాతం కన్నడభాషను వినియోగించాల్సిందేనన్న నగరపాలిక ఉత్తర్వులు అమలు కార్యాచరణ ఉద్రిక్తంగా మారుతోంది. కన్నడ మాతృభాషగా కొనసాగాలని, విధిగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారుకూడా కన్నడభాష నేర్చుకోవాల్సిందేనని, అలాగే వ్యాపార, విద్యా, ఇతర సంస్థలన్నీకూడా కన్నడభాషలోనే నేమ్‌ప్లేట్లు ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. కార్యాచరణ అమలుకోసం కన్నడ భాషా అభిమానులు, భాష అమలు సంఘాలప్రతినిధులు నగరంలోని ఆంగ్లం, హిందీల్లో ఉన్న నేమ్‌ప్లేట్లను తొలగించి ఉద్రిక్తతలను రెచ్చగొట్టారు. భాషా సంఘాలు కర్ణాక రక్షణ వేదికే ఆధ్వర్యంలో భారీ నిరసనలు చేపట్టింది. రాష్ట్ర రాజధాని బెంగళూరు, కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం, ఎంజి రోడ్, బ్రిగేడ్‌రోడ్డు, లావెల్ల రోడ్, సెయింట్ మార్క్స రోడ్డులలో ఉన్న షాపులన్నింటిపైనా ఉన్న ఇతర భాషా బోర్డులను తొలగించారు. ఇంగ్లీషులో ఉన్న బోర్డులను ధ్వంసం చేసారు. ఇలాంటి బోర్డులు కన్నడ భాషకు ఉన్న ప్రాధాన్యతను తగ్గిస్తున్నాయని ఆరోపించారు. వేదిక కన్వీనర్ టిఎ నారాయణ గౌడను పోలీసులు అధుపులోకి తీసుకుని కొంతమేర ఉద్రిక్తతలను తగ్గించారు. నిబంధనలప్రకారం 60 శాతం సైన్‌బోర్డులన్నింటాకన్నడభాషలోనే ఉండాలి. గడువు ఫిబ్రవరి 8వరకూ ఉంది. నిబంధనలు ఉల్లంఘిస్తే నోటీసులు జారీచేయడం, అయినా అతిక్రమిస్తే జరిమానాలు లేదంటే లైసెన్సులనే రద్దుచేయడం జరుగుతుందని బెంగళూరు నగర పాలిక ఛీఫ్ కమిషనర్ ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. కన్నడ అక్షరాలను చిన్నవిగా చూపించినా, లేదా కన్నడ సైన్‌బోర్డులు లేకపోయినా ఎవ్వరినీ వదిలిపెట్టేదిలేదని కెఆర్‌వి సేన హెచ్చరించడంతో పోలీసులు రంగంలోకి దిగారు. మహిళలు, పురుషులు సంయుక్తంగా రోడ్లపైకి వచ్చి ఇంగ్లీషులో ఉన్న సైన్‌బోర్డులను పీకిపారేయడం కనిపించింది. సెలూన్లపై ఉన్న ఇంగ్లీషు బోర్డులను ఛిద్రంచేస్తూ కెఆర్‌వి కార్యకర్తలు ధ్వంసంచేస్తున్న విడియోలు వైరల్ అయ్యాయి. దీనితో పోలీసులు రంగప్రవేశంచేసి ఎక్కడికక్కడ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు.

బిబిఎంపి ఛీఫ్ తుషార్ గిరినాథ్ మాట్లాడుతూ నగరపాలక సంస్థపరిధిలో ఉన్న వాణిజ్యసంస్థలు వచ్చే ఫిబ్రవరి 28వ తేదీలోపు తమ ఉత్తర్వులు అమలుచేయాలని విఫలం అయితే చట్టప్రకారం చర్యలుంటాయని, అవసరమయితే లైసెన్సులు రద్దవుతాయన్నారు.

## తైవాన్.. చైనాలో భాగంకాక తప్పదు: జిన్‌పింగ్



**బీజింగ్,డిసెంబరు 27:** తైవాన్ ద్వీపం తమ దేశంలోని అంతర్భాగమేనని తరచూ చైనా వాదిస్తూనే ఉంటుంది. తాజాగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ నుంచి ఇదే తరహా ప్రకటన వచ్చింది. చైనా, తైవాన్ మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. తైవాన్ తమ దేశంలో విలీనం కాక తప్పదని చైనా అధ్యక్షుడు షీజిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. జనవరిలో ఈద్వీపంలో ఎన్నికలు జరుగనున్న తరుణంలో జిన్‌పింగ్ నుంచి ఇటువంటి స్పందన రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. చైనాను పాలించిన మావో 130 జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'మాతృ భూమితో పునరేకీకరణ జరగాలి. అది అనివార్యం. తైవాన్‌ను చైనా నుంచి వేరు కానీయం. తైవాన్ జలసంధి అంతటా శాంతియుత సంబంధాలను ప్రోత్సహించాలి అని జిన్‌పింగ్ ప్రతిజ్ఞ చేశారు. తైవాన్ విషయంలో వైఖరిని ఆయన పునరుద్ఘాటించారు. త్వరలో అక్కడ జరగబోయే ఎన్నికలు, తైవాన్‌పై బలప్రయోగం వంటి అంశాలను ఆయన ప్రస్తావించలేదు. చైనా నుంచి ముప్పు ఎదుర్కొంటున్న తైవాన్ జనవరి 13న దేశంలో ఎన్నికలకు సిద్ధమవుతోంది. 2027లో తైవాన్‌పై దండయాత్రకు చైనా సిద్ధంగా ఉండాలని షీ జిన్‌పింగ్ ఆదేశించినట్లు ఆమెరికా సైనికవర్గాలు చెబుతున్నవేళ ఈ ఎన్నికలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. డెమొక్రాటిక్ ప్రొగ్రెసివ్ పార్టీ నేత లయ్‌చింగ్-టే ఈఎన్నికల్లో విజయం సాధించే అవకాశం ఉన్నట్లు అంచనాలున్నాయి. తైవాన్‌లో ఎన్నికలు తమ అంతర్గత వ్యవహారమని చైనా వాదిస్తోంది. తన విధానాలకు విరుద్ధంగా వ్యవహరించిన ప్రతిసారి తైవాన్ మీద యుద్ధవిమానాలు, నౌకలను పంపి చైనా కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. కొద్దిరోజుల క్రితం తైవాన్ భవిష్యత్తు అభివృద్ధికి బ్లూప్రింట్‌గా చెబుతున్న ఓ ప్లాన్‌ను చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీ సెంట్రల్ కమిటీ విడుదల చేసింది. తైవాన్‌తో సమగ్ర అభివృద్ధికి పూజియాన్‌ను 'ప్రత్యేక జోన్‌'గా మారుస్తానని పేర్కొంది.

## నేటి నుంచి శబరిమల ఆలయం మూసివేత!

**తిరువనంతపురం, డిసెంబరు 27:** ఈ మధ్య కాలంలో శబరిమల అయ్యప్పస్వామి ఆలయం తరచుగా వార్తల్లోకెక్కింది. శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి ఈసారి భక్తులు ఏ స్థాయిలో వెళ్లాలో అందరికీ తెలిసిందే. స్వామివారి దర్శనం చేసుకునేందుకు వచ్చిన భక్తులకు సరైన వసతులు అందించడంలో అధికారులు కూడా ఎన్నో ఇబ్బందులకు గురయ్యారు. డిసంబర్ 27 నుంచి ఈ ఆలయాన్ని మూసివేస్తున్నారు. అయ్యప్ప మాల వేసిన భక్తులు ఇరుముడితో కేరళ బయలురేరుతారు. ఈ ఇరుముడితో అక్కడపూజలు నిర్వహిసారు. అయితే ఈ పూజలు డిసెంబర్ 27తో ముగుస్తాయి. రాత్రి పూజా కార్యక్రమాల అనంతరం అర్ధరాత్రి 11 గంటలకు అయ్యప్ప ఆలయాన్ని మూసివేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. మండల పూజల అనంతరం శబరిమల ఆలయాన్ని మూసివేయడం జరుగుతుంది. ఎందుకంటే ఈ సమయంలో అక్కడ మకరవిళక్కు ఉత్సవం నిర్వహిస్తారు. డిసెంబర్ 30న సాయంత్రం అయిదు గంటలకు ఆలయ తలుపులు తీస్తారు. ఈ జ్యోతి దర్శనం జనవరి 15న సాయంత్రం 636 గంటలకు ఉంటుంది. మండల పూజల అనంతరం మకరజ్యోతి దర్శనం ఉంటుంది. ఈ జ్యోతి దర్శనం కోసం అయ్యప్ప భక్తులు భారీ సంఖ్యలో వస్తారు.


## బెంగళూరులో దేశంలోనే అతి ఎత్తైన వీక్షణ గోపురం




**బెంగళూరు,డిసెంబర్ 27,ప్రభాతవార్త ప్రతినిధి:** దుబాయ్‌లోని బుర్జుఖలీఫా మాదిరిగా బెంగళూరు కబ్బన్‌పార్కులో 10 ఎకరాల్లో 360 మీటర్ల ఎత్తైన స్కై టవర్‌ను నిర్మించేందుకు కర్ణాటక ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది. ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉపముఖ్యమంత్రి డికె. శివకుమార్ పాల్గొన్న పవర్ ప్రజంటేషన్ కార్యక్రమంలో ఈమేరకు ప్రవేట్ సంస్థలు ప్రతిపాదనలు పెట్టాయి. గతంలో యడ్యూరప్ప సర్కారు కాలంలో బెంగళూరులోనే అతి ఎత్తైన నాడదేవత భువనేశ్వరీ దేవి విగ్రహాన్ని ప్రతిష్టించాలని బడ్జెట్‌లో అనౌన్స్ కూడా జరిగింది. ఆతరువాత ఏమైందో కానీ ఇది ఆచరణకు నోచుకోలేదు. తాజాగా బెంగళూరులో దేశంలోనే అతి ఎత్తైన స్కైటవర్‌ను 360మీటర్ల ఎత్తుతో నిర్మించాలని సర్కారుకు ప్రతిపాదనలు వచ్చాయి. బెంగళూరుకు చెందిన బిగ్ బ్యానియన్ గ్రూప్ ఈ టవర్‌ను నిర్మించేందుకు సిఎంకు మనవి చేశాయి. చైనాలోని శాంఘై నగరంలోని శాంఘై టవర్ మాదిరిగా ఇది ఉండాలని సిఎం సలహా ఇచ్చారు. కబ్బన్ పార్కు మరియు యశవంతపుర ఈ రెండు ప్రాంతాల్లో పది ఎకరాల భూమిని కేటాయిస్తే స్కై టవర్‌ను నిర్మిస్తామని వారు చెప్పినట్లు సమాచారం. ఈ ప్రాజెక్టు జారీ అయితే బెంగళూరు నగర ప్రజలు అతిఎత్తైన టవర్ నుంచి నగర అందాలను వీక్షించవచ్చు. ఈ టవర్ దిగువన రెస్టారెంట్లు, షాపింగ్ మాల్స్, రెస్టురూములు, తదితర సౌకర్యాలు ఉంటాయన్నారు. ప్రస్తుతం బుర్జుఖలీఫా 828 మీటర్లు, శాంఘైటవర్ 623మీటర్లు, చైనాలోని శాంజెన్‌లోని పింగ్‌అన్ ఫైనాన్స్ సెంటర్ 599మీటర్లు, చైనా గువాంగ్యు క్యాంటన్ టవర్ 597మీటర్లు, దక్షిణకొరియాలోని లాట్టేవరల్డ్ టవరు555మీటర్లు ఎత్తులో స్కైటవర్లుగా పేరుపొందాయి. కబ్బన్‌పార్కులో ఈ వీక్షణా గోపురం నిర్మాణం అయితే భారతదేశంలో ఇదే అతి ఎత్తైన గోపురంగా రికార్డు కానుంది. తమిళనాడులోని రామేశ్వరం గోపురం 323 మీటర్లు గుజరాత్‌లోని సర్దార్ వల్లభభాయ్ పటేల్ విగ్రహం 182 మీటర్ల ఎత్తులో ఉంది.

## అంతరిక్ష పరిశోధనలో భారత్ ముందంజ

### అగ్రరాజ్యాలను సైతం అధిగమించిన ఇస్రో



జాబిల్లి దక్షిణ ధ్రువంపై దిగుతున్న చంద్రయాన్-3



అంతరిక్షంలో సూర్యుని వైపు దూసుకుపోతూ రాకెట్ నుంచి విడిపోయిన ఆదిత్య ఎల్1

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి/శ్రీహరికోట**

**రివ్యూ-2023**

అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు 2023లో చరిత్ర సృష్టించారు. అగ్రరాజ్యాలకు ధీటుగా పరిశోధనలు, ప్రయోగాలు చేపట్టారు. ఒకే ఏడాది సూర్యచంద్రుల పరిశోధనల కోసం రెండు ఉపగ్రహాలను రూపొందించి మన తెలుగు నేల శ్రీహరికోటనుంచి విజయవంతంగా ప్రయోగించారు. జాబిల్లి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3 దిగిన ఘట్టం ప్రపంచ అంతరిక్ష పరిశోధన చరిత్రలోనే కొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఒకే ఏడాది ఎనిమిది రాకెట్లు షార్ నుంచి ప్రయోగిస్తే అందులో ఐదు విభిన్న రాకెట్లు ఉండటం విశేషం. దేశీయ అవసరాల కోసం సాధారణంగా రూపొందించి ప్రయోగించే ఉపగ్రహాలతో పాటు భవిష్యత్తులో జరిగే మానవ సహిత ప్రయోగానికి ముందస్తు ప్రయోగం ఈ ఏడాదే విజయవంతంగా చేపట్టారు. జాబిల్లిని శోధించడానికి చంద్రయాన్-3, సూర్యుని రహస్యాలను పసిగట్టడానికి ఆదిత్య ఎల్1ను సైతం ఈ ఏడాది అంతరిక్షంలో లక్షల కిలోమీటర్ల దూరాన్ని అధిగమించాయి. వీటిలో చంద్రయాన్-3 ప్రపంచ రికార్డు సాధించగా, ఆదిత్య ఎల్1 మరో వారంరోజుల్లో ఆ దిశగా పయనిస్తోంది. ఇక 2023లో జరిగిన ఇస్రోకు సంబంధించి వివిధ ప్రయోగాలు, పరిశోధనలను అవలోకనం చేసుకుందాం.

**స్మాల్ శాటిలైట్‌తో మొదలుపెట్టి గగన్‌యాన్ శోధన దాకా..**

2023లో శ్రీహరికోట నుంచి మొట్టమొదటి రాకెట్ ప్రయోగం ఫిబ్రవరి 10న చేపట్టారు. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఇది రెండోది. ఎస్ఎస్ఎల్వి డి2 పేరుతో రూపొందించిన ఈ రాకెట్ విజయవంతంగా కక్ష్యకు దూసుకెళ్లింది. అంతకు ముందు ఈ సిరీస్‌లోని మొదటి రాకెట్ గురి తప్పగా, ఈరెండోరాకెట్ విజయవంతమై సిరీస్‌లో తొలి విజయాన్ని నమోదు చేసింది. ఈ ఛోటా భాయ్ రాకెట్ సక్సెస్‌తో ఇస్రో ఘనంగా మొదలుపెట్టింది.

మార్చి 26న ఎల్‌విఎం3-ఎం3 పేరుతో మన బాహుబలి రాకెట్ విజయవంతంగా అంతరిక్ష కక్ష్యకు చేరింది. యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన 36 వన్‌వెబ్ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చి ఇస్రోకు డాలర్ల పంట పండించింది. అంతకు ముందు కూడా ఇదే తరహా రాకెట్‌తో ఇంకో 36 వన్‌వెబ్ కంపెనీ ఉపగ్రహాలను శ్రీహరికోట నుంచి ప్రయోగించి ఉన్నారు.

ఈ ఏడాది ఏప్రిల్ 22న పిఎస్ఎల్వి సి-55 రాకెట్ ద్వారా రెండు సింగపూర్ ఉపగ్రహాలను వారి దేశీయ అవసరాల కోసం ప్రయోగించారు. సూపర్ సక్సెస్ సాధించిన ఈ కమర్షియల్ ప్రయోగంతో ఇస్రో మరోసారి వాణిజ్య లాభాలను ఆర్జించింది. అదే సమయాన వరుసగా మూడు ప్రయోగ విజయాలతో హ్యాట్రిక్ కొట్టింది.

మే 29న జిఎస్ఎల్వి ఎఫ్12 రాకెట్ ద్వారా మన దేశీయ అవసరాల కోసం రూపొందించిన బరువైన నావిక్ ఉపగ్రహాలను విజయవంతంగా అంతరిక్ష కక్ష్యలోకి చేర్చారు. దీని వల్ల దిక్సూచి సేవలు మరింత మెరుగై దేశ ప్రజలకు ఉపయోగపడే అవకాశం దొరికింది.

జూలై 12న భారత శాస్త్రవేత్తల కఠోరశ్రమ చంద్రయాన్-3 ప్రయోగంతో సిద్ధించింది. అమెరికా, రష్యా, చైనాల తర్వాత చంద్రయాన్-3ని విజయవంతంగా చంద్రుని సమీప కక్ష్యకు శాస్త్రవేత్తలు చేర్చగలిగారు. ఎల్‌విఎం3 ఎం4 రాకెట్ ద్వారా మన షార్ నుంచి ప్రయోగించిన చంద్రయాన్-3 16.6 నిమిషాల వ్యవధిలోనే శాస్త్రవేత్తలు నిర్దేశించిన మొదటి సురక్షిత కక్ష్యకు చేరింది. ఆ తర్వాత ఆగస్టు 23న జాబిల్లి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3 క్షేమంగా దిగి భారత జెండాను రెపరెపలాడించింది. ఈ ప్రపంచ రికార్డుతో అగ్ర దేశాలు సైతం భారత్ ఘనవిజయాలకు స్వాగతం చెప్పక తప్పలేదు.

ఇదిలావుంటే జూలై 30న పిఎస్ఎల్వి సి-56 రాకెట్ ద్వారా ఒకేసారి ఏడు సింగపూర్ ఉపగ్రహాలను అలవోకగా అంతరిక్షంలోకి చేర్చారు. దీని ద్వారా మరోసారి భారత్ కమర్షియల్ లాభాలను ఆర్జించింది. దీనితో ఈ ఏడాది వరుసగా 6వ విజయం దక్కించుకొని డబుల్ హ్యాట్రిక్ సాధించింది. సెప్టెంబర్ 2న మన దేశీనికి సంబంధించి మరో చారిత్రక ఉపగ్రహం ఆదిత్య ఎల్1 సూర్య పరిశోధనల కోసం ప్రయోగించారు. షార్ నుంచి పిఎస్ఎల్వి సి57 రాకెట్ ద్వారా ఈ ఆదిత్య ఎల్1 లాగ్రాంజ్1 పాయింట్ వైపు దూసుకెళుతోంది. బహుశా ఇది జనవరి 6వ తేదీ సిద్ధించవచ్చని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. ఇప్పటికే ఆదిత్య ఎల్1 తన ప్రయాణంలో అనేక మైలురాళ్లు దాటింది.

అక్టోబర్ 21న శ్రీహరికోట నుంచి ఒక విభిన్న ప్రయోగం విజయవంతంగా చేపట్టారు. మానవ సహిత గగన్‌యాన్‌కి ముందు ఇది ఒక టెస్టింగ్ ప్రయోగం. టెస్ట్ వెహికల్ డి1పేరుతో దీని ద్వారా క్రూమాడ్యూల్ అనే పరికరాన్ని అంతరిక్షంలో ప్రవేశపెట్టి అక్కడి నుంచి పారాచూట్ల సాయంతో సముద్రంలోకి చేర్చి ఆ తర్వాత ఓడపైకి మళ్లించి మళ్లీ భూమికి తీసుకొచ్చారు. భవిష్యత్తులో గగన్‌యాన్ ప్రయోగంలో విపత్తు చోటుచేసుకుంటే వ్యోమగాములను రక్షించడానికి ఇటువంటి ముందస్తు ప్రయోగాలు చేపడుతున్నారు.

ఇటువంటివి ఎన్నో..ఎన్నెన్నో పరిశోధనలు. సాధారణంగా రాకెట్ ప్రయోగాలంటే ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చి అవసరమైతే వాటిని నియంత్రిస్తూ నిర్ణీత కక్ష్య ద్వారా పరిభ్రమిస్తున్న శాటిలైట్ల నుంచి మనకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందుకోవడం. అయితే 2023లో భూకేంద్రాల నుంచి అంతరిక్షంలోనే ఉపగ్రహాలను లక్షల కిలోమీటర్ల దూరం నడిపించి కక్ష్యకు చేర్చారు. ఇది సామాన్యమైన ప్రక్రియ కాదు. చంద్రయాన్-3 ఇప్పటికే ఆ లక్ష్యాన్ని చేరుకోగా, ఆదిత్య ఎల్1 ఇంకా ఎక్కువ లక్షల కిలోమీటర్లు నడుస్తోంది. ఈ కఠోర పరిశోధనలతో పాటు గగన్‌యాన్ ప్రయోగంలో వ్యోమగాములను పంపించడానికి ఆ ప్రయోగం అన్ని విధాలా క్షేమంగా జరగడానికి అవసరమైన ఎన్నో ప్రయోగాలు, పరిశోధనలు చేపట్టారు. మొత్తం మీద ఈ పరిశోధనలతో ఇస్రోకు భవిష్యత్తులో రీయూజబుల్ రాకెట్ల ప్రయోగానికి కూడా ఈ ఏడాది ఊతమిచ్చింది.

## కాంగ్రెస్ కార్యకర్తలు అనుసంధాన కర్తలుగా వ్యవహరించాలి

### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, డిసెంబర్27,ప్రభాతవార్త:** సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు చివరి లబ్ధిదారుడికి అందించేలా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వ అధికారులకు మధ్య అనుసంధాన కర్తలుగా వ్యవహరించాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ పిలుపునిచ్చారు. బుధవారం గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం మొదలైందని ప్రజలు సంతోషంగా వున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికే ఆరుగ్యారెంటీలలో ఒకటైన మహిళలు బస్సుల్లో ఉచిత ప్రయాణం, పదిలక్షల ఆరోగ్యశ్రీపథకం మొదలైందని నిరంజన్ వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రణాళికలో పొందుపరిచిన ప్రతి హామీని వందరోజుల్లో ప్రారంభించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర మంత్రులు కూడా ఆరు గ్యారెంటీలు క్షేత్రస్థాయిలో అంతిమ లబ్ధిదారులకు అందించేలా అధికారులను కార్యోన్ముఖులు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కూడా ముఖ్యమంత్రి,మంత్రుల మాదిరిగా ప్రజాక్షేత్రంలో వుంటూ వారికి దరఖాస్తులు చేసుకునేందుకు సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. ప్రజలతో వుంటూ కాంగ్రెస్ పాలన ప్రజా పాలన అని బుజువు చేయాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏ ఆకాంక్షలతో ఏర్పడిందో గత పదేళ్లుగా ఆకాంక్షలు నెరవేరలేదని అందుకే కాంగ్రెస్ కార్యకర్త వారికి చేదోడువాదోడుగా వుండాలని కోరారు.

# ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను తెలుసుకోవాలి

### వికసిత్ భారత్ సంకల్పయాత్రను ప్రారంభించిన గవర్నర్ తమిళిసై సౌందర రాజన్


బుధవారం వికసిత్ భారత్ సంకల్పయాత్రను ప్రారంభిస్తున్న గవర్నర్ తమిళి సై సౌందరాజన్

**హైదరాబాద్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలుసుకోవాలని వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అధికారులు కూడా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌంద రాజన్ పేర్కొన్నారు. బుధవారం సికింద్రాబాద్ లాలాపేట్ మున్సిపల్ గ్రౌండ్‌లో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి సమగ్ర సమా చారం అందించే వీడియో వ్యాన్‌ను ముఖ్య అతిథులుగా హాజరైన గవర్నర్ తమిళి సై సౌందరాజన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళి సై మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గృహిణులకు ఇబ్బంది పడకుండా ఉజ్వల యోజన ద్వార వంట గ్యాస్‌ను, ఆయుష్మాన్ భారత్ ద్వార ఉచితంగా వైద్య సదుపాయం కల్పించారని వెల్లడించారు. ఎలాంటి గ్యారెంటీ లేకుండా ముద్రలోన్, ఇన్సూరెన్స్ స్కీమ్‌లను తీసుకొచ్చారని వాటన్నింటిని అర్హులైన వారు దరఖాస్తు చేసుకొని లబ్ధిపొందాలని సూచిం చారు. 2025 సంవత్సరంలోగా టీబీ ముక్త్ భారత్ కోసం ప్రధాని సంకల్పించారని గుర్తు చేశారు. పీఎం ఆవాస్ యోజన, ఆటల్ పెన్షన్ యోజన, ఎంజీఎన్ఆర్ఈజీపీ, వడ్డీలేని రుణాలు, వ్యవ సాయ సంబంధిత పథకాలపై ఆడియో విజువల్ వ్యాన్లు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాయన్నారు. ఈ యాత్ర రాష్ట్రంలో జనవరి 25 వరకు కొనసాగుతుందన్నారు. కేంద్రప్రభుత్వ పథకాలను లబ్దిదారులకు వందశాతం అందిజేయడమే సంకల్ప్ యాత్ర ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ కేంద్ర ప్రభుత్వ సమాచారంతో కూడిన ఐఈసీ మెటీరియల్‌ను ఆవిష్కరించి ఇక్కడ ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ స్టాళ్లను గవర్నర్ తమిళిసై సౌందరాజన్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ మేకల సారంగపాణి, నాయకులు బండ శివారెడ్డి,సుక్క గణేష్ ముది రాజ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రజాప్రభుత్వం తలపెట్టిన సంక్షేమ యజ్ఞంలో భాగస్వాములవ్వండి

### ప్రజాపాలనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు బహిరంగ లేఖ

**హైదరాబాద్, డిసెంబరు 27 ప్రభాతవార్త:** ప్రజాప్రభుత్వం తలపెట్టిన సంక్షేమయజ్ఞంలో అందరూ భాగస్వాములు కావాలని, సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 28 నుంచి ప్రారంభమైతున్న ప్రజాపాలనపై సిఎం ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. ప్రజాపాలనను కోరుకుని,న ప్రజాప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు హృదయపూర్వక దన్యవాదాలు తెలిపారు. మాట ఇచ్చినట్లుగానే ప్రమాణ స్వీకారం రోజునే అభయ హస్తం ఆరు గ్యారెంటీల ఫైలుపై తొలి సంతకాన్ని మన ప్రభుత్వం చేసిందన్నారు. కొలువుదీరిన 48గంటల్లోనే తెలంగాణ ఆడబిడ్డలకు ఆర్‌టిసి బస్సులో ఉచిత ప్రయాణం, అర్హులైన వారందరికి రాజీవ్ ఆరోగ్యశ్రీ 10లక్షల వైద్యసాయం గ్యారెంటీలను అమలు చేసి చరిత్ర సృష్టించిందన్నారు. అదే సంకల్పంతో మిగిలిన గ్యారెంటీలను కూడా నెరవేర్చేందుకు ప్రజా పాలన కార్యక్రమానికి, ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. చివరి వరుసలతో ఉన్న పేదవారికి కూడా సంక్షేమ పథకాలు అందినప్పుడే ఈ రాష్ట్రం దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజాపాలన ఉద్దేశ్యం నిస్సహాయులకు సాయం చేయటమే అన్నారు. స్వయంగా ప్రభుత్వమే ఈ రోజు మీ ఊరికి, మీ ఇంటికి వచ్చిందన్నారు.మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ, ఇండ్లు, చేయూత పథకాల కోసం అర్హులైన ప్రతి ఒక్కరికి నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారని తెలిపారు.

## పేదలకు సంక్షేమ పథకాలు అందొద్దు అనేదా మీ ఆలోచన!

### విపక్షాలపై మాజీ పిసిసి అధ్యక్షుడు వి. హనుమంతరావు విమర్శలు


బుధవారం గాంధీభవన్‌లో మీడియాలో మాట్లాడుతున్న వి.హనుమంతరావు

**హైదరాబాద్, డిసెంబర్ 27,ప్రభాతవార్త:** ప్రభుత్వం ఆరుగ్యారెంటీలతో సంక్షేమకార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు ప్రజాపాలన' కార్యక్రమం గురువారం నుంచి అమలు చేయడానికి సన్నాహాలు చేస్తుంటే ప్రతిపక్షాలు బైకాట్ చేయడం ఏంటి కొత్త పద్ధతి తెస్తున్నారని మాజీ పిసిసి అధ్యక్షుడు వత్తుపుల్ల హనుమంతారవు ధ్వజమెత్తారు. బుధవారం గాంధీ భవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలు అందొద్దు అనేదా? మీ ఆలోచన అని ఆయన ప్రశ్నించారు. ప్రజాపాలన కార్యక్రమానికి మేం పార్టీలకు సంబంధంలేకుండా ప్రతి ఎమ్మె ల్యేను కూడా పిలుస్తున్నాం గతంలో పాలకులు ఏం చేశారనేది మాకు అనవసరం అని ఆయన అన్నారు.వచ్చిన ఎమ్మెల్యే మాట్లాడి మేం మాట్లాడేటప్పుడు వేదిక దిగి నినాదాలు చేయడం ఏంటని ప్రశ్నించారు.ఈనెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమం జరుగుతోంది. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని ప్రజలకు సేవలందించాలని ఆయనపిలుపు నిచ్చారు.

ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విష యంలో కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు దగ్గరుండి పనిచేయాలని సూచించారు.గురువారం కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవంఘనంగా జరపాలని కాంగ్రెస్ క్యాడెర్ పాల్గొనాలని ఆయన కోరారు.

# ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన

### కార్యాలయాల్లోనూ దరఖాస్తులు స్వీకరిస్తారు: జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ



బుధవారం సంగారెడ్డిలోజరిగిన ప్రజా పాలన అవగాహన సభలో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 27, ప్రభాతవార్త:** ప్రజల ఆశయ సాధనకు అనుగుణంగా ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డి ప్రజా పాలన కొనసా గిస్తున్నారని ఉమ్మడి మెదక్ జిల్లా మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో ప్రజా పాలన సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన శాసన సభ్యులు సునితా లక్ష్మారెడ్డి, కొనింటి మాణిక్‌రావు, చింత ప్రభాకర్, డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్మన్లు, అదనపు కలెక్టర్లు, ఎస్‌పిలు, అదనపు ఎస్‌పిలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొండా సురేఖ సభను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసే పథకాలలో లబ్ధిపొందేందుకు ప్రజల నుంచి ప్రజా పాలన గ్రామ సభల్లో ధరఖాస్తులు స్వీకరించి రశీదుల అందించాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన ధరఖాస్తులను గ్రామ స్థాయిలో పరిశీలన చేసి, పథకాల లబ్ధికి ఎందరు అర్హుల్లో గుర్తించాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన ధరఖాస్తులతో ప్రజలకు ఏ మేర అవసరాలు ఉన్నాయో ప్రభుత్వానికి ఓ మేర అంచనాకు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. గ్రామ సభల్లో ధరఖాస్తులు చేసుకోని ప్రజలు మండల పరిషత్, రెవిన్యూ కార్యాలయాల్లో ధరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. 6 గ్యారంటీ పథకాల అములపై ప్రతి 4 నెలలకు ఓ మారు సమీక్షించడం జరుగుతుందన్నారు. గ్రామ సభల్లో ముఖ్యమంత్రి సందేశం ముందుగా వినిపించాకే అధికారులు ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల కొరకు ప్రజల ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని, గత ప్రభుత్వ హయాంలో రైతు బంధు దుర్వినియోగం అయిందని గుర్తు చేశార. సాధారణ సమస్యలపై ధరఖాస్తులను గ్రామ సభలో ఇవ్వవచ్చన్నారు. గ్రామ సభల్లో ప్రోటోకాల్ అమలు చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన కాలుష్య నియంత్రణ మండలి ఉద్యోగులు

**హైదరాబాద్, డిసెంబరు 27 ప్రభాతవార్త:** ప్రభుత్వం ఉద్యోగులతో సౌమ్యంగా స్నేహంగా ఉంటుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం కాలుష్యనియంత్రణ మండలి ఉద్యోగులు మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజలందరికి ఆరు గ్యారెంటీలు అందించి తీరుతాం అన్నారు. మన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు. సమ్మక, సారలమ్మ జాతరలో ప్లాస్టిక్ కాలుష్యం లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు నాలాల్లో చెత్త పడేయకుండా ప్రజలలో చైతన్యం అవసరం అన్నారు. ప్రజలసహాయంతో కాలుష్య నియంత్రణ సాధిస్తాం అన్నారు. అవసరమైన చోట నేను కూడా స్వయంగా పాల్గొంటారన్నారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఉద్యోగుల డైరి మంత్రిసందేశం ఇచ్చారు. ఉద్యోగ సంఘ కార్యనిర్వాహకసభ్యులైన శ్రీవాత్సవం, కృపా నంద్, నరేందర్ గిసా స్వప్నలు మంత్రిని కలిసారు.

## పార్లమెంటు ఎన్నికలకు సిద్ధమవుతున్న బిఎస్‌పి

### 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు కొత్త ఇంచార్జుల నియామకం

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ(బీఎస్‌పీ) అనుకున్న ఫలితాలు సాధించలేకపోవడంతో పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి పెట్టింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో ఉన్న 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ ఇంచార్జులను నియమించారు. ఈ సందర్భంగా త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ క్యాడర్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ బలోపేతం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 17 నియోజకవర్గాలకు కొత్తగా ఇంచార్జులను నియమిస్తున్నట్టు తెలిపారు. కొత్తగా నియమితులైన వారు పార్లమెంట్ ఎన్నికల్లో విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆదిలాబాద్(ఎస్టీ)- సిడం గణపతి, పెద్దపల్లి(ఎస్సీ)- కాదాసి రవీందర్, కరీంనగర్- దాసరి ఉష, నిజామాబాద్- గైని గంగాధర్, మెదక్- లింగంపల్లి యాదగిరి, జహీరాబాద్- జంగం గోపి, మల్కాజ్‌గిరి- గుండెల ధర్మేందర్, సికింద్రాబాద్- పిట్ల బాల్‌రాజ్, హైదరాబాద్- చాట్ల చిరంజీవి, చేవెళ్ల- బర్క కృష్ణ యాదవ్, మహబూబ్ నగర్- బసిరెడ్డి సంతోష్ రెడ్డి, నాగర్ కర్నూల్(ఎస్సీ)- ఎంసీ కేశవరావు, నల్గొండ- బొడిగె మల్లేష్ యాదవ్, భువనగిరి- కొండమడుగు రాజు, వరంగల్(ఎస్సీ)- మంద శ్యామ్, మహబూబాబాద్(ఎస్టీ)- డాక్టర్ వెంకటేష్ చౌహాన్, ఖమ్మం- ఎం పుల్లయ్యలకు పార్లమెంట్ నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు.

## గ్రూప్స్ పరీక్షల గందరగోళంపై ప్రభుత్వం స్పందించాలి

### డీవైఎఫ్‌ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గ్రూప్స్ పరీక్షల నిర్వహణ, పరీక్షల రీషెడ్యూల్ జాబు క్యాలెండర్ అంశాలపై నిరుద్యోగుల్లో నెలకొని ఉన్న గందరగోళాన్ని వెంటనే తొలగించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీఐఎఫ్‌ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. గ్రూప్-1 పోస్టుల భర్తీ ప్రక్రియ లీకేజీ కారణంగా వాయిదా పడి కోర్టు కేసు పెండింగ్‌లో ఉందని, గ్రూప్-1 పరీక్షలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోటా రమేష్, రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్‌లు డిమాండ్ చేశారు. జనవరి 6, 7 తేదిల్లో గ్రూప్-2 పరీక్షల తేదిలను గతంలో ప్రకటించి ఉన్నారని గుర్తు చేశారు. టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మన్‌తోపాటు కొంత మంది సభ్యులు రాజీనామా చేసినందున.. పరీక్షలు ఇప్పటికే ప్రకటించిన తేదీల్లో జరుగుతాయా? లేదా? అనే సందిగ్ధంలో నిరుద్యోగులు ఉన్నారన్నారు. పోటీ పరీక్షల నిర్వహణ విషయంలో గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం తప్పులకు ఆస్కారం లేకుండా నిర్వహించాలని కోరారు.ఉద్యోగాల భర్తీకి స్పష్టమైన జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించినిరుద్యోగులకు న్యాయం చేయాలన్నారు. టీఎస్‌పీఎస్‌సీ ప్రక్షాళన చర్యలు వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కాషాయనగరంలో తిరంగా రెపరెపలు

### ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా కాంగ్రెస్ ఆవిర్భాదినోత్సవానికి ఏర్పాట్లు

### తెలంగాణ నుంచి నాగపూర్‌కు తరలి వెళ్లనున్న లక్ష మంది కార్యకర్తలు

### నాగ్‌పూర్‌కు వెళ్లనున్న సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి, మంత్రులు

### నాగపూర్ సభా కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న మల్లురవి, మహేశ్‌కుమార్ గౌడ్



**హైదరాబాద్, డిసెంబర్ 27,ప్రభాతవార్త:** భారతదేశపు భౌగోళిక నాభి కేంద్రంపై నాగపూర్‌లో కాంగ్రెస్ రాజ్యాంగం ప్రజాస్వామ్య పరిరక్షణ ధ్యేయంగా 138వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకొంటున్నది.2024 జరుగబోతున్న లోక్‌సభ ఎన్నికలకు సమరశంఖరావం పూరించేందు ఈ ఆవిర్భావదినోత్సవం వేదిక కాబోతున్నది. భారత్ జోడో మైదానం అని నామకరణ చేసిన నాగపూర్ ఎదిగోరినాకా "వద్ద బహిరంగసభ గురువారం జరుగబోతున్నది.ఖైహై తయ్యార్ హమ్" మేం సిద్దంగా వున్నాం అని ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పూర్వపు అధ్యక్షురాలు కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకవధేరా, దక్షిణాది ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి,సిద్ధరామయ్యలు కూడా భారీ బహిరంగసభలో రణనినాదం చేయబోతున్నారు. లోక్‌సభ ఎన్నికలకు కేవలం మూడు నెలల ముందు సమయంలో తన ప్రచారం ప్రారంభించుకోవడానికి ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం బిజెపి సైద్ధాంతిక మాతృభూమి నాగపూర్ ఎంచుకోవడం యాధృచికంగా జరిగింది. కాంగ్రెస్ లోక్‌సభ సభ్యులు, రాజ్యసభసభ్యులు దేశం నలుమూలలో ఉన్న శాసనసభ సభ్యులు, శాసన మండలిసభ్యులు, ముఖ్యమంత్రులు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు,కార్యవర్గం జిల్లా కాంగ్రెస్ కార్యవర్గంతో పాటు పదిలక్షలకు పైగా కార్యకర్తలు దేశం నలుమూలనుంచి హాజరు కాబోతున్నారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటం కాంగ్రెస్ చరిత్రలో నాగపూర్‌కు ప్రత్యేక ప్రాముఖ్యత కూడా వుంది.జాతిపిత మహాత్మాగాంధీ డిసెంబర్ 1920లో బ్రిటీష్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నాగపూర్ కేంద్రంగా సహాయ నిరాకరణ కోసం పిలుపు నిచ్చారు.కాంగ్రెస్ కొత్త రాజ్యాంగాన్ని ఏర్పాటుకు మార్గదర్శకాలను ఇక్కడే ఆమోదించినారు. 1959లో నాగపూర్ నుంచి ఇందిరా గాంధీని జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ప్రకటించారు. ఎమర్జెన్సీ కారణంగా 1977లో జరిగిన ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. అయితే అదే సంవత్సరం నాగపూర్ కస్తూరి చంద్ పార్క్‌లో మొదటి బహిరంగసభలో ఏర్పాటుచేసి 1980లో ఆమె తిరిగి అధికారంలోకి వచ్చింది. కాషాయనగరంగా పేరుగాంచిన నాగపూర్ నుంచి కాంగ్రెస్ కార్యకర్తకు మనోధైర్యం ఇచ్చేందుకు కాంగ్రెస్ ఆవిర్భావ వేదిక ఉపయోగపడబోతున్నది. అతిపెద్ద వేదికగా అగుపించే రీతిలో మూడు విడివిడి వేదికలు అంతర్లీనంగా ఈ సభ స్థలిలో ఏర్పాటు చేయడం ఒక ప్రత్యేకత. 100న40ఫీట్లతో వుండే వేదికకు పక్కగానే 80న4ఫీట్ల నిడివితో రెండు వేదికలు వుంటాయి. మొదటి వవేదికపై 240మంది నాయకులు, మరోరెండు వేదికలపై 200 మంది చొప్పున మొత్తం 640 మంది ఆసీనులు కాబోతున్నారు. కాంగ్రెస్ నాయకులు అంతా ఐక్యంగా వున్నారని కార్యకర్తకు, ఓటరుకు సంకేతాలు పంపేందుకు ఈ వేదిక ఉపయోగపడనున్నది.

**కాంగ్రెస్ పురుడు పోసుకున్నది ముంబాయిలో....** 1885 డిసెంబర్ 28న గోకుల్‌దాస్ తేజ్‌పాల్ సంస్కృత కళాశాలలో 72 మంది సాంఘిక సంస్కరలు, జర్నలిస్టులు,లాయర్లు సమావేశమై గ్రాండ్ ఓల్డ్‌పార్టీ కాంగ్రెస్‌కు పురుడుపోశారు. అలెన్ అక్టేవియన్ హ్యూమ్, దాదాబాయ్ నౌరోజి వోమేష్ చందర్ బెనర్జీ,బద్రుద్దీన్ త్యాబ్జీ ఫరోజ్‌షా మెహతా ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు. 1942 ఆగస్టున 7న మౌలానా అబ్దుల్ కలామ్ ఆధ్వర్యంలో నాగపూర్‌లో సమావేశం నిర్వహించారు. భారత్‌చోడో (క్విట్ ఇండియా) నినాదం ఇక్కడే ఇచ్చారు. 1942లో గావాలియా ట్యాంక్ మైదానం ప్రస్తుతం ఆగస్టు క్రాంతి మైదనాం గోకుల్‌దాస్ తేజ్‌పాల్ డూ ఆర్ డై అనే నినాదం కూడా ఇక్కడే ఇచ్చారు.

**తెలంగాణ నుంచి నాగపూర్‌కు తరలి వెళ్కుతున్న లక్ష మంది :** నాగపూర్‌లో జరిగే కాంగ్రెస్ ఆవిర్భాదినోత్సవంకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకాబోతున్నారు. నాగపూర్ ఆవిర్భావ సభకు సన్నాహక కార్యక్రమాలు చేయడానికి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్ నాయకత్వంలో ఒక కమిటిని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదిరోజల క్రితమే నియమించారు. ఇప్పటికే సీనియర్ టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవి నాగపూర్ చేరుకొని వేదిక పనులు పర్యవేక్షిస్తున్నారు. తెలంగాణ నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు లక్షమంది కార్యకర్తలు తరలిపోతున్నారు.

**గాంధీభవన్‌లో :** హైదరాబాద్ గాంధీభవన్‌లో కూడా 138వ భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఉదయం 10గంటలకు జరుపుతారు. పార్టీ జెండా ఆవిష్కరించాక సేవాదళ్ వందనం చేస్తారు. పార్టీసీనియర్ నేతలు కార్యకర్తలు హాజరు పెద్దసంఖ్యలో హాజరవుతారని టిపిసిసి తెలిపింది.

## ఐపిఎస్ నవీన్‌కుమార్ అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం: ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, డిసెంబరు 27,ప్రభాతవార్త:** పోలీస్ అకాడమీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ నవీన్‌కుమార్ ఐపిఎస్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఖండించారు. ఈమేరకు బుధవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నవీన్‌కుమార్ కుమారుడు సాహిత్‌తో కలిసి మాట్లాడారు. తప్పుడు ఫిర్యాదుతో ఒక బిసికులానికి చెందిన ఐపిఎస్ అధికారిని ఎలా అదుపులోకి తీసుకుంటారని ప్రశ్నించారు. నిజాయితీ కలిగిన ఐపీఎస్ ఆఫీసర్‌ను ఎలాంటి నోటిసులు ఇవ్వకుండా పోలీసులు ఇలా వ్యవహరించడం సరికాదన్నారు. గత 10ఏళ్లుగా పోలీస్ శాఖలో బిసి అధికారులపై ఈవేదింపులు జరుగుతున్నాయని ఆరోపించారు. త్వరలో నవీన్‌కుమార్‌కు ప్రమోషన్ ఉండటం వల్లే ఇప్పుడు అక్రమ కేసులో ఇరికించే కుట్ర చేస్తున్నారన్నారు. ఈఅంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకోలని విజ్ఞప్తి చేశారు. ఐపిఎస్ అధికారి నవీన్‌కుమార్ కుమారుడు సాహిత్ మాట్లాడుతూ ..బుధవారం ఉదయం డ్యూటీకి వెళ్లే సమయంలో అప్పాజంక్షన్‌లో కొంతమంది మానాన్నను అదుపులోకి తీసుకున్నారని ఆసమయంలో తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదన్నారు. డ్రైవర్ ఇచ్చిన సమాచారంతోనే తమకు విషయం తెలిసిందన్నారు. ఓసివిల్ కేసు విషయంలో పోలీసులు అక్రమంగా తమ తండ్రిని వేదిస్తున్నారని ఓఐపిఎస్ కుటుంబానికి ఇలాంటి పరిస్తితి వస్తే .సామాన్యుల పరిస్థితి ఎంటని ప్రశ్నించారు. సిఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీని ప్రకటించాలి

### మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబుకి డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 27 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం విడుదల చేసి 5089 టీచర్ పోస్టులకు అనుబంధ నోటిఫికేషన్ ద్వారా మెగా డీఎస్సీ ప్రకటించి ఖాళీగా ఉన్నమిగతా 15000 టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయానలి తెలంగాణ బీఎడ్, డీఎడ్ అభ్యర్థుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రాంమోహన్‌రెడ్డి, నాయకులు హరీష్, ఆదిత్య, శ్రీనివాస్, స్వప్న, కవిత, శ్రీను నాయక్ తదితరులు కలిసి బుధవారం విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులకు సంబం ధం లేకుండా వెంటనే మెగా డీఎస్సీ విడుదల చేయాలని సంఘం నాయకులు మంత్రులకు విజ్ఞప్తి చేశారు. టీచర్లకు టెట్, బదలీలు, ప్రమోషన్స్, కోర్టు కేసులు, లోక్‌సభ ఎన్నికల కోడ్, స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అంటూ ఈ ప్రక్రియ చాలా కాలయాపన అయ్యే అవకాశం ఉందని.. కావున వీటికి సంబంధం లేకుండా రాబోయే 6 నెలల వరకు పదవి విరమణ అయ్యే ఖాళీలు కూడా అనుబంధ నోటిఫికేషన్‌లో జత చేయాలని కోరారు. ప్రమోషన్స్ ద్వారా ఎలాగూ మరో 9 వేల టీచర్ పోస్టులు ఖాళీ అయ్యే అవకాశం ఉందన్నారు.కాబట్టి డీఎస్సీ నియామకాలు పూర్తయ్యే లోపు ప్రమోషన్స్ ప్రక్రియ పూర్తి చేసుకునే అవకాశం ఉందని.. ఆ ఖాళీలు కూడా ఇప్పుడే జత చేస్తే మెగా డీఎస్సీ ద్వారా అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. కావున అసెంబ్లీలో గవర్నర్, సీఎం చెప్పినట్టుగా మెగా డీఎస్సీకి నోటిఫికేషన్‌ను జారీ చేయాలని రాంమోహన్‌రెడ్డి మంత్రులను కోరారు.

ఇప్పటికే 1.77 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని.. ఒక్కో అభ్యర్థి వద్ద రూ. 1000 చొప్పున ఫీజు వసూలు చేశారు కాబట్టి మెగా డీఎస్సీ అనుబంధ ప్రకటన ఇచ్చి గతంలో దరఖాస్తు చేసుకోని వారికి మరొక అవకాశం ఇవ్వాలని కోరారు. అలాగే ఇంటర్, డిగ్రీ అర్హత మార్కులను 40 శాతానికి తగ్గించి, డీఎస్‌సీకి అనుమతివ్వాలని మంత్రులను కోరారు.

# బోధన్ మాజీ ఎమ్మెల్యే కుమారుడిపై లుక్ అవుట్ నోటీసులు

**హైదరాబాద్, డిసెంబరు 27,ప్రభాతవార్త:** బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు సోహెల్‌పై పంజాగుట్ట పోలీసులు లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. గతరెండు రోజుల క్రితం ప్రజాభవన్ ముందు జరిగిన ప్రమాదానికి సాహిల్ ప్రధాన నిందితుడు. ఈనేపథ్యంలో ప్రమాదం నుంచి తప్పించుకునేందుకు తనకు బదులు డ్రైవర్ అబ్దుల్‌ను పోలీస్‌స్టేషన్‌కు పంపించాడు. ప్రమాదం చేసి నేరుగా ముంబై వెళ్లిపోయిన సాహిల్ అక్కడ నుంచి దుబాయ్ పారిపోయాడు. ఈక్రమంలో సోహెల్ కోసం పంజాగుట్ట పోలీసులు లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. దుబాయ్‌లో ఉన్న షకీల్‌కొడుకును హైదరాబాద్‌కు రప్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఈకేసులో నిర్లక్ష్యం వహించినందుకు పంజాగుట్ట సిఐపై సస్పెన్షన్ వేటు వేసిన విషయం తెలిసిందే.

# రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాన్ని దెబ్బతీసే కుట్రలు అడ్డుకుంటాం

### తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం


బుధవారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రావు, రామకృష్ణగౌడ్ తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 27,ప్రభాతవార్త:** నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే పన్ను అదాయాన్ని అడ్డుకుని ప్రజలకు అందాల్సిన సంక్షేమ కార్యక్రమాలు అందకుండా చేసి తద్వారా ప్రభుత్వాన్ని అస్థిపరచాలని మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ చేస్తున్న కుట్రలను అడ్డుకుంటామని తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస్ రావు తెలిపారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావవేశంలో వివిధ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా ఆన మాట్లాడుతూ తొమ్మిదేళ్లుగా తాము అణిచివేతకు గురయ్యామని తెలంగాణ ఉద్యమ సమయంలోనే తమ అసోసియేషన్‌కు చెందిన వివిధ గ్రేడ్‌లలోని గెజిటెడ్ ఉద్యోగులందరూ ఉద్యమంలో పాల్గొన్నారన్నారు.నాటి ఉద్యమ సమయంలో స్వామిగౌడ్ సలహాతో ఈఅసోసియేషన్ ప్రారంభించి పార్టీలకు అతీతంగా పనిచేస్తున్నామన్నారు. అయితే కొంతమంది సంఘం తమదేనని చెప్పుకుంటూ తమపై తప్పుడు కేసులుపెట్టి ఇబ్బందులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నేతలను ప్రశ్నిస్తే తమను ట్రాన్స్‌ఫర్ చేయించి ఇబ్బందిపెట్టేవారన్నారు. దీంతో ఉద్యోగులకు ఒకరికొకరు ఫోన్‌కాల్ చేసుకునే పరిస్థితి కూడా లేకుండా పోయిందన్నారు. అయితే కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటికీ శ్రీనివాస్‌గౌడ్ తానే గౌరవాధ్యక్షుడిగా చెప్పుకుంట కొత్త ప్రభుత్వంలో చేపట్టే ప్రజాపాలన కార్యక్రమానికి అవరోధం కలిగించే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. సంక్రాంతి తర్వాత తమ అసోసియేషన్ సమావేశాన్ని నిర్వహించి నూతన కార్యవర్గం ఎన్నుకుంటామని గత ప్రభుత్వ హయాంలో యూనియన్ నిర్వాహణలో జరిగిన అవకతవకలపై జ్యూడిషియల్ ఎంక్వయిరీ జరిపించాలని ప్రభుత్వాన్ని కోరుతామన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి మాచర్ల రామకృష్ణ గౌడ్, బి.శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ వీఆర్ఏలకు దిక్కెవరు?

**క్రమబద్ధీకరణ పేరుతో వివిధ శాఖలకు కేటాయించిన గత ప్రభుత్వం**

**హైకోర్టులో కేసుతో వేతనాలు నిలిపివేత, కేసు ముగిసినా అదే పరిస్థితి**

**ఆకలితో తనువు చాలిస్తున్న ఉద్యోగులు**

**వెంటనే వేతనాలు విడుదల చేసి ఆదుకోవాలంటూ వేడుకోలు**

**హైదరాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** రెవెన్యూ శాఖలో వీఆర్ఏలుగా కొనసాగి గత ప్రభుత్వంలో క్రమబద్ధీకరణ పొందిన ఉద్యోగులు త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఐదు నెలలుగా వేతనాలు రాకపోవడంతో అన్నమో రామచంద్రా అంటూ ఆకలి కేకలు పెడుతున్నారు. ఐదు నెలలుగా వేతనాలు లేక ఆర్థిక పరిస్థితులు భరించలేక అనారోగ్య కారణాలతో ఒకరు.. అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడి ఇంకొకరు ఇలా ఏదో కారణంతో తనువు చాలిస్తున్నారు. మూడు రోజుల క్రితం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలానికి చెందిన కవిత అనారోగ్యం బారిన పడి వైద్య చికిత్సలకు డబ్బులు లేకపోవడంతో తనువు చాలించింది. అలాగే, ఖమ్మం జిల్లాకు చెందిన పూర్వ వీఆర్ఏ బుడన్ సాహెబ్ కుటుంబం గడిచే పరిస్థితి లేక గుండెపోటుతో మరణించిన సంఘటన చోటు చేసుకుంది. ఇలా చెప్పుకుంటే పోతే ఒక్కొక్కరిది ఒక్కో దీనగాథ. పదోన్నతి పొందిన వీఆర్ఏలలో ఇప్పటికే ఏడుగురు మృతి చెందారు. వీఆర్ఏలకు పదోన్నతి కల్పించాలనీ, 55 సంవత్సరాలు నిండిన వారసులకు ఉద్యోగాలివ్వాలని అర్హత కలిగిన ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వాలని కోరుతూ దాదాపుగా 50కి పైగా ప్రభుత్వ విభాగాలకు సహకరిస్తూ ప్రభుత్వం గౌరవ వేతనంగా ఇచ్చే 10 వేల రూపాయలు సరిపోవడం లేదని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వీఆర్ఏలు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆందోళన బాట పట్టారు. జూలై 25 నుంచి అక్టోబర్ 10 వరకు పెద్ద ఎత్తున సమ్మెకు దిగారు. ఈ సమ్మె కొనసాగిన 83 రోజుల్లో ప్రభుత్వం దిగి రాకపోవడంతో ఆందోళనతో దాదాపు 81 మంది వీఆర్ఏలు చనిపోగా, వీరిలో 23 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. అదే సమయంలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండటంతో వీఆర్ఏలు చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమం ఉద్రిక్తతకు దారి తీసింది. దీంతో అప్రమత్తమైన నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్ఏల ప్రతినిధులను చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో అప్పటి సీఎం కేసీఆర్ జూలై 24న జీవో నం.81 ద్వారా వీఆర్ఏలకు క్రమబద్ధీకరిస్తున్నామని ప్రకటించారు. ఇందులో భాగంలో రాష్ట్రవ్యాప్తంగా 20 వేల మంది వీఆర్ఏలు ఉండగా, వీరిలో పదోన్నతి ద్వారా క్రమబద్ధీకరణ చేసి రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్లుగా 3 వేల మందిని, మున్సిపల్ శాఖలో 1200 మందిని, రెవెన్యూ శాఖలో మరో 2 వేల మందిని రికార్డు అసిస్టెంట్లుగా నియమించారు. మరో 5 వేల మందిని ఇరిగేషన్ శాఖలో లష్కర్లుగా, మిషన్ భగీరథలో 2 వేల మందిని క్రమబద్ధీకరించారు. అయితే, రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ పదోన్నతులను నిలిపివేయాలనీ, తమకు పదోన్నతి ఇచ్చిన తరువాతనే వారి పదోన్నతి అమలు చేయాలని దాదాపు 300 మంది అటెండర్లు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు ఈ జీవోపై స్టే విధించింది. ఆ తరువాత అటెండర్లు కేసును వాపస్ తీసుకోవడంతో హైకోర్టు మూడో వారంలో కేసును మూసివేసింది. వెంటనే రాష్ట్రంలో ఎన్నికల కోడ్ రావడంతో వీఆర్ఏలకు రావాల్సిన వేతనాలు ఆగిపోయాయి. ఎన్నికల ప్రక్రియ ముగిసి రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో వీఆర్ఏల దుస్థితిని ఆ సంఘం ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి తమ సమస్యను మొరపెట్టుకోగా దీనికి సంబంధించిన ఫైల్ ఫైనాన్స్ శాఖలో ఉందనీ, వెంటనే పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చినట్లు వీఆర్ఏ సంఘం ప్రతినిధులు వెల్లడించారు.

# దిశ..ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ

**ఇంప్లీడ్ పిటిషన్ల పరిష్కారం,తుది విచారణలో వాదనలు వింటామన్న హైకోర్టు**

**హైదరాబాద్, డిసెంబర్ 27 ప్రభాతవార్త :** దిశ కేసు.. నిందితుల ఎన్‌కౌంటర్‌పై దాఖలైన ఇంప్లీడ్ పిటిషన్లను హైకోర్టు పరిష్కరించింది. ఈ పిటిషన్లకు సంబంధించిన వాదనలను తుది విచారణ సందర్భంగా వింటామని స్పష్టంచేసింది. విచారణను వాయిదావేసింది. దిశ కేసుకు సంబంధించి దాఖలైన ఇంప్లీడ్ పిటిషన్లపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. అప్పటి షాద్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, పోలీస్ అధికారుల సంఘం, పదవీ విరమణ చేసిన అధికారుల సంఘం, దిశ కుటుంబసభ్యులు మొత్తం 5 మంది ఇంప్లీడ్ పిటిషన్ల తరఫున న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీస్ అధికారులపై 302 సెక్షన్ కింద హత్య కేసు నమోదు చేయాలని కమిషన్ సూచించిందని, ఈ మేరకు పోలీసులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఇంప్లీడ్ పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదించారు. కమిషన్ సూచించిన అంశాలను స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (సిట్) చర్యలు చేపట్టిందని నివేదించారు. వాదనలతో ఏకీభవించిన ఉన్నత న్యాయస్థానం ఇంప్లీడ్ పిటిషన్లను పరిష్కరించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా షాద్‌నగర్ సమీపంలోని చటాన్‌పల్లి వద్ద 2019 నవంబర్ 28 న దిశపై లైంగిక దాడి, హత్య సంఘటన సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఆమె హత్య తర్వాత ఆమెపై అమానుషానికి పాల్పడిన నిందితులు నలుగురు అదే సంవత్సరం డిసెంబర్ 6న ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. ఎన్‌కౌంటర్‌పై సుప్రీంకోర్టు జస్టిస్ వీఎస్ సిర్పుర్కర్ అధ్యక్షతన ముగ్గురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

# రుణాలపై మారటోరియం ఇవ్వాలి

**విద్యుత్ ధరలను తగ్గించాలి: సదరన్ ఇండియా స్పిన్నింగ్ మిల్స్ అసోసియేషన్**

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** దక్షిణాది రాష్ట్రాల్లో స్పిన్నింగ్ రంగం క్లిష్ట పరిస్థితుల్లో ఉందని, వీటిని ఆదుకోవాలని సదరన్ ఇండియా స్పిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. దక్షిణాదిన స్పిన్నింగ్ రంగం 10 లక్షల మంది కార్మికుల ఉద్యోగాలు, వారి కుటుంబాల జీవనోపాధిని నిలబెట్టడానికి కేంద్ర, రాష్ట్రన ప్రభుత్వాలు అత్యవసర సహాయ చర్యలను కోరుతున్నట్లు స్పిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ ఛైర్మన్ ఎస్కె సుందరరామన్ తెలిపారు. స్పిన్నింగ్ మిల్లుల పరిస్థితిపై బుధవారం ఒక ప్రకటనలో ప్రధానంగా మూడు దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పెంచిన విద్యుత్ ధరలను వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే స్పిన్నింగ్ మిల్లులు తీసుకున్న రుణాలను ఒక సంవత్సరం పాటు మారటోరియంను పొడిగించాలని కేంద్రాన్ని కోరారు. మరోపక్క దేశ మంతటా స్పిన్నింగ్ రంగంలో ఉత్పత్తిని 35 శాతం తగ్గించుకుని తద్వారా నష్టాలను తగ్గించుకోవాలని మిల్లులకు సూచించారు. కాగా దేశంలో స్పిన్నింగ్ సామర్థ్యంలో దాదాపు 55 శాతం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో గత 18 నెలల కాలంగా దీర్ఘకాలిక మాంద్యాన్ని ఎదుర్కొంటూన్నాయి. దీనికి తగినట్లుగా పత్తిపై విధించిన 11 శాతం దిగుమతి సుంకం, ఫైబర్, లిటమెంట్ నూలు పరిస్థితి ఆజ్యం పోశాయి.

# తెలంగాణపై మంచు దుప్పటి

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** మంచు దుప్పటి తెలంగాణను కప్పేసింది. రోజు రోజుకూ ఉష్ణోగ్రతలు తగ్గుతుండటంతో రాష్ట్రంపై చలిపులి పంజా విసురుతోంది. పలు ప్రాంతంల్లో దట్టమైన పొగ మంచు చుట్టేస్తోంది. గత మూడు రజుల నుండి పెరిగిన చలితో పలు ప్రాంతాల్లోని గ్రామాలు వణుకుతున్నాయి. ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతాల్లో చలి వజ్రుంభిస్తోంది. రాష్ట్రంలోని కొత్తగూడెం, వరంగల్, సిద్దిపేట్, ఖమ్మం, ఆదిలాబాద్ తదితర జిల్లాల్లో పొగ మంచుతో ప్రజలు ముఖ్యంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దట్టమైన పొగ మంచుతో రహదారులు కనిపించక వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. ఉదయం 10 గంటలు అయినా మంచు వీడకపోవడంతో వాహనదారులు లైట్లు వేసుకుని వెళ్లాల్సి వస్తోంది. కొన్ని చోట్ల లైట్లు వేసినా రోడ్లు కనిపించక ఇబ్బందులు పడుతున్నారు.

# ఎమ్మెల్సీ టిక్కెట్లకై కాంగ్రెస్‌లో పోటాపోటీ

**ఢిల్లీ స్థాయిలో పైరవీలు, సిఎం రేవంత్‌కు అగ్నిపరీక్ష**

**హైదరాబాద్, డిసెంబర్ 27 , ప్రభాతవార్త :** రాష్ట్ర శాసనమండలిలో ఖాళీగా ఉన్న 6 ఎమ్మెల్సీ టికెట్లు దక్కించుకునేందుకు అధికార కాంగ్రెస్‌లో విపరీతమైన పోటి ఏర్పడింది. పార్టీ కోసం టికెట్లు త్యాగం చేసిన నేతలు, శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన వారు, మాజీ శాసనసభ్యులు, మాజీ ఎంపీలు, సీనియర్ నేతలు, మాజీ మంత్రులు పోటి పడుతుండడంతో ఎవరెవరిని ఎంపిక చేసి నివేదికను అధిష్టానానికి పంపాలన్న విషయం టిపిసిసి చీఫ్, సిఎం ఎ రేవంత్‌రెడ్డికి తలనొప్పిగా మారే పరిస్థితి ఏర్పడింది. పదేళ్ల తర్వాత పార్టీ అధికారంలోకి రావడంతో ఆశావహుల సంఖ్య పెరుగుతోంది. పార్టీ అధికారంలో లేనన్నినాళ్లు కష్ట పడ్డామని, ఎమ్మెల్సీ టికెట్లయినా ఇవ్వాలని ఆశావహులు ఇప్పటికే..., నిన్నటివరకు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మానిక్ రావు ఠాక్రే, ప్రస్తుత ఇంచార్జీ దీపాదాస్ మున్షీ, సిఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుకు విన్నవించారు. అదే విధంగా అధిష్టానం వద్ద పలుకుబడి ఉన్న నేతలు ఢిల్లీ వెళ్లి పైరవీలు చేసుకుంటున్నారు. ఎన్నికల సందర్భంగా తమ టికెట్లను త్యాగం చేశామని, అప్పుడు ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్సీగా పోటి చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌లో టిపిసిసి చీఫ్ లేదా ఇతర సినియర్ నాయకులు అనుకుంటే టికెట్లు దక్కవన్న విషయం తెలిసిందే. సమిష్టి బాధ్యతలు ఉంటాయి. దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి హాయాంలో ఆయన అనుకున్న వారికే పదవులు దక్కేవి. పార్టీలో అయన పలుకుబడి అలాంటిది. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. రేవంత్, భట్టితో పాటు సీనియర్ నేతలు మంత్రులు ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనరసింహ, డి శ్రీధర్ బాబుతో పాటు ఇతర సీనియర్ నేతలు తమ వారికే టికెట్టు ఇవ్వాలని కోరుతారు. ఈ నేతలందరికీ ఢిల్లీ లాబీయింగ్ ఉందన్న విషయం తెలిసిందే. సిఎంగా రేవంత్ రెడ్డి మాటే ఎక్కువగా చెల్లుబాటవుతున్నప్పటికీ అందరిని సంతృప్తిపర్చాల్సిన బాధ్యత ఆయనపై ఉంది. ఐదేళ్లపాటు ఆయన పాలన సజావుగా సాగాలంటే అసంతృప్తులు లేకుండా చూడాల్సిన పరిస్థితి ఆయనకు నల్లేరు మీద నడకకాదు. ఈ నేపథ్యంలో టికెట్లు పంపిణీ అయనకు అగ్ని పరీక్షగా చెప్పవచ్చు. టికెట్ రేసులో మాజీ మంత్రులు జి చిన్నారెడ్డి, మహ్మద్ అలీ షబ్బీర్ , మాజీ ఎమ్మెల్యేలు గురునాథ్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, ఎస్ఎ సంపత్‌కుమార్, జగ్గారెడ్డి, కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్, మాజీ ఎంపీలు మధుయాష్కి గౌడ్, అంజన్ కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, పార్టీ నేతలు అద్దంకి దయాకర్, తేజావత్ బెల్లయ్య నాయక్ , పార్టీ ప్రోటోకాల్ ఇంచార్జీ హెచ్ వేణుగోపాల్ ఉన్నారు. కౌన్సిల్‌లో ఎమ్మెల్సీల సంఖ్య 40 కాగా, అందులో గవర్నర్ కోటాలో 2 నామినేటెడ్ ఎమ్మెల్సీలు ఖాళీగా ఉన్నాయి. స్థానిక సంస్థల కోటా నుంచి 1, ఉపాధ్యాయ నియోజకవర్గాల నుంచి 2, పట్టభద్రుల నియోజకవర్గాల నుంచి 1 పోస్టు మొత్తం 6 ఖాళీలు ఉన్నాయి. కౌన్సిల్‌లో బిఆర్ఎస్ బలం 28 కాగా, మజ్లిస్ 2, కాంగ్రెస్1, బిజెపి 1, స్వతంత్రులు ఇద్దరు ఉన్నారు. ప్రస్తుతం మండలిలో కాంగ్రెస్‌కు కేవలం ఒకే సభ్యుడు టి జీవన్ రెడ్డి ఉన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి ఆధికార పార్టీకి మద్దతుగా ఉండే అవకాశం ఉంది. ఆయన కొడుకు రాజేష్ రెడ్డి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేగా గెలిచారు. అందువల్ల బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి పార్టీ మారినప్పటికీ ఆయన రాజీనామా చేయలేదు. కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చే సభ్యులు కేవలం ఇద్దరు మాత్రమే ఉన్నందున మండలిలో అధికార పార్టీకి బిల్లుల విషయంలో ఇబ్బందికర పరిస్థితి నెలకొనే అవకాశం ఉంది. ఈ పరిస్థితిని ఇటీవల ముగిసిన శాసనసభా సమావేశాల సందర్భంగా స్వయంగా గమనించిన సిఎం రేవంత్ వీలైనంత త్వరలో రెండు నామినేటెడ్ ఎమ్మెల్సీ పోస్టులను భర్తీ చేసేందుకు నిర్ణయించారని తెలిసింది.

# పంటల నమోదుకు ప్రత్యేక యాప్

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణలో పంటల నమోదు నిమిత్తం శాటిలైట్ సర్వే చేసేందుకు వ్యవసాయ శాఖ ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. క్లస్టర్ల వారీగా ఏ పంటలు ఎంత విస్తీర్ణంలో సాగవుతున్నాయనే వివరాల కోసం శాటిలైట్ సర్వే చేయనుంది. దీని కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. తొలి విడత 144 మండలాల్లోని 318 క్లస్టర్లలో శాటిలైట్ సర్వే చేపడుతోంది. వ్యవసాయ శాఖలో రైతు బీమా, రైతు బంధు నమోదు కోసం ప్రభుత్వం ట్యాబ్‌లు, మొబైల్ ఫోన్‌లలో యాక్టివ్ లాగర్ యాప్‌ను వినియోగిస్తున్నారు. ఇదే యాప్ ద్వారా సర్వే నంబర్ల ఆధారంగా పంటల నమోదు చేస్తూ వస్తున్నారు. తొలుత రైత యూనిట్‌గా పంటల సర్వే చేపట్టగా పంటలు అమ్ముకునే సమయంలో రైతలకు ఇబ్బందులు తలెత్తాయి. దీంతో సర్వే నంబర్ల ఆధారంగా యాప్‌లో పంటలను అప్‌లోడ్ చేశారు. అయితే ఈ విధానంలోనూ ఈఏవోలు క్షేత్ర స్థాయికి వెళ్లినప్పుడు రెవెన్యూ సిబ్బంది, రైతులు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇటువంటి సమస్యలను అధికమించేందుకు పంటల నమ ఓదు చేపట్టడానికి ఒక ప్రత్యేక యాప్‌ను అందబాటులోకి తెచ్చింది.

# విజయానికి రహదారి..సఫల్తా కా రాస్తా..

**నారాయణ విద్యాసంస్థల మూడో ఎడిషన్ విడుదల**

హైదరాబాద్, డిసెంబర్ 27 , ప్రభాతవార్త : విద్యారంగంలో విద్యతో పాటు పోటి పరీక్షలకు కూడా మోస్ట్ సక్సెస్ ఫుల్ సంస్థగా నారాయణ విద్యాసంస్థలకు పేరున్న విషయం తెలిసిందే. 2021 లో ప్రధాన మంత్రి నరేంద్రమోడీచే పరీక్షా పే చర్చా కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. సిబిఎస్ఇ విద్యార్థులకు ఈ చర్చావేదిక ఉపయోగపడిన విషయాన్ని స్వయాన ప్రధాని ప్రశంసించారు. తాజాగా సఫల్తా కా రాస్తా ....పేర కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. పదో తరగతి విద్యార్థులకు విజయానికి రహదారిగా ప్లాట్‌ఫాం ఉపయోగపడుతుంది. తమ సంస్థలో చదివే విద్యార్థులతో పాటు దేశంలో కూడా విద్యా రంగానికి మంచి పేరు వచ్చేందుకు నారాయణ విద్యాసంస్థలు చేస్తున్న కృషికి ప్రభుత్వాలు అభినందించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. దీనికంతానారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ కుమారి పి శరణి సారథ్యం ప్రధాన కారణమని చెప్పవచ్చు. సఫల్తా కా రాస్తా ..ప్రోగ్రాంలో విద్యార్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో బోధన, చర్చలు, పరిశ్రమల ప్రతినిధులతో గైడెన్స్ ప్రత్యేక ప్రోత్సాహం ఉంటుంది. ఈ సందర్భంగా శరణి మాట్లాడుతూ, నాలుగు దశాబ్దాల చరిత్రలో నారాయణ విద్యాసంస్థలు అనేక విజయాలను సొంతం చేసుకుందని, దేశవ్యాప్తంగా 23 రాష్ట్రాలలో 450శాఖలు ఉన్నాయని, 750కి పైగా పాఠశాలలు, కళాశాలలు, 50వేల మంది అధ్యాపక సిబ్బంది, 6 లక్షలకు పైగా విద్యా ర్థులతో తమ సంస్థలు ఉన్నాయని తెలిపారు. కిండర్ గార్డెన్ నుంచి పిజివరకు తరగతులు ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల లక్ష్యాలకు అనుగుణంగా ఇంజినీరింగ్, మెడికల్, సిఎ, సివిల్ సర్వీసెస్‌రంగాలలో తమవిద్యార్థులు రాణిస్తున్నారని చెప్పారు.

## ఏజెన్సీలో 162 ఆవాసాలకు త్రీఫేజ్ కరెంట్ నిల్

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణలోని 162 గిరిజన ఆవాసాలకు ఇప్పటికీ త్రిఫేజ్ విద్యుత్ సౌకర్యం లేకుండా పోయింది. ఈ గ్రామాల ప్రజలు పలుమార్లు విద్యుత్ కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు చేసినప్పటికీ విద్యుత్ శాఖ మాత్రం అటవీ నిబంధనల పేరిట ఆ గ్రామాలకు విద్యుత్ కల్పించకుండా చోద్యం చూస్తోందనే విమర్శలు ఉన్నాయి. రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలని 162 ఆవాసాలు కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో ఉండడంతోనే త్రీ ఫేజ్ విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయడం సాధ్యం కావడం లేదని విద్యుత్ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. కాగా ఇటీవల కేంద్రం ఫారెస్ట్ కన్జర్వేషన్ రూల్‌ను సవరించిన కారణంగా అటవీ శాఖ కరెంటు సౌకర్యం కోసం సేకరించే అటవీ భూమికి బదులు నాన్ ఫారెస్ట్ ల్యాండ్‌ను మరో చోట కేటాయించాలని నిబంధన విధించింది.

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ: సిఎం రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ

**నేటి నుంచి మార్పులు, చేర్పులు, కొత్తవాటికి దరఖాస్తుల స్వీకరణ**

**హైదరాబాద్, డిసెంబరు 27 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారంనాడు సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీల లోగో, పోస్టర్, దరఖాస్తుల ఫారంలను విడుదల చేశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రేషన్ కార్డులకు సంబంధించిన ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రజలు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. కాగా రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల కోసం లక్షలాది కుటుంబాలు ఎదురు చూస్తున్నాయి. బియ్యం వంటి సరుకులతో పాటు ఆరోగ్యశ్రీ వంటి పలు పథకాలకు రేషన్ కార్డు ఉండాలన్న నిబంధనలు ఉండడంతో చాలా మంది రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5లక్షల నుంచి రూ.10లక్షకు పెంచింది. దీంతో పాటు కార్డులలో మార్పులు, చేర్పులు లేకపోవడంతో మరికొంత మంది ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి వ్యక్తికి 6కిలోల బియ్యం, హైదరాబాద్‌నగరంలో గోధులములు అందిస్తున్నారు. కోవిడ్ సమయంలో ఉచితంగా బియ్యం అందించారు. ఇలా చాలారకాల ప్రయోజనాలు అందుకోలేక పోతున్నారు. కాగా రేషన్‌కార్డులలో మార్పులు, చేర్పులు, తప్పులను సరిచేసుకోవడం, కొత్త వాటి కోసం దరఖాస్తులను గురువారం నుంచి స్వీకరించనున్నారు. శాసనసభ ఎన్నికల ముందు నాటికే 11.02 లక్షల దరఖాస్తులు ఉన్నాయి. ఇప్పటికే ఉన్న కార్డులలో పిల్లలు, కుటుంబసభ్యుల పేర్లు చేర్చాలని దరఖాస్తుల దారులు కోరుతున్నారు. కానీ రేషన్‌కార్డులో ఎడిట్ ఆప్షన్ లేకపోవడంతో ఈ ప్రక్రియ పెండింగ్‌లోనే కొనసాగుతుందన్నారు. 11.02లక్షల దరఖాస్తులకు సంబంధించి 15.87 లక్షల మంది పేర్లను ఆహార భద్రత కార్డుల్లో చేరాలని ఇప్పటికే వచ్చాయి.

తాజాగా వీటి సం ఖ్యమరింత పెరిగే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్ర వచ్చిన తరువాత 6,47,297 రేషన్ కార్డు లను జారీచేసినట్లు జారీ చేసినట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు పేర్కొంటున్నారు. వీటి 20, 69,033 మంది లబ్ధిపొందుతున్నారు. రాష్ట్రంలో మొత్తం 2,82కోట్లకు పైగా రేషన్ లబ్దిదారులు రేషన్ లబ్దిదారులు ఉన్నారు. ఇందులో ఎన్ఎఫ్ ఎస్ఏ కింద 1,91,69,000 68శాతం మంది, రాష్ట్ర కార్డులకు సంబంధించి 91,30,000 32 శాతం మంది ఉన్నారు.

# ప్రజలకు అర్థమయ్యేలా 2024-25 వార్షిక బడ్జెట్

**ఆర్థిక పరిస్థితి, సవాళ్లు ఉన్నది ఉన్నట్లు చెబుదాం**

**అప్పులు దాచి,ఆదాయాలను భూతద్దంలో చూపొద్దు**

**భట్టితో కలిసి ఆర్థిక శాఖపై సమీక్ష చేసిన రేవంత్**




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్27:** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, సవాళ్లు మనముందన్న లక్ష్యాలు ఉన్నది ఉన్నట్లు ప్రజలకు చెబుదామని, 2024-25 వార్షిక బడ్జెట్ వాస్తవికతను ప్రతిబింబించేలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. అసలైన తెలంగాణ ఇప్పుడే వచ్చిందనుకొని బడ్జెట్ తయారు చేయాలని అధికారులకు సూచించారు. దుబారా చేయకుండా వృధా ఖర్చులు తగ్గించాలని ఆదేశించారు. బుధవారం సాయంత్రం సచివాలయంలో ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి ఆర్థిక శాఖపై సమీక్ష నిర్వహించారు. వచ్చే ఆర్థిక సంవత్సరపు వార్షిక బడ్జెట్ రాష్ట్ర ఆదాయ వ్యయాల వాస్తవికతను ప్రతిబింబించేలా తయారు చేయాలని అన్నారు. 'తెలంగాణ ఆర్థిక పరిస్థితి, సవాళ్లు, లక్ష్యాలపై ప్రజలకు వాస్తవాలు చెబుదాం. తెలంగాణ ఇప్పుడే వచ్చిందనుకొని బడ్జెట్ తయారు చేయాలి.

ప్రజా శ్రేయస్సే అంతిమ లక్ష్యంగా బడ్జెట్‌పై కసరత్తు జరగాలని సూచిం చారు. హామీల అమలుకు వ్యయ అంచనాలు పక్కాగా ఉండాలి. ప్రజలకు అర్థమయ్యేలా బడ్జెట్ రూపకల్పన జరగాలని సూచించారు. దాపరికం లేకుండా ఆయా వ్యయాల వివరాలు ప్రజలకు తెలియాలి' అని సిఎం అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే గ్రాంట్లను నూటికి నూరు పాళ్ల సద్వినియోగం చేసుకోవాలని, లేనిపోని గొప్పలు, అర్భాటాలకు పోకుండా వాస్తవిక బడ్జెట్‌ను రూపొందించాలని అన్నారు. అసలైన ప్రజల తెలంగాణ ఇప్పుడే వచ్చిందనుకొని... అధికారులు అందుకు అనుగుణంగా బడ్జెట్‌ను తయారు చేయాలని సిఎం కోరారు. వాస్తవంగా రాష్ట్ర ఆదాయ మెంత.. ఉద్యోగుల జీతభత్యాలు, మనమిచ్చిన హామీలకు, చేయాల్సిన పనులకు ఎంత ఖర్చు అవుతుంది? అని పక్కాగా అంచనాలను రూపొందించాలని ఆదేశించారు. అప్పులు, చెల్లించాల్సినబకాయిలు, నెలసరి ఖర్చులన్నింటిపై స్పష్టత ఉండాలని ఎలాంటి దాపరికం లేకుండా ఆదాయవ్యయాల ముఖ చిత్రం ప్రజలకు అర్థమయ్యేలా ఉండాలని సిఎం సూచించారు. ఎవరో కొందరు వ్యక్తులను సంతృప్తి పరచాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉందని అన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన గురుతరమైన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని అధికారులకు గుర్తు చేశారు.

అందుకే ప్రజల కోణంలో బడ్జెట్ ఉండేలా ప్రత్యేక కసరత్తు చేయా లని కోరారు. గతంలోలా అప్పులు దాచి, ఆదాయ వ్యయాలను భూతద్దంలో చూపించాల్సిన అవసరం లేనేలేదని అన్నారు. ఉన్నది ఉన్నట్లు రాష్ట్ర ఆదాయ స్థితిగతులను జనం ముందు ఉంచాలని సూచించారు. అడ్డగోలు ఖర్చులు, అనవసర వ్యయం, దుబారా లేకుండా చూడాలని కోరారు. తప్పనిసరయితే తప్ప ప్రభుత్వం తరఫున ఇచ్చే ప్రకటనలు తగ్గించాలని, కొత్త వాహనాల కొనుగోలు చేయకుండా ఇప్పుడు ఉన్న వాహనాలనే వినియోగించుకోవాలని సిఎం ఆదేశించారు. గత ప్రభుత్వం ఎన్నికల్లో గెలువక ముందే 22 ల్యాండ్ క్రూయిజర్లను కొనుగోలు చేసిన విషయంఈ సందర్భంగా చర్చకు వచ్చింది. కేంద్ర ప్రభుత్వం నుంచి వీలైనన్ని గ్రాంట్లను రాబట్టేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. వివిధ శాఖలు, స్కీమ్‌ల వారీగా కేంద్రం అందించే మ్యాచింగ్ గ్రాంట్‌ను నూటికి నూరు పాళ్లు సద్వినియోగం చేసుకోవాలని సిఎం సూచించారు. కొంత మేరకు రాష్ట్రం వాటా చెల్లిస్తే కేంద్రం తన వంతు వాటాగా ఇచ్చే నిధులను ఎట్టి పరిస్థితుల్లో వదులుకోవద్దని అధికారులను అప్రమత్తం చేశారు. దీంతో కేంద్ర ప్రభుత్వానికి పేరు వస్తుందనో లేదా... రాష్ట్ర ప్రభుత్వానికి పెద్దగా పేరు వచ్చేది లేదనో బేషజాలకు పోవద్దని అన్నారు.

తెలంగాణ అభివృద్ధి ఇక్కడి ప్రజల సంక్షేమమే అంతిమ లక్ష్యంగా బడ్జెట్ కసరత్తు జరగాలనిఈసమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈసమావేశంలో ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిరామకృష్ణారావు, కార్యదర్శి టి.కె.శ్రీదేవి, సంయుక్త కార్యదర్శి కె.హరిత, డిప్యూటీ సిఎం ఓఎస్డీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డుల్లో సదుపాయాలు కల్పించాలి

**వ్యవసాయ మంత్రి నాగేశ్వరావు**

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** పత్తి కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేసి మార్కెట్ యార్డుల్లో సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సూచించారు. హైదరాబాద్‌లో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పత్తినరైతుల వివరాలను సేకరించి వాటిని కొనుగోలు చేయాలన్నారు. పత్తి కొనుగోళ్లలో జాప్యం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. అలాగే మార్కెట్ కమిటీలు పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. కొత్తగా నిర్మిస్తున్న వాటిని దేశంలోనే ఆదర్శ మార్కెట్లుగా ఉండాలన్నారు. పత్తి గింజనల నుండి నూనె సేకరించే యూనిట్లను స్థాపించేందుక తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## రిజిస్ట్రేషన్ శాఖలో రెవెన్యూ పెంపుపై దృష్టిసారించాలి

**రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

**హైదరాబాద్, డిసెంబరు 27 ప్రభాతవార్త:** రిజిస్ట్రేషన్ శాఖ వనరుల పెంపుదలపై దృష్టిసారించాలని, లీకేజీల నివారణకు చర్యలు తీసుకోవాల ని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలో రిజిస్ట్రేషన్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సమానమైన పనిపంపిణీ జరిగేలా విభాగాన్ని క్రమపద్ధతిలో పునర్వ్యవస్థీకరించడం చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా త్వరితగతిన, పారదర్శకంగా నాణ్యమైన రిజిస్ట్రేషన్ సేవలను అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణాన్ని ప్రాధాన్యత పద్ధతిలో చేపడతామన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్‌మిట్టల్, అదనపు ఐజి వెంకట్ రాజేష్, జాయింట్ ఐజి శ్రీనివాసులు, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లాల డిప్యూటీ ఐజిలు, జిల్లా రిజిస్ట్రార్లు హాజరు అయ్యారు.

# 29న మేడిగడ్డలో ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రెజంటేషన్

**హైదారాబాద్, డిసెంబర్ 27,ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ఇరిగేషన్ ప్రాజెక్టు అక్రమాలు నాసిరక నిర్మాణాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడానికి శుక్రవారం నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కాళేశ్వం వెళ్ళనున్నారు. శుక్రవారం ఉదయం 10:30కు హైదరాబాద్‌నుంచిహెలికాప్టర్‌లో మేడిగడ్డకు బయలుదేరుతారు. 11:30కు మహాదేవ్‌పూర్ అంబట్‌పల్లి గ్రామం మేడిగడ్డబ్యారేజికు చేరుతారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తారు. ఒంటిగంటకు అక్కడి నుంచి బ్యారేజ్ సైట్‌కు వెళ్ళి మధ్యాహ్నం రెండు గంటలవరకు అకనకడ వుంటారు. మధ్యాహ్నం 2నుంచి 3వరకు అక్కడే క్యాంపు ఆఫీసులో మీడియాతో మాట్లాడుతారు. మధ్యాహ్నం 3:20కు అన్నారం బ్యారేజి కి మేడిగడ్డనుంచి బయలుదేరుతారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 4:20వరకు అన్నారం బ్యారేజివద్ద వుంటారు. 4:30హెలికాప్టర్‌లో హైదరాబాద్‌బయలుదేరి5:30కు బేగంపేటకు చేరుకుంటారు.

# ఢిల్లీని కప్పేసిన పొగమంచు.. 110 విమానాల రాకపోకలకు అంతరాయం

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** ఎముకలు కొరికే చలితో దేశ రాజధాని ఢిల్లీ వణుకుతోంది. ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోవడంతో పొగమంచు నగరాన్ని కప్పేసింది. దీంతో రాజధాని వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటు రవాణా వ్యవస్థపై పొగమంచు పెను ప్రభావం చూపిస్తోంది. విమానాలు, రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చలి పరిస్థితులు తీవ్రంగా ఉండడంతో ఇప్పటికే వాతావరణ శాఖ ఢిల్లీలో రెడ్ అలర్ట్ జారీచేసింది. పొగమంచు దట్టంగా వ్యాపించడంతో ఉదయం కూడా రాత్రిని తలపిస్తోంది. కొన్ని ప్రాంతాల్లో 50 మీటర్ల దూరంలో ఉన్న వాహనాలు కూడా కనిపించనంతగా మంచు కమ్మేసింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటు గాలి నాణ్యత కూడా పడిపోయింది. ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రత 7 డిగ్రీలకు తగ్గింది. పొగమంచు కారణంగా ఢిల్లీ ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దాదాపు 110 దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులు ఆలస్యమవుతున్నట్లు ఎయిర్‌పోర్టు అధికారులు వెల్లడించారు. ఢిల్లీకి రావాల్సిన పలు విమానాలను దారిమళ్లిస్తుండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అటు రైళ్ల రాకపోకలపై కూడా పొగమంచు ప్రభావం పడింది. రాజధానికి రావాల్సిన దాదాపు 25 రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నట్లు ఉత్తర రైల్వే వెల్లడించింది.

# రూ.25కే కిలో సన్న బియ్యం: కేంద్రం కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 27:** దేశంలో గత కొన్ని రోజులుగా బియ్యం ధరలు పెరుగుతూ ఉన్నాయి. ఈ పెరుగుతున్న ధరలను అదుపు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టింది. మొదట బాస్మతీయేతర బియ్యం ఎగుమతులపై నిషేధం విధించిన కేంద్రం ఆ తర్వాత అన్ని రకాల చర్యలు చేపట్టింది. మొదట బాస్మతీయేతర బియ్యం ఎగుమతులపై నిషేధం విధించిన కేంద్రం ఆ తర్వాత అన్ని రకాల బియ్యాన్ని ఎగుమతి చేయకుండా ఆంక్షలు విధించింది. ఆ తర్వాత కొన్ని ఆంక్షలను సడలించినా బియ్యం ధరలు మాత్రం మునుపటి స్థాయికి చేరుకోలేదు. ఈ నేపథ్యంలోనే దేశంలో మరికొన్ని రోజుల్లోనే సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే బియ్యం ధరలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలకనిర్ణయం తీసుకుంది. రాయితీ కింద రూ.25కే కిలో బియ్యాన్ని ఇవ్వాలని నిర్ణయించింది. భారత్ రైస్ పేరుతో రూ.25కే కిలో బియ్యాన్ని అందించేలా కేంద్ర ప్రభుత్వం సిద్ధంఅవుతోంది. ఇప్పటికే గోధుమ పిండి, పప్పుధాన్యాలను ప్రజలకు భారత్‌ఆటా, భారత్‌దాల్ పేరిట రాయితీ ధరలకే కేంద్రం ఇప్పటికే అందిస్తోంది. ఈ క్రమంలోనే బియ్యం ధరలు పెరిగిపోవడంతో భారత్ రైస్ పేరిట బియ్యాన్ని అందించాలని నిర్ణయించింది. అయితే అందుకోసం నేషనల్ అగ్రికల్చరల్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నాఫెడ్, నేషనల్ కో ఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్, ఎన్‌సిసిఎఫ్, కేంద్రీయభండార్ అవుట్‌లెట్‌లద్వారా రూ. 25కేవిక్రయించనున్నట్లు కేంద్రవర్గాలు తెలిపాయి.

# సరిపోదా శనివారం...షూటింగ్ ప్రారంభం



నాని, టాలెంటెడ్ దర్శకుడు వివేక్ ఆత్రేయ రెండోసారి కలిసి పనిచేస్తున్నారు.. ఈ క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న సరిపోదా శనివారం లో నానిని కంప్లీట్ యాక్షన్ ప్యాక్డ్ అవతార్‌లో అలరించ నున్నారు.. డివివి ఎంటర్‌టైన్ మెంట్‌పై డివివి దానయ్య కల్యాణ్ దాసరి హైబడ్జెట్, భారీ కాన్వాయ్‌తో ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు.. గత నెలలో ఈసినిమా ఒక షూటింగ్ షెడ్యూల్ పూర్తిచేసుకుంది.. తాజాగా యూనిట్ కొత్త షూటింగ్ షెడ్యూ ల్‌ను ప్రారంభించింది... ఇది లెన్తీ షెడ్యూల్‌లో ఇంటెన్స్ యాక్షన్ బ్లాక్‌తో పాటు ప్రధాన తారాగణంపై కొంత టాకీ పార్ట్‌ను చిత్రీకరించ నున్నారు.. నాని, ఇతర కీలక తారాగణం షూటింగ్‌లో పాల్గొం టారు. నాని ఇందులో రగ్‌డ్ లుక్‌లో కన్పించనున్నారు. ప్రియాంకా అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఎస్‌జె సూర్య కీలకపాత్రలో అలరించనునానరు.. బిజోయ్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ , హిందీ భాషల్లో విడుదల కానుంది.

# పాన్‌ఇండియా యాక్షన్ థ్రిల్లర్ 'హిట్లర్'

పలు వైవిధ్యమైన చిత్రాలతో సౌత్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటునన హీరో విజయ్ అంటోనీ, తన కొత్త సినిమా హిట్లర్‌తో తెరపైకి రాబోతున్నారు.. గతంలో విజయ్ రాఘవన్ అనే మూవీని నిర్మించిన చెంచూర్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ సంస్థ తమ 7వ ప్రాజెక్టుగా హిట్లర్ సినిమాను నిర్మిస్తోంది. .. టీటీ రాజా, డిఆర్ సంజయ్‌కుమార్ నిర్మాతలు... హిట్లర్ సినిమాను యాక్షన్ థ్రిల్లర్ కథతో



దర్శకుడు ధన రూపొంది స్తున్నారు.. బుధవారం ఈసినిమా టీజర్‌ను విడుదల చేశారు. డిక్టేటర్‌లాంటి ఒక రాజకీయ నాయకుడు, అతన్ని వేటాడే ఓ కిల్లర్, ఆప్లాన్‌ను అడ్డుకుని, కిల్లర్‌ను టార్గ్ చేసిన ఓ పవర్‌ఫుల్ పోలీసు ఆఫీసర్, ఈమూడు పాత్రల ను పరిచయం చేస్తూ టీజర్ సాగింది.. పోలీసు ఆఫీసర్ టార్గెట్ రీచ్ అయ్యి కిల్లర్ ను పట్టుకోవటం, అయినా కిల్లర్ నవ్వుతూ కన్పించటం టీజర్‌పై ఇంట్రెస్ట్ క్రియేట్ చేసింది. ప్రజాస్వామ్యం పేరుతో కొందరు పాలకులు నియంతలా వ్యవహరి స్తున్నారని, అలాంటి నియంతను ఎదుర్కొనే ఓసాధారణ పౌరుడి కథే హిట్లర్ అని మేకర్స్ తెలి పారు. త్వరలో పాన్‌ఇండియా స్థాయిలో హిందీతోపాటు తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో థియేటర్లలో విడుదల చేయబో తున్నారు.

**టాలెంటెడ్ డైరెక్టర్ రవికాంత్ పేరేపు దర్శకత్వంలో రోషన్ కనకాల హీరోగా పరిచయం అవుతున్న చిత్రం బబుల్‌గమ్.. మానస చౌదరి హీరోయిన్‌గా నించింది... ఇప్పటికే ఈసినిమా టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మిస్తోంది... ఈసినిమా డిసెంబర్ 29న విడుదల కానుంది... ఈనేపథ్యంలో సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల మీడియాతో మాట్లాడారు.**

## 'బబుల్ గమ్' చాలా కొత్తగా ఉంటుంది

**మీరు ఎక్కువగా థ్రిల్లర్స్ చేశారు కదా.. బబుల్‌గమ్ లాంటి న్యూఏజ్ లవ్‌స్టోరీ ఎలా అన్పించింది?**

చాలా ఎంజాయ్ చేశాను. నిజానికి అలాంటి ప్రేమకథలు, మాస్, కామెడీ, హ్యూమర్ ఉన్న చిత్రాలు చేయటానికి ఇష్టపడతాను.. ఇప్పటి వరకు ఇచ్చింది ఇచే ్చశాను.. ఇకపై నన్ను నేను కొత్తగా ఆవిష్కరించాటానికి ప్రయత్నిస్తా..

**ఇందులో హీరో డీజే కదా... అలాంటి మ్యూజిక్ కోసం కసరత్తు చేశారా?**

చిన్నప్పటి నుంచి చాలా ఎలక్ట్రానిక్ మ్యూజిక్ విన్నాను.. నేను గిటారిస్టుని, నా ఫ్రెండ్స్ అంతా దాదాపు డిజేలు, ఇపుడీ చిత్రంలో అలాంటి మ్యూజిక్ ఇచ్చే చాన్స్ వచ్చింది. క్యారెక్టర్‌కు తగ్గట్టుగా మ్యూజిక్ చేయటం జరిగింది.



**దర్శకుడు రవికాంత్‌తో మీకున్న అనుబంధం గురించి?**

రవికాంత్ స్కూల్‌డేస్ నుంచి తెలుసు.. తన షార్ట్‌ఫిల్మ్ కు నేను మ్యూజిక్ చేశాను. క్షణం చేసిన పుడు తనలో ప్రతిభ మరింత తెలిసింది.. ఆ సినిమా పెద్ద విజయం సాధించింది.. అలాగే మా కాంబినేషన్‌లో వచ్చిన రెండో సినిమా కృష్ణ అండ్ లీలా కూడ మంచి విజయం సాధించింది.. ఈసినిమా ఓటిటిలో విడుదలైనప్పటికీ మ్యూజిక్‌కు చాలా పేరు వచ్చింది.. ఇపుడు ఈచిత్రంలో కూడ అద్భుతమైన మ్యూజిక్ కుదిరింది..

**రోషన్ వర్కింగ్ స్టైల్ ఎలా ఉంది?**

రోషన్ చాలా డెడికేటెడ్, హంబుల్ . తనలో చాలా ప్రతిభ ఉంది.. మంచి నటుడు, డ్యాన్స ర్‌కూడా..ఎమోషన్స్‌ను చాలా చక్కగా పలికించాడు.. తను డబ్బింగ్ చెప్పిన తీరు కూడ అద్భుతంగా ఉంది..

**ఈచిత్రం చూసిఉంటారు కదా.. ఎలా అన్పించింది?**

చాలా నచ్చింది.. ఇప్పటి వరకు చూసిన మిగతావారు కూడ చాలా ఇష్టపడ్డారు.. మ్యూజిక్ పరంగా ఇంటర్వెల్ బ్యాంగ్, క్లైమాక్స్ పాటలను చాలా ఎంజాయ్ చేశారు.

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో సంగీతాన్ని చేసుకున్న వీలున్న ఈ యుగంలో , ఒక రియల్ టైమ్ కంపోజర్‌కు అది ప్రమాదమా? ఉపయోగమా?**

ప్రతి రంగం అడ్వాన్స్ అవుతూనే ఉంటుంది.. ఎప్పటికపుడు టెక్నాలజీ పెరుగుతుంది.. అయితే ఎంత ఏఐ అడ్వాన్స్ అయినప్పటికీ ఎమోషన్ కనెక్ట్ చేయాలంటే హ్యూమన్ టచ్ ఉండాల్సిందే.. పర్సనల్ కనెక్షన్ హ్యూమర్ టచ్‌తోనే సాధ్యపడుతుందని నమ్ముతాను..

**కొత్తగా చేస్తున్న సినిమాలు?**

సత్యభామకి చేస్తున్నాను.. గూఢచారి 2 స్టార్ట్ అవుతుంది.

# 'ఈగల్' డిఫరెంట్ ఫిల్మ్: రవితేజ

మాస్ మహారాజా రవితేజ, కార్తీక్ ఘట్టమనేని, టీజీ విశ్వప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈగల్.. నుంచి సెకండ్ సింగిల్ గల్లంతే సాంగ్ గ్రాండ్‌గా లాంచ్ చేశారు.. హృదయాన్ని కదిలించే అందమైన మెలోడీగా దావ్‌జాంద్ ఈ పాటను స్కోర్ చేశారు.. బీటలు ఎలక్ట్రానిక్ ప్రోగ్రామింగ్‌లో ట్రెండీగా ఉన్నాయి. సెయింట్ మార్టిన్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఈవెంట్‌లో రవితేజ మాట్లాడారు.. మీ అందరి ఎనర్జీ చూస్తుంటే, చాలా ఆనందంగా ఉందన్నారు.. ఈగల్ డిఫరెంట్ మ్యాసీ ఫిలిం ఎంటర్‌టైన్‌మెంట్ అద్భుతంగా ఉంటుంది... మీ అందరికీ తెగ నచ్చుతుందని అన్నారు. నాకు విపరీతంగా నచ్చిందన్నారు. జనవరి 13న అందరూ థియేటర్స్‌కి వచ్చేయండి... గోలగోల చేద్దామని అన్నారు. కావ్యా థాపర్ మాట్లాడుతూ, మీ అందరికీ అభిమానానికి ధన్యవాదాలు అన్నారు. ఈపాట వెరీ స్పెషల్ అన్నారు. రవితేజగారితో కలిసి నటించటం ఒక గౌరవంగా భావిస్తున్నానని అన్నారు.. నేను ఆయనకి పెద్ద ఫ్యాన్‌ని జనవరి 13న అందరూ తప్పకుండా ఈగల్‌ను థియేటర్స్‌లో చూడాలని అన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు దేవ్ జాంద్ తదితరులు మాట్లాడారు.. రవితేజ సరసన



అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. కావ్యాథాపర్ మరో హీరోయిన్... నవదీప్,మధుబాల ఇతరపాత్రల్లో నటిస్తు న్నారు. ఈచిత్రం జనవరి 13న అన్ని దక్షిణ భారత భాషల్లో హిందీలో గ్రాండ్‌గా విడుదల కానుంది.



న్యూ ఫోటో షూట్
జాన్వీకపూర్

# 'బద్మాష్ గాళ్లకి బంపర్ ఆఫర్' రిలీజ్ డేట్

నంది అవార్డుగ్రహీత రవి చావలి దర్శకత్వంలో , ఎన్.రమేష్‌కుమార్ నిర్మాతగా రూపొందిన చిత్రం బద్మాష్ గాళ్లకి బంపర్ ఆఫర్... శాసన సభ చిత్రంతో హీరోగా గుర్తింపు పొందిన ఇ ంద్రసేన, మ్యాడ్ చిత్రంలో నటించిన సంతోష్ హీరోలుగా ప్రజు నయన , నవీనరెడ్డి హీరోయిన్లుగా నటించారు. డబ్బుకోసం రియల్ ఎస్టేట్ దందా చేసే ఒక వ్యక్తి దగ్గరపనిచేసే ఇద్దరు



కుర్రోళ్లు, అతన్నే ఎందుకు కిడ్నాప్ చేశారు... ఆ కిడ్నాప్‌లో తెలిసిన రహస్యాలు ఏమిటి... చివరకు వాల్లు అనుకున్న డబ్బు సంపాదించారా లేదా అనే పాయింట్ ,. ఫుల్‌కమర్షియల్ ఎలిమెంట్స్‌తో సినిమా కథ నడుస్తుంది... మలయాళీ నటి మెర్లిన్ ఫిలిప్, తమిళ నటుడు తారక్, శుభలేఖ సుధాకర్ ప్రత్యేక పాత్రలో నటించారు.. ఈచిత్రం రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు బెంగళూర్, టెక్సాస్ , అండమాన్‌లో ఈనెల 29న రిలీజ్ అవుతుంది.

# సత్యం రాజేష్ 'టెనెంట్' సాంగ్

నటుడిగా అందరి ప్రశంసలు అందుకున్న నటుడు సత్యం రాజేష్ హీరోగా నటిస్తునన మరో చిత్రం టెనెంట్.. మేఘాచౌదరి హీరోయిన్... చందన పయావుల,. భరత్ కాంత్, తేజ్ దిలీప్,



అడుకలం నరేష్, ఎస్తేర్ నోరోన్హా తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తు న్నారు.. ఈచిత్రానికి యుగం ధర్ దర్శకుడు.. మహాతేజ క్రియే షన్స్ పతాకంపై మోగుళ్ల చంద్రశేఖర్‌రెడ్డి నిర్మాత... ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం నుంచి నా కథలో నువ్వున్నా వా? నీకథనే నేను అయ్యానా?.. అనే పాటను విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ, చిత్రంలో భార్యభర్తల అనురాగాన్ని ఆప్యాయతను తెలియజేసే పాట అన్నారు.. ఇది ఈ బ్యూటిఫుల్ మెలోడీ సాంగ్ అందరికీ నచ్చుతుందన్నారు.. జీవితం ఆడే వైకుంఠపాళిలో ఎంచుకున్న పాచికల్లాంటి ఆరు ముఖ్యపాత్రలకి మధ్య జరిగే కథ అన్నారు..

# యూనిక్ క్రైమ్ థ్రిల్లర్‌గా 'డబుల్ ఇంజన్' ట్రైలర్

రోహిత్, శశిరచన దర్శకత్వంలో రూపొందిన యూనిక్ క్రైమ్ థ్రిల్లర్ డబుల్ ఇంజన్... వాల్టై యిర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మించిన ఈచిత్రం ట్రైలర్ విడుదలైంది.. జానీ , మౌళి, నర్సి ంగ్ గోపి, ఈ నలుగురు స్నేహితులు డబ్బు సంపాదంచటానికి డబుల్ ఇంజన్ కోసం పనిచేసిన ప్రయత్నాలను చాలా థ్రిల్ ్లింగ్ అడ్వంచరస్ జర్నీగా ప్రజెంట్ చేసింది ట్రైల ర్...



ముని, రోహిత్, రాపజు, అజిత్, గాయత్రి గుప్తా, సాయి కిరణ్ యాదవ్, పవన్‌కృష్ణ తన సహజమైన నటనతో ఆకట్టుకు న్నారు. కథ, కథనంకు తగ్గట్టుగా ఎక్స్‌ట్రార్డినరీ పెర్ఫా మెన్స్ ఇచ్చారు. టెక్నికల్‌గా ట్రైలర్ బ్రిలియంట్‌గా ఉంది.. రోహిత్, ఓ శశి ట్రైలర్‌ని గ్లిప్పింగ్‌గా ప్రజెంట్ చేశారు.. విజువల్స్‌లో రానెస్ అద్భుతంగా చూపించారు.. స్టార్ కంపోజర్ వివేక్ సాగర్ తన బీజీఎంతో కంటెంట్ ని నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లారు.. ఈచిత్రం జనవరి 5న థియేటర్లలో విడుదల కానుంది.

# 'హను-మాన్'లో కోటి పాత్రకు రవితేజ వాయిస్

హనుమంతుడిని వానర రూపంలో కొలుస్తారు హిందువులు..., వానరములును దేవతలుగా భావించి పూజిస్తారు.. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో మొదటి సినిమా అయిన మోస్ట్ అవైటింగ్ మూవీ హనుమాన్... వానరం యొక్క ప్రత్యేకపాత్ర ఉంది. హనుమాన్‌లో వానరం పేరు కోటి.. అది సినిమా అంతటా ఉంటుంది... ఈకీలకపాత్రకు మాస్ మహారాజా రవితేజ తన వాయిస్ అందించారు. కోటి పాత్రకు రవితేజ డబ్బింగ్ చెప్పారు... సాధారణంగా, వానరములు వాటి చంచలమైన స్వభావం, చమత్కారమైన చర్యలు, అత్యంత శక్తికి ప్రసిద్ధి చెందాయి.. రవితేజ





వాయిస్‌తో పాత్ర మరింత హ్యూ మర్స్ ఎనర్జిటిక్‌గా ఉండబోతుంది.. తేజ సజ్జ హీరోగా నటిస్తున్న ఈచిత్రానికి రవితేజ పసోర్ట బిగ్ బెనిఫిట్.. అంజనాద్రి అనే ఫాంటసీ లోకం నేపథ్యంలో కథ సాగు తుది.. ఈసినిమా ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. అమృత అయ్యర్ హీరోయిన్‌గా, వినయ్ రాయ్ విలన్‌గా నటిస్తున్నారు. సముద్రఖని, వరలక్ష్మీ శరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటిస్తు న్నారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు.. ఎగ్జిక్యూ టివ్ ప్రొడ్యూసర్‌గా అస్రిన్‌రెడ్డి, లైన్ ప్రొడ్యూ సర్‌గా వెంకట్ కుమార్ జెట్టి, అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా కుశాల్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు.. ఈచిత్రం జనవరి 12న సంక్రాంతి కానుకగా తెలుగు, హిందీ, మరాఠీ, తమిళ, కన్నడ, మలయాళం, ఇంగ్లీష్, స్పాని ష్, కొరియన్, చైనీస్,జపనీస్‌తో సహా పలు భారతీయ భాషల్లో పాన్‌వరల్డ్ విడుదల కానుంది.

# చిన్న చిత్రాలే ఇండస్ట్రీని బతికిస్తున్నాయి...

శివ కంఠమనేని హీరోగా, రాశి, నందితా శ్వేత ప్రధాన పాత్రధారులుగా రూపొందుతున్న చిత్రం రాఘవరెడ్డి స్పేస్ విజన్ నరసింహారెడ్డి సమర్పణలో లైట్‌హౌస్ సినీ మ్యూజిక్ బ్యానర్‌పై సంజీవ్ మేగోటి దర్శకత్వంలో కెఎస్ శంకర్‌రావ్, జి.రాంబాబు యాదవ్, ఆర్.వెంకటేశ్వరరావు నిర్మించారు... ఈ మూవీ జనవరి 5న విడుదల కానుంది.. ఈమేరకు యూనిట్ రిలీజ్ డేట్‌ను ప్రకటించింది.. అనం తరం మీడియాతో మాట్లాడారు.. నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, చెన్నై నుంచి హైదరా బాద్‌కు ఇండస్ట్రీ షిఫ్ట్ అవుతున్న టైంలో వెంకటేశ్వరరావు ఎంతోసహ కరించారని అన్నారు. ఈచిత్రంలో అన్నిరకాల అంశాలు కన్పిస్తున్నా యన్నారు.. చిన్నచిత్రాల వల్లే ఇండస్ట్రీ బతుకుతోందన్నారు. ఇలాంటి సినిమాలుంటేనే ఇండస్ట్రీ నిలబడుతుం దన్నారు. కార్యక్రమం లో శివ కంఠమనేని మాట్లాడుతూ, ఈ చిత్రం అందరినీ ఆకట్టుకుం టుందనే నమ్మకం ఉందన్నారు. రాశి మాట్లాడుతూ, హీరోయిన్‌గా నేను ఇది వరకు చాలా చిత్రాలు చేశానని, ఈ కథ చెప్పిన వెంటనే ఒకే చెప్పానని అన్నారు. ఇందులో నేను ఫుల్ సీరియస్ మోడ్‌లోనే ఉంటానని అన్నారు.. కార్యక్ర మంలో దర్శకుడు సంజీవ్ మేగోటి, నిర్మాత శంకర రావు, కోప్రొడ్యూసర్ శ్రీధర్‌రెడ్డి, స్పేస్ విజన్ నరసిం హారెడ్డి తదితరులు మాట్లాడారు.



# సాధించాలన్న తపనతో పోరాడితే ..

2023 స్త్రీ శక్తి

వైఫల్యం వేదనకు గురిచేస్తుంది. నిస్సహాయత.. కుంగుబాటును కలిగిస్తుంది. అలాగని వాటికి తలొంచితే.. అక్కడే ఆగిపోతాం. అదే కసితో, సాధించాలన్న తపనతో పోరాడితే వీళ్లలా విజేతలవుతారు. అలా తమ తలరాతను మార్చుకొని ఈ ఏడాది స్ఫూర్తిగా నిలిచిన వారిలో కొందరు వీళ్లు !

**రాయలేకపోయినా.. ర్యాంకు ...**

గతం మర్చిపోయింది. తనెవరో, తనవాళ్లెవరో తెలియదు. అలాంటి షెరిన్ సహానా.. ఈ ఏడాది కష్టమైన పరీక్షల్లో


షెరిన్

ఒకటిగా భావించే సివిల్స్‌లో ర్యాంకు సాధించింది. కేరళలోని వాయనాడ్ షెరిన్‌ది. ఆనందంగా సాగిపోతున్న తన జీవితంలోకి తండ్రి మరణంతో విషాదం మొదలైంది. దాన్ని జీర్ణించుకోలేక కుంగిపోయింది. అలాంటి తనను ఓ ప్రమాదం చావు అంచుల వరకూ తీసుకెళ్లింది. ఎలాగోలా బతికినా మంచానికే పరిమితం అయ్యింది. అప్పుడే అక్షరాలతో సహా అన్నీ మర్చిపోయింది. చికిత్స తర్వాత కోలుకున్నా నడుము కింది భాగం, చేతులు పనిచేయలేదు. అయినా తిరిగి చదువు మొదలుపెట్టింది. సివిల్స్ కలను నెరవేర్చుకోవాలి అనుకుంటే నీకది అసాధ్యం అన్నారంతా. తను మాత్రం సంకల్పం ఉంటే చాలనుకుంది. పేపరు మీద పెన్ను పెట్టడానికీ వేళ్లు సహకరించవు. అందుకని స్క్రైబ్ సాయం తీసుకుని పరీక్షలు రాసింది. అలా చదివే. 'నెట్'కి అర్హత సాధించి జూనియర్ రిసెర్చ్ ఫెలో సాధించింది. పొలికల్ సైన్స్‌లో పిహెచ్‌డినీ చేస్తోంది. అమ్మకు భారమవొద్దనుకున్న తను సివిల్స్‌కి ఉచిత ఆన్‌లైన్ శిక్షణ తీసుకొంది. పట్టుదలగా చదవి 913వ ర్యాంకు సాధించింది. 'ప్రాణం ఉంది, అంతకుమించి ఆత్మవిశ్వాసముంది. చాలు.. ఏదైనా సాధించొచ్చంటుందీమె.

**గురిచూసి కొట్టింది! ....**'నువ్వే మాకు ఆదర్శం'.. ప్రధాని మోదీ, ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా సహా ఎంతోమంది ప్రముఖుల నుంచి ఈ కితాబు అందుకుంది శీతల్ దేవి. ఎంతో ఏకాగ్రత, తీక్షణత అవసరమైన అర్చరీలో సత్తా చాటింది తను. అదీ రెండు చేతుల్లేకుండా! జమ్ముకశ్మీర్‌కు చెందిన శీతల్‌కి ఓ అనారోగ్య సమస్య కారణంగా చేతుల్లేవు. పేద కుటుంబం. అయితేనేం లేనివాటి గురించి ఆలోచించి బాధపడలేదామె. కాళ్లతోనే పనులు చేయడం నేర్చుకుంది. వేగంగా కొండలెక్కుతూ కాళ్లని బలంగా బాధపడలేదామె. కాళ్లతోనే పనులు చేయడం నేర్చుకుంది. వేగంగా కొండలెక్కుతూ కాళ్లని బలంగా మలుచుకుంది. ఓ క్రీడా ఈవెంట్‌లో ఆ చురుకుదనం చూసే


శీతల్ దేవి.

భారతసేన్యం ఆమెను ఆటలవైపు ప్రోత్సహించింది. ఆ అవకాశాన్ని అందిపుచ్చుకున్న శీతల్ రోజు 20 కి.మీలు ప్రయాణించి మరీ ఆర్చరీలో రాటుదేరింది. కాలితో బాణం పట్టుకొని నోటితో నారిని లాగి లక్ష్యానికి గురిపెట్టడంపై పట్టుసాధించింది. పారా ఆర్చరీ చాంఫియన్ షిప్‌లో రజతంతో రెండు చేతులూ లేని తొలి ఆర్చర్‌గా రికార్డుకెక్కింది. పారా ఆసియన్ క్రీడల్లో రెండు స్వర్ణాలు, ఒక రజతం సాధించి తన పేరును ప్రపంచానికి పరియం చేసింది.

**అయితేనేం.. సాధించింది..** బాగా చదువుకుంటేనే జీవితంలో స్థిరపడతావు అన్న


రాధిక

తల్లిదండ్రుల మాటలు విని తరగతిలో ఎప్పుడూ టాప్‌లో నిలిచేది రాధికా గుప్తా. వీళ్లది ఉత్తర్‌ప్రదేశ్. ఏదో సమస్య కారణంగా ఆమె మెడ, కళ్లు వంకరగా ఉంటాయి. తన రూపుని చూసి ఎవరూ దగ్గరికే రానిచ్చేవారు కాదు. నాన్న ఉద్యోగరిత్యావివిధ దేశాల్లో తిరగాల్సొచ్చింది. దీంతో స్నేహితులూ ఉండేవారు కాదు. పైగా తరగతిలో తన రూపునీ, యాసనీ చూసి మీ అమ్మ అందంగా ఉంది. నువ్వెందుకిలా ఉన్నావంటూ వెక్కిరించేవారు. ఇవన్నీ భరించినా తన వైకల్యాన్ని చూసి ఉద్యోగానికీ తిరస్కరించారు. అది సహించలేకపోయింది. ఏడు తిరస్కరణ లొచ్చేసరికి తట్టుకోలేక ఆత్మహత్యకు ప్రయత్నించింది. కౌన్సెలింగ్‌తర్వాత తిరిగి కోలుకున్న తను ఉద్యోగం సాధించి రాణించడమే కాదు. ఓ సంస్థనీ ప్రారంభించింది. తర్వాత ఎడెల్‌వైస్ మ్యూచువల్ ఫండ్స్‌కి సిఇఒ అయ్యే స్థాయికి ఎదిగింది. పిన్న వయస్సు సిఇఒగా గుర్తింపు తెచ్చుకుంది. అంతేకాదు. తన వంకర మెడనే చూపిస్తూ ఇతరుల్లో ఆత్మవిశ్వాసం నింపుతోన్న రాధిక షార్క్‌ట్యాంక్‌లోకి అడుగుపెటి ంది. పెట్టుబడులు పెడుతూ చిన్ని స్టార్టప్‌లను ప్రోత్సహిస్తోంది.

**మురికి వాడల నుంచి ...** ఫ్యాషన్ మేగజీన్ కవర్ల మీద మెరవడం అంత తేలికేం కాదు. ప్రతిభతోపాటు కెమెరా ముందు నిలిచే ధైర్యం కూడా కావాలి. వాటిని ప్రదర్శించి వోగ్, కాస్మోపాలిటన్ వంటి ప్రముఖ ఫ్యాషన్ మేగజీన్ల దృష్టిని ఆకర్షించింది మలీషా కర్వా. ముంబయిలోని అతిపెద్ద మురికివాడలో ఆమె నివాసం. నాన్నది అంతంత మాత్రం సంపాదన. ఇంట్లో అరకొర వసంతులు. రెండేళ్ల క్రితం ఓ మ్యూజిక్ ఆల్బమ్ కోసం దేశానికి వచ్చిన ఓ విదేశీయుడి కంట పడిందీమె. తన చలాకీతనం నచ్చిన అతను ఆమెపై తీసిన వీడియో వైరల్ అయ్యింది. అలా పార్ట్‌టైమ్ మోడల్‌గా మారిన మలీషా ఓ వైపు చదువుతూనే కుటుంబానికి ఆసరాగా మారింది. స్లమ్ ప్రిన్సెస్‌గా గుర్తింపు తెచ్చుకుంది. తనవల్లే వాళ్లింటికి కరెంటు, నీటి సరఫరా వంటివి వచ్చాయి.


మలీషా

మురికివాడల నుంచి వచ్చావు అన్నా బాధపడదు తను. పైగా ఇది నా ఇల్లు దీనిలో నామోషీ ఏముందంటూ ఇన్‌ఫ్లుయెన్సర్‌గానూ మారి 3.5 లక్షల మంది ఫాలోయర్లను సంపాదించుకుంది. సూపర్ మోడల్ అవ్వడం తన కల. ❑

# 12వ పాశురం

కనైత్తిళం కత్తెరుమై కన్రుక్కిరంగి
నినైత్తు ములైవళియే నిన్రుపాల్ శోర
ననైత్తిల్లమ్ శేఱాక్కుమ్ నర్చెల్వన్ తంగాయ్!
పనిత్తలై వీళనిన్ వాశల్ కడైపత్తి
శినత్తినాల్ తెన్నిలంగై క్కోమానై చ్చెత్త
మనత్తుక్కినియానై ప్పాడవుమ్ నీవయ్
తిఱవాయ్
ఇనిత్తానెళున్దిరాయ ఈదెన్న పేరుఱక్కమ్



## తిరుప్పావై

అనైత్తిల్లత్తారు మఱిన్దేలో రెమ్బావాయ్॥

12వపాట

పాలపొంగులకన్న జ్ఞానసంపద ఉన్న
అన్నాచెల్లెలివమ్మ అరుదెంచవమ్మ
పదితలల రాక్షసుని పరిమార్చినట్టి
పరమపురుషుని కథలు పాడుచున్నాము
గోపికల గుంపొచ్చి నీగుమ్మమున నిల్చి
పిలుచుచున్నారు మంచులో తలలు తడిసి
అన్ని ఇండ్లవారు, అడ్డగించినవారు
వచ్చి చేరిరి మన వ్రతము తెలిసి
మాటలాడవు ఇదియేమి మాయనిద్ర.

**భావం:** గేదెలు పాలు పితుకువాడు లేకపోవుటచేత లేగదూడలను తల చుకొని, దూడలు పాలుతాగుతున్నట్లు ఊహించుకుని, పొదుగుల నుండి పాలు కార్చుట చేత , ఇల్లంతా బురద అయినది. అటువంటి గేదెలు సంపద యున్న ఓ గోపకుడిని చెల్లెలు ఈరోజు గోపిక. "పై నుంచి మంచుకురుస్తున్నది. మీ ఇంటి ద్వారము పట్టుకొని నిలబడియున్నాము. దక్షణముననున్న లంకాధిపతియైన రావణుని చంపిన మనోభిరాముడగు శ్రీరాముని గానము చేయుచున్నాము. ఇకనైనా మాట్లాడవా? ఏమి ఈ గాఢనిద్ర? ఇకనైనా లేవవా? ఇదంతా ఊరువారు చూస్తున్నారు"అనుచు వెలుపలి గోపికలు లోపల ఉన్న ఈ గోపికను మేల్కొలుపుతున్నారు. **ఫలం:** అష్టాక్షరీ మంత్రము చదివిన ఫలితం లభిస్తుంది.

# చికిత్సతో ఉద్వేగాలు తగ్గుతాయి

వ్యధ


డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** మా అమ్మాయిని ఒక వివాహితుడు వశంచేసుకున్నాడు. మందు పెట్టాడో లేక మాయచేశాడో తెలియడంలేదు. అతను ఏది చెపితే అది, ఎలా చెపితే అలా చేస్తున్నది. భార్యా, బిడ్డ ఉన్న అతని మాయలో పడి మానసిక రోగిగా మారింది. అతను తన భార్యకంటే తననే ఎక్కువ ప్రేమిస్తున్నాడన్న భ్రమలో ఉంది. త్వరలో భార్యకు విడాకులు ఇచ్చి తనను పెళ్ళి చేసుకుంటాడని నమ్ముతున్నది. అతని సాంగత్యం కోసం పరితపిస్తున్నది. దిగులు, వ్యధ, ఆత్మహత్య భావాలతో బాధపడుతోంది. డిప్రెషన్ తగ్గడానికి డాక్టరు ఇచ్చిన మందులు కూడా మానేసింది. సైకాలజిస్టు వద్ద కౌన్సెలింగ్ తీసుకుందామంటే రానంటోంది. మందులు వాడితే అతన్ని మరచిపోతానని, సైకాలజిస్టు మనసు మార్చేస్తారని వితండవాదం చేస్తోంది. రోజు అతనే లోకంగా ఫోన్‌లో మాట్లాడుతూ, ఛాటింగ్ చేస్తూ గడిపేస్తోంది. ఆమెను మార్చలేక, ఆమెతో వేగలేక నేను డిప్రెషన్‌కు గురవుతున్నాను. ఆత్మహత్య చేసుకోవాలని అనిపిస్తోంది. అయితే తండ్రికూడ లేని నా బిడ్డ ఏమైపోతుందో అన్న భయం నన్ను బ్రతికిస్తోంది. నేను మధ్యతరగతి కుటుంబంలో పుట్టాను. పదవతరగతివరకు చదువుకున్నాను. మా తల్లితండ్రులకు నేను, మా అక్క ఇద్దరం కూతుర్లం. మా నాన్న ఉన్నంతలో మా అక్కకు మంచి సంబంధం చూసి పెళ్ళి చేశారు. నాకు పెళ్ళి చేయడానికి ఇబ్బందులు పడటం చూసి నేనే ఒక వ్యక్తిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నాను. అతను మా కులం కాకపోయినా, పరిస్థితుల వల్ల మా తల్లిదండ్రులు సమ్మతించారు. అయితే నేను పెళ్ళి చేసుకున్న వ్యక్తికి అప్పటికే మరొక వివాహితతో సంబంధం ఉంది. నాకు ఏడాది తరువాత పాపపుట్టింది. తరువాత కొన్నాళ్ళకు ఆయన వ్యవహారం తెలిసింది. నన్ను ఎందుకు మోసం చేశావని నిలదీశాను. తప్పయిపోయిందని, క్షమించమని ప్రాధేయపడ్డారు. ఆమెను మరచిపోయే ప్రయత్నం చేశారు. అయితే ఆమె కూడ వెంటబడి వేధించడంతో ఆత్మహత్య చేసుకుని చనిపోయారు. అప్పటినుంచి నేను అక్కడ ఇక్కడ పని చేసి ఉన్న ఒక్క కూతురిని అపురూపంగా పెంచాను. శక్తికి మించి మంచి స్కూళ్ళు, పేరున్న కాలేజీలో చదివించాను. బిటెక్ చదివిన నా కూతురిని చూసి గర్వంగా ఫీలయ్యాను. అయితే ఆమె ఉద్యోగ ప్రయత్నం చేస్తూ, వివాహితుని వలలో పడటం చూసి తలొంచుకుంటున్నాను. పెళ్లయిన వ్యక్తి పైగా ఒక బిడ్డకు తండ్రి కూడా అయిన మగాడిపై మోజు ఎందుకంటే వినడంలేదు. పైగా తమది పవిత్రమైన ప్రేమ అంటోంది. నెలక్రితం బ్లేడుతో చేతి మణికట్టు వద్దకోసుకుని ఆత్మహత్య ప్రయత్నం చేసింది. దీనితో సైకియాట్రిస్టువద్దకు తీసుకెళ్ళను. ఆయన డిప్రెషన్, ఉద్వేగ లోపాలు తగ్గడానికి మందులు ఇచ్చారు. వారం రోజులు మందులు వాడిన తరువాత నిలిపివేసింది. మందులు వాడితే మనసు మారిపోతుందని ఆమె ప్రియుడు చెప్పడం వల్ల మానేసింది. నాకు విసుగువచ్చి అయితే అతని ఇంటికి వెళ్ళి పొమ్మన్నాను. ఇప్పుడే వెళితే అతని భార్య కేసుపెట్టే ప్రమాదం ఉందని, నెమ్మదిగా ఆమెను వదిలించుకున్న తరువాత వెళతానంటోంది. ఈ నేపథ్యంలో ఆమె మనసు మార్చే మార్గం ఉంటే చెప్పండి.

- ఒక సోదరి, నెల్లూరు.



**జవాబు :** అమ్మా, మీ అమ్మాయిది ప్రేమకాదు. ఆమె వ్యామోహానికి ప్రేమ ముసుగు కప్పింది. ఇంకొక అడుగు ముందుకువేసి చెప్పాలంటే ఆమెలో శృంగార తపన స్పష్టంగా కనిపిస్తున్నది. మనుషుల్లో కోర్కెలు లేకపోతే సృష్టి ఉండదు. ప్రతి వ్యక్తిలోను కోర్కె, ఆకర్షణ, ఆశ ఉంటాయి. అయితే వాటిని నియంత్రణలో ఉంచుకుని జీవితాన్ని సానుకూలం చేసుకుంటారు. కొందరిలో కోర్కెలు లేదా ఉద్వేగాలు చాలా అధికంగా ఉంటాయి. దీనితో వారు వివేకం కోల్పోయి ప్రవర్తిస్తుంటారు. విపరీత ధోరణి ప్రదర్శిస్తుంటారు. ఇలాంటి లోపాలను రుగ్మతలు (డిజార్డర్) గా భావించవలసి వుంటుంది. మీ అమ్మాయి ప్రవర్తన, వ్యవహారం, మాటతీరు చూస్తే ఆమెలో శృంగార పరమైన రుగ్మత ఉండే అవకాశం ఉంది. ఒక్కోసారి కాండక్ట్ డిజార్డర్, ప్రవర్తనా లోపాల వల్ల ఇలాంటి విపరీత ధోరణి ప్రదర్శిస్తుంటారు. కాబట్టి మీ అమ్మాయికి బలవంతంగా అయినా సైకియాట్రిస్టు చికిత్స కొనసాగించండి. కొద్ది రోజులు మందులు వాడిన తరువాత ఉద్వేగాలు తగ్గి ఆలోచనల్లో మార్పు వస్తుంది. ఆ దశలో కౌన్సెలింగ్ చేయించడం మంచిది. చికిత్స కౌన్సెలింగ్ చేయించడంవల్ల ఆమెలో వివేకం పెరిగి ప్రవర్తనలో మార్పు వస్తుంది. వీలైతే మధ్యవర్తుల ద్వారా మీ అమ్మాయి ప్రియుడు, అతని భార్య, ఇద్దరి తల్లితండ్రులకు కూడా విషయం తెలపండి. దీనితో అన్ని వైపుల నుంచి ఒత్తిడి పెరిగితే అతని దృక్పథంలో కూడ మార్పు వస్తుంది. అతను భార్యా బిడ్డను వదులుకునే సాహసం చేయడు. భార్యకాదంటే కేసులు పెడితే అతను చాల ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. దీంతో అతనిలో కూడా మార్పు వస్తుంది. మీ అమ్మాయికి ప్రేరణ కల్పించడం మానేస్తారు. ❑

# బ్యాగులో బ్యాక్టీరియా చేరకూడదంటే !

ఇంటి నుంచి బయటకు అడుగు పెడితే చాలు.. వెంట హ్యాండ్ బ్యాగ్ ఉండాల్సిందే. అత్యవసర మందుల నుంచి మేకప్ కిట్ వరకూ అన్నీ ఇందులోనే! ఎప్పటికప్పుడు దీన్ని శుభ్రం చేయకపోతే బ్యాక్టీరియాకు ఆవాసంగా మారిపోతుంది. అలాకాకూడదంటే ఈ ఇంటి చిట్కాలు పాటించి చూడండి.



- నిత్యం మన వెంట తీసుకెళ్లే బ్యాగు దుమ్మూధూళీ, కాలుష్యం ప్రభావానికి గురవుతుంది. వాటి మూలంగా ఇది పాడవకుండా ఉండాలంటే.. గోరువెచ్చని నీళ్లల్లో కాస్త వెనిగర్ కలపండి. ఆ మిశ్రమంలో మైక్రోఫైబర్ వస్త్రాన్ని ముంచి బ్యాగుని తుడవాలి. తర్వాత కాసేపు గాలికి ఆరనిస్తే సరి.
- బ్యాగు లోపల వస్త్రంపై మురికి చేరిందా? గోరువెచ్చని నీళ్లల్లో రెండు చుక్కలు గాఢత తక్కువ ఉండే సుబ్బుద్రవాన్ని కలిపి స్పాంజితో తుడవండి. ఇలా రెండు మూడు సార్లు చేస్తుంటే క్రమంగా మురికి వదులుతుంది. ఆపై తడిలేకుండా ఆరనిచ్చి వాడుకోండి.
- కొన్నిసార్లు లంచ్‌బాక్స్‌లోని పదార్థాలు పడి మరకలు అవుతుంటాయి. ఇలాంటి వాటిని టాల్కమ్ పౌడర్‌తో వదిలించొచ్చు. ఆపై బేకింగ్ సోడా చల్లి క్రిములు చేరకుండా అడ్డుకోవచ్చు.
- ఖరీదైన లెదర్ బ్యాగులను శుభ్రం చేయడానికి ఒకటికి రెండు సార్లు ఆలోచిస్తాం. అయితే, అది పాడవకుండా నిమ్మరసంలో కాస్త టార్టార్ క్రీంని కలిపి మరకలు పడిన చోట సున్నితంగా రుద్ది ఓ ఇరవై నిమిషాలు అలానే వదిలేయాలి. ఆపై మెత్తని పొడివస్త్రంతో తుడిస్తే చాలు శుభ్రపడుతుంది. ❑

# స్వీట్‌గార్న్, తోటకూర గారెలు

కావల్సినవి :... లేత స్వీట్ కార్న్ గింజలు, లేత తోటకూర ఆకులు– రెండున్నర కప్పుల చొప్పున (శుభ్రం చేసి పెట్టుకోవాలి) అల్లం– కొద్దిగా, వెల్లుల్లి రెమ్మలు– 7, ఉప్పు– తగినంత, జీలకర్ర– ఒక టీస్పూన్, సోంపు – అర టీస్పూన్ , ఉల్లిపాయ ముక్కలు – అరకప్పు (చిన్నగా కత్తిరించుకోవాలి), బియ్యప్పిండి–పావు కప్పు, పచ్చిమిర్చి–4 (చిన్నగా తరగాలి), నూనె–సరిపడా.



**తయారీ విధానమిలా :** ముందుగా మిక్సీలో స్వీట్ కార్న్, వెల్లుల్లి రెమ్మలు, అల్లం, తోటకూర ఆకులు ఒక బౌల్లోకి తీసుకుని.. జీలకర్ర, సోంపు, బియ్యంప్పిండి, ఉల్లిపాయముక్కలు, పచ్చిమిర ఇచ ముక్కలు, ఉప్పు వేసుకుని బాగా కలుపుకోవాలి. మిశ్రమం మరీ జారుగా ఆరితే బియ్యప్పిండి పెంచుకోవచ్చు. వీటిని చిన్న చిన్న వడల్లా చేసుకుని నూనెలో దోరగా వేయించుకోవాలి. ❑

# దాల్చిన చెక్కతో అందంగా..

సౌందర్య సంరక్షణలో భాగంగా ఇంట్లో లభించే వివిధ రకాల పదార్థాల్ని మనం వాడుతుంటాం. అయితే వంటింటి మసాలా దినుసుల్లో ఎక్కువగా ఉపయోగించే దాల్చిన చెక్క కూడా అందాన్ని పెంపొందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, ప్రొటీన్, ఫైబర్, క్యాల్షియం, రిబో ఫ్లవిన్, ఫాస్ఫరస్, ఐరన్, సోడియం, పొటాషియం, 'సి', 'ఎ' వంటి విటమిన్లు, సౌందర్యపరంగా చక్కని ప్రయోజనాలను అందిస్తాయి. ఈ క్రమంలో దాల్చినచెక్క ఉపయోగించి ఇంట్లోనే చేసుకోదగిన కొన్ని ఫేస్‌ప్యాక్స్ గురించి తెలుసుకుందాం...




**మొటిమలు తగ్గడానికి...** ముందుగా దాల్చినచెక్కని మిక్సీలో వేసి పొడి చేసుకోవాలి. ఇప్పుడు కొద్ది దాల్చినచెక్కపొడిని తీసుకుని అందులోసరిపడా నిమ్మరసం వేసి పేస్ట్‌లా కలుపుకోవాలి. మొటిమలు, నల్లమచ్చలు ఉన్న చోట ఈ మిశ్రమాన్ని అప్లై చేసుకోవాలి. అది పూర్తిగా ఆరిన తర్వాత నీటితో శుభ్రం చేసుకుంటే సరి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల మొటిమలు, నల్లమచ్చలు తగ్గుముఖం పడతాయి.

**తేనెతోనూ...** నిమ్మరసం ఉపయోగించడం ఇబ్బంది అనుకుంటే దానికి బదులు తేనెను కూడా ఉపయోగించచ్చు. చెంచా దాల్చినచెక్క పొడికి, మూడు చెంచాల తేనె కలపాలి. ఈ మిశ్రమాన్ని పడుకునే ముందు మొటిమలు, మచ్చలు ఉన్న చోట అప్లై చేసుకోవాలి. అలా రాత్రంతా ఉంచి ఉదయం లేవగానే శుభ్రం చేసుకోవాలి. లేదంటే రాత్రే అరగంట తర్వాత కడిగేసుకోవచ్చు. ఇలా వారానికిఓసారి చేయడం వల్ల మొటిమల సమస్య తగ్గుముఖం పడుతుంది.


**పొడి చర్మానికి....** దాల్చినచెక్కపొడి చర్మానికి మంచి స్క్రబ్‌లా పనిచేస్తుంది. పొడిచర్మంతో బాధపడే వారు దాల్చినచెక్క పొడికి బరకగా దంచిన గల్లుప్పు, బాదం నూనె, ఆలివ్ ఆయిల్, తేనె జత చేసి మెత్తని మిశ్రమంలా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా అప్లై చేసుకొని అరగంట తర్వాత శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే పొడి చర్మం సమస్య తగ్గుముఖం పడుతుంది. చర్మం తేమగా, మృదువుగా మారుతుంది. ❑

# ముత్యాల ముగ్గు



21 చుక్కలు1 వచ్చేవరకు సరిచుక్క


జె. శివాని
హైద్రాబాద్



15 చుక్కలు 1 వరకు సరి చుక్కలు


ఎం.హారతి
కలూరిపల్లి,

**ముగ్గులకు ఆహ్వానం:** మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ : cheli@vaartha.com

# సెంచూరియన్ హీరో రాహుల్!




**సెంచూరియన్:** దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలిటెస్ట్‌లో టీమిండియా బ్యాటర్ కెఎల్‌రాహుల్ ఇన్నింగ్స్‌ను వెటరన్ ఆటగాళ్లు పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. తాజాగా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్‌కూడాఈ ఇన్నింగ్స్‌కు ఫిదా అయ్యాడు. బౌలర్లకు పూర్తి అనుకూలంగా ఉన్న పిచ్‌పై రాహుల్ మంచి షాట్లతో అలరించాడని అన్నాడు. ఎక్స్‌వేదికగా ట్వీట్‌చేస్తూ లాఫ్టెడ్ డ్రైవ్‌లు, దూకుడైన ఫుల్‌షాట్లు, గోడకట్టినట్లున్న డిఫెన్స్ అద్భుతమైన స్థిరత్వం ఇలా రాహుల్ ఇన్నింగ్స్‌లో అన్నీ ఉన్నాయి. జట్టుకు అవసరమైన సమయంలో అసాధారణ ఆటతీరును చూపించాడని అన్నాడు. ఓపెనర్‌గా రాహుల్‌కు ఉన్న అనుభవం అమూల్యమైనదని టీమిండియా మాజీ బ్యాటర్ సంజయ్ బంగర్ అన్నాడు. తొమ్మిదేళ్ల టెస్ట్ కెరీర్‌లో రెండోసారి మాత్రమే రాహుల్ తొలిమూడుస్థానాలుకాకుండా కింది పొజిషన్‌లో బ్యాటింగ్‌కు దిగాడు. ఈ అంశాన్ని బంగర్‌ప్రస్తావిస్తూ కొత్త బంతిని ఎదుర్కొనడంలో ఆతడికి ఆతడే సాటి అని అన్నాడు. ఆ అనుభవం అత్యంత అమూల్యమైనది 1-6 స్థానాల్లో ఎక్కడైనా రాహుల్ బానయటింగ్‌చేయగలడని అదే ఆతడిని వెల్‌రౌండెడ్ ఆటగాడిగా మార్చిందన్నాడు. తొలిటెస్ట్ రెండోరోజు ఆటలో భారత్ 245 పరుగులకు తొలి ఇన్నింగ్స్ ముగించింది. 92 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయినపుడు రాహుల్ బ్యాటింగ్‌కు దిగాడు. ఈ ఇన్నింగ్స్‌లో ఆతడు 137 బంతుల్లో 101 పరుగులుచేసాడు. వీటిలో 14ఫోర్లు, నాలుగు సిక్స్‌లున్నాయి. పదో వికెట్‌గా ఆతడు వెనుదిరిగాడు.

# సొంతగడ్డపై సెంచరీచేసిన డీన్ ఎల్గార్

## ఇన్నింగ్స్‌లో భారత్‌పై నాలుగు పరుగుల ఆధిక్యం



**సెంచూరియన్:** టీమిండియాతో తొలిటెస్టులో దక్షిణాఫ్రికా బ్యాటర్ డీన్ ఎల్గార్ సెంచరీతో చెలరేగాడు. కఠినమైన పిచ్‌పై వికెట్‌పడకుండా జాగ్రత్తపడుతూనే మంచి ఇన్నింగ్స్‌తో భారత బౌలర్లకు కొరకరానికొయ్యగా మారాడు. ఫేర్‌వెల్ సిరీస్‌లో 140 బంతుల్లోనే వంద పరుగుల మార్కు అందుకుని తన కెరీర్‌లో మూడో అతి వేగవంతమైన సెంచరీ నమోదుచేసాడు. టీమిండియా ఇన్నింగ్స్ 245 పరుగులతో ముగిసిన తర్వాత బరిలోకి దిగిన సౌతాఫ్రికాను భారతపేసర్ మహ్మద్ సిరాజ్ ఆదిలోనే దెబ్బకొట్టాడు. ఓపెనర్ ఐడెన్ మార్‌క్రమ్‌ను ఐదు పరుగులకే పెవిలియన్‌కు పంపించాడు. అయితే ఎల్గర్ ఆ సంతోషాన్ని మరీ ఎక్కువ సేపు నిలవనీయలేదు. యువప్లేయర్ టోనీ డీజోర్జితో కలిసి నిలకడగా ఆడుతూస్కోరు బోర్డును ముందుకు నడిపాడు. కానీ జస్‌ప్రీత్‌బుమ్రా దెబ్బకు టోనీ 28, కీగాన్ పీటర్సన్ రెండు పరుగులకు ఔౌట్ అయ్యారు. సౌతాఫ్రికా మరో రెండు వికెట్లు నష్టపోయింది. ఈనరకమంలోనే యువ బానయటర్ డేవిడ్ బెడింగ్హామ్‌తోచక్కగా ఆడాడు. స్కోరు పెంచుకుంటూ 42.1 ఓవర్‌వద్ద భారత పేసర్ శార్దూల్‌ఠాకూర్ బౌలింగ్‌లో ఫోర్‌బాది శతకం పూర్తిచేసాడు. టెస్టుల్లో ఎల్గార్‌కు ఇది 14వ శతకం. టీమిండియాతో సిరీస్ తర్వాత రిటైర్ అవుతున్న క్రమంలోసెంచరీ బాదడంతో ఈవెటరన్ ఓపెనర్ సంతోషానికి అవధుల్లేకుండాపోయాయి. ఎల్గర్ సెంచరీ సెలబ్రేషన్స్ చేసుకుంటున్న సమయంలో స్లిప్స్‌లో ఫీల్డింగ్‌చేస్తున్న స్టార్ విరాట్‌కోహ్లీచప్పట్లతో ఆతడిని అభినందించాడు. తదనంతరం దక్షిణాఫ్రికా 61.3 ఓవర్లలో 249/4 స్కోరుతో నిలకడగా ఆడుతోంది. భారత్‌పై ప్రొటీస్‌జట్టు నాలుగుపరుగుల ఆధిక్యంలో నిలిచింది. పరుగులు మాత్రమే.



# చిన్నారి అభిమాని కోరికతీర్చిన కోహ్లీ

**సెంచూరియన్:** దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్ ఆడుతున్న మ్యాచ్‌లో విరాట్‌కోహ్లీ ఒకచిన్నారి అభిమాని కోరిక తీర్చాడు. ఆ బాలుడు విరాట్‌కోహ్లీ సంతకం కోసం స్టేడియంలోకి వచ్చాడు. అదికూడా ఆర్సీబీ జెర్సీ చేతపట్టుకుని వచ్చాడు. ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ మార్క్ నికొలస్ ఆ కుర్రాడిని కోహ్లీ వద్దకు తీసుకొచ్చాడు. ఇది గమనించిన కోహ్లీ ఆకుర్రాడితో మాట్లాడాడు. ఆతడు తీసుకువచ్చిన ఆర్సీబీ జెర్సీపై సంతకం చేసి ఇచ్చాడు. తర్వాతయువఫ్యాన్‌మార్క్ నికొలస్‌తో కలిసి ఫోటోకు ఫోజిచ్చాడు. మ్యాచ్ సందర్భంగా కోహ్లీతోకలిసి బ్రిటన్ క్రికెటర్ నికొలస్‌కూడా ఎంజాయ్‌చేసాడు. మొత్తంగా 63.4 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి సౌతాఫ్రికా 253 పరుగులుచేసి భారత్‌పై ఎనిమిది పరుగులు ఆధిక్యంతో ఉంది.



# కివీస్‌పై చెలరేగుతున్న బంగ్లా టీమ్!

**మెల్‌బోర్న్:** బంగ్లాదేశ్ వరుస సంచలనాలతో దూసుకుపోతోంది. ఇటీవలే తొలి వన్డేవిక్టరీ సాధించిన జట్టు ఈరోజు తొలి టి20 గెలుపు సాధించింది. మెక్లిన్‌పార్క్ వేదికగాజరిగిన తొలి టి20లో ఐదు వికెట్ల తేడాతో విజయం నమోదుచేసింది. మూడు టి20ల సిరీస్‌ను 1-0తో ఘనంగా బోణీ కొట్టింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కివీస్‌నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 134 పరుగులుచేసింది. బంగ్లాబౌలర్ల ధాటికి ఒక్కపరుగుకే కివీస్ మూడు వికెట్లునష్టపోయింది. సీఫర్ట్, ఫిన్ అలెన్,గ్లెన్‌ఫిలిప్స్ వరుసగా పెవిలియన్‌కు చేరారు. ఆకాసేపటికే డారెల్ మిచెల్ 14 పరుగులుచేసి ఔౌట్ అయితే చాప్‌మన్ 19 పరుగులకే ఔౌట్ కావడంతో 50 పరుగులకే కివీస్ సగం వికెట్లు నష్టపోయింది. శాంట్నర్ 23, మిల్నే 16 పరుగులతో నీషమ్ 48 పరుగులతో స్కోరునడిపించాడు. బంగ్లా బౌలర్లలో షోరిపుల్‌మూడు వికెట్లు మెహది హసన్ ముస్తాఫిజుర్‌లు చెరో రరెండు వికెట్లు తీసారు. తంజిమ్ హసన్, హొస్సేన్ చెరొక వికెట్‌తీసారు.బంగ్లాదేశ్ ఐదు వికెట్లు నష్టపోయి 18.4 ఓవర్లలోనే లక్ష్యంఛేదించింది. ఓపెనర్ లిట్టన్‌దాస్ 42, చివరివరకూ క్రీజులో నిలిచి జట్టుకు విజయం తెచ్చాడు. కివీస్ బౌలర్లు వరుసగా వికెట్లుసాధిస్తూ ఒత్తిడి తెచ్చినా లిట్టన్ స్కోరు బోర్డుముందుకునడిపించాడు. బంగ్లా బ్యాటర్లలో సౌమ్య సర్కార్ 22, హ్రిదోయ్ 19, నజ్ముల్ 19 మెహదీహసన్ 19 రోనీ పదిపరుగులుచేసారు. కివీస్‌బౌలర్లలో సౌథీ,మిల్నే,నీషమ్, బెన్, శాంట్నర్‌లు తలో వికెట్‌తీసారు.



# భర్త మంచి అబ్బాయి కావాలనుకుంటున్నా: స్మృతి మంధాన

**న్యూఢిల్లీ:** భారత మహిళా జట్టు స్టార్‌ప్లేయర్ స్మృతి మంధానక్రికెట్ లవర్స్‌కు చిరపరిచితమే. ఆటతోపాటు తన అందంతోనూ స్మృతి అభిమానులను సంపాదించుకుంది. స్టైలిష్ షాట్లతో పరుగుల వరద పారిస్తూ గత కొన్నేళ్లుగా టీమిండియా విజయాల్లో కీలకంగా నిలిచింది. ఇంగ్లండ్, ఆస్ట్రేలియాలపై టీమిండియా మహిళా జట్టు విజయాల్లోనూ మంధానపాత్ర కీలకం. అయితేకౌన్‌బనేగా కరోడ్‌పతికి స్మృతి తాజాగా వెళ్లింది. తాను క్రికెటర్‌గా రావడానికి కారణాలువివరిస్తూ తన కాబోయే భర్తకు ఉండాల్సిన క్వాలిటీస్,రైట్ హ్యాండర్ అయిన తాను లెఫ్ట్‌హ్యాండర్‌గా ఎలా మారిందన్న అంశాలను వివరించింది. వికెట్‌కీపర్ ఇషాన్ కిషన్‌కూడా స్మృతితో కలిసి పాల్గొన్నాడు. తనభర్త మంచి అబ్బాయి కావాలని, కేరింగ్‌గా ఉండాలని,క్రికెట్ ఆసకినత ఉండాలని, ఈ రెండూ క్వాలిటీస్ పక్కాగా ఉండాలని చెప్పింది. నాపరిస్థితిని ఆటను అర్థంచేసుకునేవాడే నాకాబోయే భర్త అని వివరించింది. ముందు కాసేపు సిగ్గుపడటంతో పక్కనే ఉన్న ఇషాన్‌కిషన్ నవ్వు ఆపుకోలేకపోయాడు. అయినా తడబడకుండా స్మృతి సమాధానాలిచ్చింది. మానాన్న, సోదరుడు ఇద్దరూ క్రికెటర్లేనని, తన పిల్లలను క్రికెటర్లనుచేయాలని నాన్న ప్రోత్సాహంతోనే క్రికెటర్‌గా మారానని, అన్నతో కలిసి ప్రాక్టీస్‌కువెళ్లేదానినని, నెట్స్‌లో వెనుక నిలుచుని చూస్తూ బ్యాటింగ్ నేర్చుకున్నట్లు తెలిపింది.



# ఆపిల్‌కు షాకిచ్చిన జో బైడెన్

**వాషింగ్టన్, డిసెంబరు 27:** అమెరికాకు చెందిన టెక్ దిగ్గజం ఆపిల్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది.ఈ కంపెనీకి చెందిన రెండు స్మార్ట్ వాచ్‌లపై విధించిన నిషేధాన్ని ఎత్తివేసేందుకు బైడెన్ సర్కారు నిరాకరించింది. దీంతో అమెరికా కాల మానం ప్రకారం మంగళవారం నుంచి ఆ వాచ్‌ల విక్రయాలపై నిషేధం అమల్లోకి వచ్చింది. అమెరికాలో 'న్యూఇయర్ హాలిడే' ఈ నిషేధం పడడంతో ఆపిల్ భారీగా నష్టపోయే అవకాశముం ది. ఆపిల్ ఇటీవల విడుదల చేసిన సిరీస్9, అల్ట్రా 2 వాచ్‌ల కు పేటెంట్‌సమస్య ఎదురైంది. వీటిల్లోని బ్లడ్‌ఆక్సిజన్ స్థాయి లను కొలిచే ఫీచర్ విషయంలో తమ పేటెంట్‌ను ఆపిల్ ఉల్లం ఘించిందంటూ 'మాసిమో కార్పొరేషన్', మరో కంపెనీ దావా వేశాయి. దీంతో ఈ రెండు మోడళ్లపై ఇంటర్నేషనల్ ట్రేడ్ కమిషన్ (ఐటిసి) అక్టోబరులో నిషేధం విధించింది. అయితే దీనిని పునఃసమీక్షించేందుకు 60 రోజుల గడువు విధించింది. ఈ నిషేధాన్ని తొలగించేలా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కు వీటో అధికారం ఉంది. కానీ ఆపిల్ విషయంలో జోక్యం చేసుకునేందుకు వైట్ హౌస్ తాజాగా నిరాకరిం చింది. మరోవైపు ఈ వాచ్ మోడళ్లపై నిషేధం విధిస్తూ ఐటిసి తీసుకున్న నిర్ణయంలో యుఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ కేథిరన్ తాయ్ ఎలాంటి మార్పులు చేయలేదని అధికారులు వెల్లడిం చారు. దీంతో వీటి విక్రయాల పై డిసెంబరు 26 నుంచి నిషేధ్నాలు అధికారికంగా అమ ల్లోకి వచ్చినట్లయింది.కాగా ఐటిసి ఆదేశాల నేపథ్యంలో ఇప్పటికేఅమెరికాలో ఈ రెండు రకాల వాచ్‌ల విక్రయాలను ఆపిల్ నిలిపివేసింది. డిసెంబరు 21న ఆన్‌లైన్ స్టోర్, డిసెంబరు 24 నుంచి రిటైల్ స్టోర్లలో వీటిని తొలగించింది. క్రిస్మస్, న్యూఇయర్ హాలిడే సీజన్ కావడంతో ఈ నిషేధం ఆపిల్‌పై ఆర్థికంగా ప్రతికూల ప్రభావం చూపనుంది. ఈ సీజన్‌లో కంపెనీ విక్రయాలు 300-400 మిలియన్ డాలర్ల మేర తగ్గే అవకాశాలున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. మరోవైపు ఈ నిషేధంపై యాపిల్ స్థానిక కోర్టులో ఎమర్జెన్సీ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. పేటెంట్ వివాదంపై తామువేసిన అప్పీల్‌పై తుది నిర్ణయం వచ్చేదాకా ఈ రెండు మోడళ్లను విక్రయిం చేందుకు అనుమతించాలని దానిలో కోరింది. నిషేధంపై స్టే ఇవ్వక పోతే తమకు భారీ నష్టం వాటిల్లు తుందని తెలిపింది. అయితే దీని పై కోర్టు ఇంకా ఎలాంటి ఆదే శాలివ్వలేదు. ఈ పరిణా మాలతో మంగళవారం నాటి ట్రేడింగ్‌లో ఆపిల్ షేర్లు స్వల్పంగా కుంగా యి.

# విప్రో ఉద్యోగులకు ఫ్లెక్సిబుల్ వర్క్ ప్లేస్..



**ముంబై, డిసెంబరు 27:** యేడాది చివరికి వచ్చిన వేళ మళ్లీ ప్రపం చంపై తన పంజా విసిరింది. కొత్త వేరియంట్ విస్తృతంగా వ్యాప్తి చెందుతున్న వేళ కేసుల పెరుగుదలతో పాటు మరణాలు నమోదవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో రోజురోజుకూ కరోనా విజృంభణతో అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను అప్రమత్తం చేస్తున్నాయి. అలాగే వ్యాపార సంస్థలు కూడా తమ ఉద్యోగుల భద్రత, ఆరోగ్యంపై ఎక్కువగా దృష్టిసారిస్తున్నాయి. ఈ క్రమంలో దేశంలోని టాప్ ఐటి కంపెనీల్లో ఒకటిగా ఉన్న విప్రో తన ఉద్యోగులు వైరస్ బారిన పడకుండా చూసేం దుకు చర్యలు చేపడుతోంది. తాజాగా విప్రో తన ఉద్యోగులకు ఫ్లెక్సిబుల్ వర్క్ ప్లేస్ విధా నాన్ని అవలంభిస్తున్నట్లు స్పష్టం చేసింది. క్లయింట్ల అవసరాలకు అనుగుణంగా టెక్కీల భద్రత, ప్రతిభావంతుల వృత్తిపరమైన వృద్ధికి భరోసా ఇస్తూనే తన ఉద్యోగుల శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇచ్చేందుకు సౌకర్యవంతమైన కార్యా లయ విధానాన్ని అవలంభించాలని నిర్ణయిం చింది. దీనికి ముందు నవంబర్ నుంచి పూర్తిగా వ్యాక్సినేషన్ చేసుకున్న ఉద్యోగులను వారానికి మూడు రోజుల పాటు ఆఫీసులకు రావాల్సిం దిగా కంపెనీ ఆదేశించిన విషయం విదితమే. అలాగే కంపెనీ స్థానిక ప్రభుత్వాల ఆదేశాలకు అనుగుణంగా అవసరమైన జాగ్రత్తలు పాటిస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా కరోనా కొత్త వేరియం జెఎన్1 కేసు లు విపరీతంగా పెరుగుతున్నాయి. డిసెంబరు 23న కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం దేశంలో 752 కరోనా వైరస్ కేసులు ఒకే రోజు నమోదయ్యాయి. తెలుగు రాష్ట్రాల పరిస్థితులను పరిశీలిస్తే డిసెంబరు 26న రెండు కరోనా మరణాలు హైదరాబాద్‌లో నమోదయ్యా యని వార్తలు వచ్చాయి. ప్రస్తుతం ఉన్న పరిస్థి తుల్లో ఎలా ముందుకు వెళ్లాలనే మార్గదర్శకా లను ఇతర టెక్ దిగ్గజాలు వెల్లడించలేదు.

# అదానీ చేతికి మరో కంపెనీ

**ముంబై, డిసెంబరు 27:** అదానీ గ్రూప్ పవర్ రంగంలో వేగం గా విస్తరణను కొనసాగిస్తోం ది. ఈ క్రమంలోనే గౌతమ్ అదానీ మరో కంపెనీని విజయవంతంగా దక్కిం చుకున్నారు. వివరాల్లోకి వెళితే, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ కంపెనీ తాజాగా హల్వాద్ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్ 100శాతం వాటాను కొనుగోలు చేసేందుకు మార్గం సుగమంఅయ్యింది. ఈ రెండు సంస్థ ల మధ్య కొనుగోలు ఒప్పందంపై సంతకాలు పూర్తయ్యా యి. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ ఈ కంపెనీని పిఎఫ్‌సి కన్సల్టింగ్ లిమిటెడ్ నుంచి కొనుగోలు చేస్తోంది. ఈ వార్తలు బయటకు రావడంతో అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ షేర్లు దాదాపు 3శాతం పెరిగి రూ.1082.40కి చేరుకున్నాయి. హల్వాద్ టాన్స్‌మిషన్ లిమిటెడ్ ఒక స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్‌పివి). దీనిని పిఎఫ్‌సి కన్సల్టింగ్ లిమిటెడ్ రూపొందించింది. ఫేజ్ 3 పార్ట్ ఎ ప్యాకేజీ కింద ఖవ్రా రెన్యూవబుల్ ఎనర్జీ పార్క్ నుంచి 7 జిడబ్ల్యూ పునరు త్పాదక శక్తిని రవాణా చేయడం దీని లక్ష్యం. టారిఫ్ బేస్డ్ కాంపిటేటివ్ బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా అదానీ గ్రూప్ కంపెనీ ఈ ప్రాజెక్టును గెలుచుకుంది. రాబోయే 24 నెలల్లో కంపెనీ ఈ ప్రాజెక్టును ప్రారంభించనుందని అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ సుమారు 301 కిలోమీటర్ల మేర ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టు ను నిర్మించడానికి, స్వంతం చేసుకోవడానికి, నిర్వహించ డానికి 3000 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టనుంది.


గమనిక పన్ను చెల్లింపుదారులకు

మీరు ఈ తేదీ మరిచి పోవద్దు!

2023-24 A.Y.కు ITR ఫైల్ చేయడానికి చివరి తేదీ




త్వరపడండి!

ఆలస్యం చేయవద్దు. ఈ రోజే దాన్ని పూర్తిచేయండి!

సవరించబడిన రిటర్న్‌లు

2023-24 AYకు ఆదాయపు పన్ను చట్టం 1961 యొక్క 139(5) సెక్షన్ క్రింద సవరించబడిన IT రిటర్న్‌లు, లేట్ ఫీజు లేకుండా 31వ డిసెంబర్ 2023 నాటికి ఇ-ఫైల్ చేయవచ్చును. గడువు తేదీన లేదా ముందు ఫైల్ చేసిన ITR ఒరిజినల్‌లో తప్పుడు స్టేట్‌మెంట్ లేదా ఏదైనా ఒమిషన్ ఉన్నట్లయితే

చాలా ఆలస్యమైన రిటర్న్‌లు

A.Y. 2023-24 కొరకు ఆదాయపు పన్ను చట్టం 1961 యొక్క 139(4) సెక్షన్ క్రింద చాలా ఆలస్యమైన ఆదాయపు పన్ను రిటర్న్‌లు లేట్ ఫీజులతో సహా 31వ డిసెంబర్ 2023 నాటికి ఇ-ఫైల్డ్ చేయవచ్చును.

మీ ఆదాయపు పన్ను రిటర్న్‌ను అత్యంత సులువుగా మరియు భద్రంగా ఫైల్ చేయడానికి www.incometax.gov.in వద్ద ఇ-ఫైలింగ్ పోర్టల్‌కు లాగ్‌ఆన్ అవ్వండి

cbc 15401/13/0021/2324

ఇ-బ్రోచర్స్ కొరకు QR కోడ్ స్కాన్ చేయండి

ఆదాయపు పన్ను శాఖ

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్

మరింత ఎక్కువ సమాచారానికి దయచేసి www.incometax.gov.in దర్శించండి

మరింత ఎక్కువ సమాచారానికి QR కోడ్ స్కాన్ చేయండి

@incometaxindiaofficial | @incometaxindia.official | @IncomeTaxIndia | @Income Tax India | @IncomeTaxIndia.Official


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.